
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
మంగళవారం 02-12-2025 పేజీలు : 20



# హడలెత్తిస్తున్న స్క్రబ్ టైఫస్...!




➪ విజయనగరంలో ఈ వ్యాధితో మహిళ మృతి.! ➪ అప్రమత్తమైన వైద్య బృందం ➪ ఈ వారంలో కేజీహెచ్ లో వరుసగా నిర్వహించిన పరీక్షలు ➪ విశాఖలో కూడా కేసులు నమోదు ➪ రెండు నెలల్లో 41 పాజిటివ్ కేసులు ➪ అంత ప్రాణాంతకం కానప్పటికీ సరైన వైద్యం తీసుకోవాలని చెబుతున్న వైద్యులు ➪ నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలు మీదికి వస్తుందని హెచ్చరికలు

## అంగరంగ వైభవంగా
# గంటా పుట్టినరోజు వేడుకలు

- ఎమ్మెల్యే పుట్టినరోజుతో నేతల్లో కోలాహలం
- రాష్ట్ర వ్యాప్తంగా గంటా కు అభినందనీయం

3వ పేజీలో



# దళితుడు భూమి పై తహశీల్దార్ మాయ...!

- దేవరపల్లి లో రెవెన్యూ అధికారుల దష్టికాం ● న్యాయం చేయాల్సిన అధికారులు అన్యాయానికి ఒడిగట్టారంటూ బాధితుడు ఆవేదన...? ● పవర్ తో పైసా వసూళ్లు ● రియల్ బ్రోకర్ చేతిలో నలిగిపోతున్న అమాయక దళితులు...?



2 లో

# కనువిందు గా గ్లాస్ బ్రిడ్జి..

- కైలాసగిరిపై గాజు వంతెన ప్రారంభం
- దేశంలోనే అత్యంత పొడవైన గ్లాస్ బ్రిడ్జి..వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్



విశాఖపట్నం, డిసెంబరు 01, మేజర్‌న్యూస్: విశాఖలో ప్రముఖ పర్యాటక కేంద్రమైన కైలాసగిరి పై సుమారు రూ.7 కోట్లతో నిర్మించిన గాజు వంతెనను విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్,వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ ,తూర్పు శాసన సభ్యులు (తరువాయి 6వ పేజీలో)



# పద్మనాభం లో అవినీతి అధికారులు..!!

- భూ బకాసురులకు కొమ్ముకాస్తున్న అధికారులు
- కట్టడాలకు పన్నువేసి, సొమ్ము చేసుకోవడానికి సిద్ధమైన అధికారులు ● కాసులకు కక్కుర్తి పడి రికార్డుల తారుమారు అంటూ ఆరోపణలు ● చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు
- ఆక్రమించిన ప్రభుత్వ స్థలంలో ప్రైవేట్ విద్యా సంస్థ నిర్వహణ
- అక్రమ కట్టడాలపై డిప్యూటీ తహశీల్దార్ కు ఫిర్యాదు



6వ పేజీలో

# మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం



- సర్వసభ్య సమావేశంలో హాజరుకాని ప్రజా ప్రతినిధులు

(2వ పేజీలో)

# హడల్లెక్కిస్తున్న స్క్రబ్ టైఫస్..!

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

ఏపీలో కొత్త పురుగు వ్యాధి వణుకు పుట్టిస్తోంది. స్క్రబ్ టైఫస్ అనే పురుగు కుట్టడం ద్వారా వచ్చే ఈ వ్యాధి శ్రీకాకుళంలో మొదలై క్రమక్రమంగా రాష్ట్రమంతా వ్యాపిస్తోంది. సోమవారం ( డిసెంబర్ 1) నాటికి స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసుల సంఖ్య 1317 కు చేరినట్లు సమాచారం. అంతే కాకుండా ఈ వ్యాధి బారిన పడి విజయనగరానికి చెందిన మహిళ ఇవాళ మృతి చెందడంతో భయాందోళనకు గురవుతున్నారు జనం. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన మహిళ గత కొంతకాలంగా జ్వరంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లగా ఆమెకు స్క్రబ్ టైఫస్ వ్యాధి సోకినట్లు నిర్ధారించారు వైద్యులు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది మహిళ.

### విశాఖలో కూడా కేసులు నమోదు?..

విశాఖలో కూడా కేసులు నమోదైనట్లు తెలుస్తుంది.విజయనగరం సాలూరులో ఒక మహిళ ఈ వ్యాధిని బారినపడి మృతి చెందడంతో వైద్య సిబ్బంది అప్రమత్తమయ్యారు.అయితే ఇది అంత ప్రాణాంతకమైన వ్యాధి కానప్పటికి కూడా సరైన సమయంలో చికిత్స తీసుకుంటే పరవాలేదు కానీ నిర్లక్ష్యం చేస్తే గుండెకు, కిడ్నీకి, లివర్, మెదడు మీద ప్రభావం చూపిస్తుంది.ఈ వైరస్ చూపిన వెంటనే వారం రోజులపాటు 104 డిగ్రీల జ్వరం ఉంటుంది. వికారంగా ఉంటుంది. ఎక్కడైతే ఈ పురుగు కొడుతుందో అక్కడ దద్దుర్లు వచ్చి ఒక బ్లాక్ స్పాట్ ల ఏర్పడుతుంది.అలా వస్తే ఆ వ్యాధి వచ్చినట్లుగా కన్ఫర్మ్ చేసుకోవాలి.విశాఖలో కూడా ఈ రోగుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తుంది. విశాఖ కేజీహెచ్ లో ప్రత్యేకంగా దీనికోసం ఒక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది.ఈ వారం రోజుల్లో 40 మందికి పరీక్షలు చేసినట్లు తెలుస్తుంది.ఇందులో ఇద్దరికి పాజిటివ్ వచ్చినట్లు సమాచారం.అయినప్పటికీ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.ఇది ఎక్కువ ఎలుకలు సంచరించే ప్రాంతాలలో వ్యాప్తి చెందుతుంది.అలాగే గడ్డి , పొదలు ఉండే ప్రాంతాలలో కూడా ఎక్కువగా ప్రభలవుతుంది.అయితే గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వ్యాధి ఎక్కువగా సోకే అవకాశం ఉంది.అలాగే నగర ప్రాంతాలలో ఎలుకలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో కూడా ఈ వ్యాధి సోకే అవకాశం ఉంది.చెప్పులు వేసుకోకుండా అలాగే శరీర భాగాలు కనిపించే విధంగా సంచరిస్తే ఆ పురుగులు కుట్టే అవకాశం ఉందని వైద్యుల హెచ్చరిస్తున్నారు.అవి కుట్టిన వారం రోజుల తర్వాత హై ఫీవర్ వస్తుంది.ఈ జ్వరం రెండు మూడు రోజులు కంటిన్యూ అంటే కచ్చితంగా వైద్య పరీక్షలు చేసుకోవాలి.నిర్లక్ష్యం అస్సలు వహించకూడదు.ఇది అంత ప్రమాదకరమైన వ్యాధి కానప్పటికీ కూడా దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు మాత్రం ఇది చాలా ప్రమాదకరమైనది వారికి త్వరగా ఈ వ్యాధి సోకే అవకాశం ఉంది.ప్రతి ఒక్కరూ పూర్తిగా వ్యక్తిగత శుభ్రత పాటించాలి అయితేఈ వైరస్ ఒకరి నుంచి ఒకరికి సోకేది కాదని వైద్యులు చెబుతున్నారు.ఎవరికి వారికే వస్తుంది. విశాఖలో మొత్తం 136 కేసులు ఉన్నట్లు గుర్తించారు. చలికాలంలో ఈ వైరస్ ఎక్కువగా పెరుగుతుంది.

### యాంటీబయాటిక్స్ వాడకంతో వ్యాధి నయం?..

స్క్రబ్ టైఫస్ వ్యాధి నిర్ధారణ అయితే యాంటీబయాటిక్స్ వాడకంతో వ్యాధి నయం అవుతుందని, వ్యాధి లక్షణాలు కనపడగానే నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.ఈ వ్యాధి లార్వల్ మైట్స్ అనే పురుగు కుట్టడం ద్వారా వస్తుందని చెబుతున్నారు. వైద్యులు. ఇలాంటి పురుగులు ఎక్కువగా వ్యవసాయ భూములు కొండ ప్రాంతాల్లో ఉంటాయని.. అపరిశుభ్రమైన పరిసరాలు, చెత్త, పనికిరాని మొక్కలు, మురుగు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో స్క్రబ్ టైఫస్ పురుగు ఉంటుందని చెబుతున్నారు.

### శీతకాలంలో కేసుల సంఖ్య పెరిగే అవకాశం..

శీతాకాలంలో స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రభావం ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. మూడేళ్ళ కిందట కూడా శ్రీకాకుళం జిల్లాలో పనికిరాని మొక్కలు, మురుగు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో స్క్రబ్ టైఫస్ పురుగు ఉండటం జరిగిందని పేర్కొన్నారు. శీతాకాలంలో స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రభావం ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. మూడేళ్ళ కిందట కూడా శ్రీకాకుళం జిల్లాలో ఈ వ్యాధి సోకినట్లు తెలుస్తోంది. అయితే.. ఈ వ్యాధి పట్ల అప్రమత్తమైన అధికారులు పారిశుధ్య చర్యలు చేపట్టి, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో స్క్రబ్ టైఫస్ నియంత్రణలోకి వచ్చినట్లు తెలియజేస్తున్నారు.

# దళితుడు భూమి పై తహశీల్దార్ మాయ..!

- **దళితుడి డి పట్టా భూమి దారాదత్తం పై విచారణ గాలికి**
- **లంచాలు మత్తులో మండల స్థాయి అధికారులు**

**విశాఖ సిటీ, నవంబర్ 24, మేజర్న్యూస్:** అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలంలో కొంతమంది అధికారులు చట్టాన్ని కాలరాస్తున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం న్యాయం వైపు నిలబడవలసిన యంత్రాంగం అన్యాయానికి కొమ్ము కాస్తుంది. రియల్ ఎస్టేట్ యే ప్రాంతంలో అడుగిడితే ఆ ప్రాంతంలో ఉన్న చాలామంది పేదలు, నిరాశ్రయులు, నిర్భాగ్యులకు అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. రియల్ ఎస్టేట్ సొమ్ముతో జేబులు నింపుకుంటున్నారు. రియల్ బ్రోకర్ల మర్యాదల్లో మునిగి తేలుతున్నారు. భూమితో సంబంధం ఉన్న రెవెన్యూ అధికారులు, భూముల వలన వచ్చే నేరాలను అదుపు చేయాల్సిన పోలీస్ రియల్ బ్రోకర్లతో చెట్టా ,పట్టాలు వేసుకు తిరుగుతున్నారని ఆరోపణలు అన్ని ప్రాంతాల్లో సర్వసాధారణం అయిపోయిందనే బహిరంగ ఆరోపణలు. రెవెన్యూ , పోలీస్ రెండు కళ్ళుగా ప్రజలను కాచి కాపాడవలసిన చట్టాలు నోట్ బరువుకి సలాం కొడుతున్నాయాని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దేవరాపల్లి మండలం ముషిడిపల్లి రెవెన్యూ సర్వే నెంబరు 583/4 లో ఖాతా నెంబరు 100588 తో 0.72శెంట్ల సీలింగ్ భూమిని నిరుపేద దళితుడు ముషిడిపల్లి రెవెన్యూ కె ఎం పాలెం గ్రామానికి చెందిన (లేటు) కణితి దండేసుపేరుతోప్రభుత్వంపట్టా మంజూరు చేసింది. అప్పటి నుండి 2020లో మహమ్మారి కరోనా లో కాలం చేశారు. మృతుడు వారసుడు అర్జునరావు బ్రతుకు తెరువుకోసం విశాఖనగరంలో తన కుటుంబంతో కాలం వెల్లడిస్తున్నారు. తమ సాగు అనుభవంలో ఉన్న భూమిని సాగుచేసుకోవాలని నిచ్చయించుకున్నాడు. అర్జునరావు భూమి దేవరాపల్లి ప్రధాన రహదారిని ఆనుకొని ఉండటంతో ఆ భూమి పై ముషిడి పల్లి గ్రామంలో రియల్ ఎస్టేట్ బ్రోకర్ గా చలామణి అవుతున్న ఒ దుర్మార్గుడి కన్ను పడింది. అంతే ఈ భూమి ఎవరికి కేటాయించారు... అతను ఉన్నాడా లేడా ఆరా తీశాడు. దండేసు మరణించినట్లు నిర్ధారించుకున్నాడు. మృతుని వారసులు కూడా గ్రామంలో లేరని నిర్ధారణ చేసుకొని కబ్జాకు పథకం రచించాడు. గోవిందా కబ్జా కానుందని అర్జునరావుకి సమాచారం అందటంతో వెంటనే అర్జునరావు ట్రాక్టర్ తో దుక్కి దున్నించాడు. సాగుచేసి వ్యవసాయం కొనసాగించాలని రెడీ అయ్యాడు. కబ్జా గోవిందా అప్పటికే స్థానిక రెవెన్యూ అధికారులతో మంతనాలు జరిపి కాగితాలు తారుమారు చేసి ఇవ్వడానికి ఎనిమిది లక్షలకు బేరం కుదుర్చుకున్నాడు. అడ్వాన్స్ కూడా చెల్లించేశాడు అని గ్రామంలో చర్చ నడుస్తోంది. అన్నీ మాటలు మంతనాలు పూర్తయ్యాక అర్జునరావు భూమి దున్నడమే నేరమైపోయింది. అర్జునరావు ఆయన కుటుంబం భూమిలో ఉండగా కబ్జా రాయుడు తాను రాకుండా తన అనుయాయులను పంపించి గొడవకు దిగారు. ఇక్కడితో చాలించక మరుసటి రోజు కబ్జా రాయుడి అనుచరులు 10మంది కలిసి కె ఎం పాలెం గ్రామం ఊరిమీద పడి అర్జునరావుని నానా దుర్భాషలు, కుల దూషణలు చేసి భయభ్రాంతులకు గురిచేశారు. ఆటవిక సమాజంలో ఉన్నట్లు వాతావరణం సృష్టించారు. జరిగిన అవమానంపై అర్జునరావు దేవరాపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు.

### ఐపీసీ చట్టం ఉన్నోడి చుట్టం..!

తన భూమికి, తనకు జరిగిన అన్యాయంపై అర్జునరావు యిచ్చిన ఫిర్యాదును అందుకున్న ఎస్ ఐ సత్యనారాయణ ఎఫ్ ఐ అర్ నమోదుకు చాలా కాలం తాత్సారం చేశారు. కొన్ని రోజులు గడిచిన తర్వాత సాగుదారు అర్జునరావును దాడికి పాల్పడిన వ్యక్తులను స్టేషన్లకు పిలిచి ఇరుపార్టీల వారు భూమి మీద కు వెళ్లవద్దని బైండోవర్ చేశారు. ఇలా బైండోవర్ చేశారో లేదో అలా కబ్జా రాయులు భూమి మీదకు వెళ్ళి మొక్కలు నాటారు. ఈ విషయంపై ఎస్ ఐ కు వివరించి మొక్కలు తొలగిస్తామని బాధిత అర్జునరావు తెలుపగా క్రిమినల్ కేసులో ఇరుక్కోవద్దని హెచ్చరికలు జారీచేశారు. నాకు అన్యాయం చేస్తున్నారు నేను యిచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చెయ్యండి లేకుంటే రశీదు అయిన ఇవ్వండి అని అర్జునరావు గట్టిగా నిలదీయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. నేటికి తన భూమిలో వెలసిన మొక్కలను తొలగించాలని బాధితుడు కోరుతున్నా ఎస్ ఐ కనుసన్నల్లో నాటిన మొక్కలను తొలగించడానికి మనస్సు రావడం లేదు. తామే తొలగిస్తామని బాధితుడు అడిగితే చట్టం బూచి చూపించి బయటపెట్టడం విశేషం. భూమి రికార్డ్ ఉండి సాగు చేసుకుంటున్న దళితుడిపట్ల ఎస్ ఐ తీరు పలు విమర్శలకు తావిస్తోంది. **రెవెన్యూ చట్టం:** భూమి లేని నిరుపేద పట్టా పొంది ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటే రాజకీయ ఆర్థిక పలుకుబడికి తలొగ్గి దేవరాపల్లి మండలం రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిని దారాదత్తం చేయడానికి సిద్ధపడుతున్నారు. పేదల పక్షాన నిలబడి ప్రభుత్వ భూమిని రక్షించవలసిన తహశీల్దార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో అవినీతి కూడా పెచ్చరిల్లిపోతుందని మండలంలో ఇటివలే జరిగిన సంఘటనలు తేటతెల్లం చేస్తున్నాయి. నిన్నటి వరకు అర్జునరావుకి కాగితాలు లేవని వాదించిన తహశీల్దార్ ఇప్పుడు కొత్తగా మరో వాదన తెరపైకి తీసుకు వచ్చారు. నిన్నటి వరకు కబ్జా రాయుడు తరపున వాదించిన తహశీల్దార్ ఆయన అగ్రకులానికి చెందిన వ్యక్తి అని నేడు మరో రాగం ఎత్తుకున్నారు. గ్రామంలో లేనివారు ఎన్నడూ భూమి దున్ననివారీ భూమిఅని నేడు మరో తప్పుడు నివేదిక తయారు చేసి అర్జునరావును ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇటు రెవెన్యూ అటు పోలీస్ ఇద్దరూ కబ్జారాయుడు పక్షాన కొమ్ముకాయడం వెనుక మతలబ్ ఏంటని మండలంలో ఉన్న దళితులు ప్రశ్నిస్తున్నారు. నేడో రేపో రెవెన్యూ, ఐపీసీ చట్టాలు సమాధానం చెప్పవలసి ఉంటుందని ఎస్సీలు ఆవేదన చెందుతున్నారు. గోవిందా నామ స్మరణ మానుకొని ,అర్జునరావు కుటుంబానికి న్యాయంచేసి న్యాయం పక్షాన నిలబడాలని కోరుతున్నారు.

# మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం



**ఆనందపురం, డిసెంబర్ 1, మేజర్న్యూస్:** ఆనందపురం మండలం పరిషత్ సమావేశ మందిరంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు శారదా ప్రియాంక అధ్యక్షతన సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కొన్ని పంచాయతీల నుండి నాయకులు అనేక సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. హౌసింగ్, విద్యుత్, వ్యవసాయం, జలజీవన్ మిషన్, ఎన్ఆర్ఈజీఎస్, విద్యుత్ పలు శాఖ అధికారులు కు సమస్యలను తెలిపారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు అందించిన ఇళ్ల స్థలాలు లబ్ధిదారులకు పట్టాల అందించి రిజిస్ట్రేషన్ అయినప్పటికీ ఎక్కడ ఎటువంటి నిర్మాణాలు జరగలేదని లబ్ధిదారులు నిర్మాణం చేపట్టడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ అధికారులు కార్యాచరణ చేయడం లేదని ఈ సందర్భంగా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రీ సర్వే జరిగిన రెవెన్యూ గ్రామాల్లో సరిహద్దురాలు పూర్తిస్థాయిలో వేయలేదు. రాళ్లను వెంటనే పాతాలని వేములవలస పిఏసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు మండల డిప్యూటీ తాసిల్దార్ చేతన్ కుమార్ కు తెలిపారు, అలాగే శుభశ్రీ కళ్యాణ మండపం నుండి రామాలయం వరకు వర్షాధార గేడ్డలను శుభ్రం చేయాలని కొన్నిచోట్ల గేడ్డలు ఆక్రమణలకు గురిఅవుతున్న నేపథ్యంలో ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు అందించిన 72 గజాలుస్థలంలో రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. బంటుపల్లి గ్రామపంచాయతీలు నూతన పాఠశాల భవనానికి స్థలం ఉన్నప్పటికీ భవనం నిర్మాణానికి సంబంధించిన అనుమతులు ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పి ఆర్ బి నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వములో అర్హులందరికీ ఇల్లు మంజూరు చేస్తామని కూటమి ప్రభుత్వముల లొ రాజకీయాలు చూడమని లబ్ధిదారులందరకు ఇల్లు మంజూరు చేస్తామని చెప్పారా బోని గ్రామములో రైతు భరోసా అధికార పార్టీ వాళ్లకే ఇస్తున్నారని ప్రస్తావించగా తమ ప్రభుత్వం ఎవరిపైన వివక్షత చూపుదని అర్హులైన వారందరికీ రైతు భరోసా వచ్చేటట్లు చేస్తామని ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కారం చూపుతామని తెలియజేశారు కాగా పలువురు ప్రజా ప్రతినిధులు సమస్యలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వి .జానకి, డిప్యూటీ తాసిల్దార్ చేతన్ కుమార్,ఎంపీపీ శారదా ప్రియాంక, బి ఆర్ బి నాయుడు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గంద్రెడ్డి సోంబాబు, పాండ్రంకి అప్పలరాజు, రౌతు నాగరాజు, సర్పంచులు కలిమి గంగరాజు, కోన పైడిరాజు, సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ అందజేత

**– వార్డు కార్పొరేటర్ సునీత.. అధ్యక్షులు ఏడువాక**



**ఆరిలోవ, డిసెంబర్ 1, మేజర్న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ ను విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు13 వ వార్డులో అర్హులైన వృద్ధులకు,వితంతువులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత , వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు కలిసి లబ్ధిదారులకు అందజేశారు . పెన్షన్ పొందిన ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వానికి అనగా చంద్రబాబు నాయుడు కి,పవన్ కళ్యాణ్ కి స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు కి ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వార్డు ప్రధానకార్యదర్శి తురకపూడి బాలస్వామి,సీనియర్ నాయకులు పాత్రకండ ధర్మారావు, యల్లమిల్లి సురేష్, వార్డు ఉపాధ్యక్షులు మారిక జక్కన్న, కిల్లంశెట్టి శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, వార్డు సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## కిరణ్ కుమార్ ఏ బి వి పి జాతీయ కార్యవర్గ సభ్యుని గా నియామకం



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** డెహ్రాడూన్, ఉత్తరాఖండ్‌లో నిర్వహించబడిన 71వ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జాతీయ మహాసభల్లో విశాఖపట్నంకు చెందిన గొనిపల్లి కిరణ్ కుమార్ జాతీయ కార్యవర్గ సభ్యునిగా నియమితులైనట్లు విశాఖ ఏబీవీపీ ప్రతి నిధులు తెలియ జేశారు. కిరణ్ కుమార్ విశాఖ గీతం విశ్వవిద్యాలయం లో ఎల్.ఎల్.ఎం చదువుతున్నారు. 2019లో ఒక సాధారణ కార్యకర్తగా ఏబీవీపీ కార్యకలాపాల్లో చేరిన కిరణ్ కుమార్, క్రమంగా కీలక బాధ్యతలు స్వీకరిస్తూ సంస్థ అభివృద్ధికి విశేష సేవలందించారు. ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయ అధ్యక్షుడు, రాష్ట్ర విశ్వవిద్యాలయాల కన్వీనర్, అలాగే ఇటీవల జరిగిన ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికల ఆంధ్రప్రదేశ్ నుంచి ఇన్‌ఛార్జ్ గా విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం ఆయన ఉమ్మడి విశాఖపట్నం విభాగ కన్వీనర్ గా సేవలందిస్తున్నారు. కిరణ్ కుమార్ జాతీయ కార్యవర్గ సభ్యునిగా నియమితులవడం, రాష్ట్రం విభాగం తరపున గర్వించదగ్గ విషయమని ఏబీవీపీ విశాఖపట్నం ప్రకటించింది.

## ప్రశాంతంగా సర్వేయర్ల సంఘం ఎన్నిక



**పద్మనాభం, డిసెంబర్ 01, మేజర్‌న్యూస్:** జిల్లా రెవెన్యూ సర్వేయర్ల సంఘం ఎన్నిక కలెక్టరేట్ ఆవరణలో ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్ర సర్వేర్ల సంఘం ఆదేశాల మేరకు కాకినాడకు చెందిన ఎన్నికల పరిశీలకుల పర్యవేక్షణలో జిల్లా సర్వే సంఘం ఎన్నిక నిర్వహించారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ధవల వెంకటరమణ, శివ గణేష్, ఉపాధ్యక్ష, సంయుక్త కార్యదర్శులుగా నందకిషోర్, రొంగళి సత్యనారాయణ మెజారిటీ ఓట్ల ప్రాతిపదికగా ఎన్నికల్లో గెలుపొందారు. విజయం సాధించిన అధ్యక్ష, కార్యదర్శి, ఉపాధ్యక్ష, సంయుక్త కార్యదర్శులకు ఎన్నికల నియామక పత్రాలను అందజేశారు. కోశాధికారితోపాటు మరో ఆరుగురు ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు దవల. వెంకటరమణ, శివ గణేష్ లు మాట్లాడుతూ...సర్వేయర్ల సంక్షేమానికి నిరంతరాయంగా శ్రమిస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కార్యవర్గం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారంలో ముందంజలో ఉంటామన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి

### భక్తుల సౌకర్యార్థం సాధారణ సేవలు నిలిపివేత



**విశాఖ సిటీ, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** మార్గశిరమాసం సందర్భంగా నవంబర్ 21నుండి డిసెంబర్ 19వరకు భక్తుల సౌకర్యార్థం అష్టదళ పద్మారాధన, సహస్ర తులసి పూజ, ఆయుష్ హెూమం, లక్ష కుంకుమార్చన మరియు కుంకుమ పూజలు నిలుపుదల చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె. శోభారాణి ప్రకటించారు. శ్రీ అమ్మవారి మార్గశిరమసమహోత్సవములను పురస్కరించుకొని పర్వదినములైన లక్ష్మీవారములలో భక్తుల సౌకర్యార్థం మరియు భద్రత దృష్ట్యా ప్రముఖులు, ముఖ్య అతిథులు, అధికారులు, అనధికారులు యావన్మంది ఉదయం 6.00 నుండి 8.00 మధ్యాహ్నం 2.00 నుండి 4.00 సమయములలో మాత్రమే అమ్మవారి దర్శనమునకు విచ్చేసి సహకరించాలని ఆమె కోరారు.

# సినీ కథా రచయితగా రాణిస్తున్న జర్నలిస్ట్

## సనరా వంశీ



రచయితగా సుమారు వెయ్యి కథల రాసిన అనుభవం ఉన్న తాను వెండి తెరపై రచయితగా రాణించాలని అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నట్లు సినీ రచయిత సనరా వంశీ తెలిపారు. డిసెంబర్ 13వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాలలో విడుదలవుతున్న " ఎవడి సినిమాకు వాడే హీరో" మూవీకి తాను కథ - మాటలు రాయడం జరిగిందని చెప్పారు. స్క్రిప్ట్ పూర్తి చేయడానికి సుమారు మూడు నెలలు సమయం తీసుకోవడం జరిగిందన్నారు. అయితే తాను దర్శకుడుగా ఇప్పటికే సుమారు 30 షార్ట్ ఫిలిం లను రూపొందించడం జరిగిందని తెలియజేశారు. బెస్ట్ షార్ట్ ఫిలిం మేకర్ గా తనకు ఎనిమిది అవార్డులు వచ్చినట్లు వెల్లడించారు. తాను మానస పెడితే ఒక గంటలో కథ రాయగలనని పేర్కొన్నారు. తనకు రచయితగా కూడా రాష్ట్రస్థాయిలో అవార్డులు రావడం జరిగిందని తెలిపారు. తన పూర్తి పేరు సత్యాద నరసింగరావు అయినప్పటికీతన కలం పేరు సనరా వంశీ ఎక్కువగా జనాల్లోకి వెళ్లిందన్నారు. తన కుటుంబ సభ్యులు, తన శ్రేయోభిలాషుల సహకారం మరువ లేనిది అని చెప్పారు. విశాఖలో తాను ఒక జర్నలిస్టుగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. తన సహ జర్నలిస్టులు కూడా తనకెంతో మద్దతుగా నిలిచారని వారికి కూడా కృతజ్ఞతలు చేస్తున్నట్లు తెలిపారు. ఇక 'ఎవడి సినిమాకు వాడే హీరో " మూవీ విషయానికి వచ్చేసరికి ఇది చాలా అద్భుతమైన కథని చెప్పారు. అన్నా చెల్లెల సెంటిమెంట్తో రూపొందించిన పూర్తి ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ సినిమా అని వెల్లడించారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో ఈ సినిమాను పూర్తిగా చిత్రీకరించడం జరిగిందన్నారు. ఇందులో మహావీర్, ప్రియా హీరో హీరోయిన్లుగా నటించిన జరిగిందన్నారు. తన మిత్రుడు ప్రముఖ కవి సత్తివాడ శ్రీకాంత్ ఈ మూవీలో మూడు పాటలు కూడా రాయడం జరిగింది అన్నారు. రచయితగా తనకు అవకాశం ఇచ్చిన దర్శకుడు పీఏ భాస్కర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సినిమాను రెండు తెలుగు రాష్ట్రాలలో విడుదల చేసేందుకు ముందుకు వచ్చిన డిస్ట్రిబ్యూటర్ దుగ్గివలస దివాకర్ కు కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ సినిమా మొదటి నుంచి చివర వరకు ఆసక్తికరమైన కథనంతో ఉంటుందన్నారు. సినిమాల మొత్తం ఉత్తరాంధ్రకు చెందిన కళాకారులకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. రెగ్యులర్ సినిమాలకు తగినట్లుగానే ఈ సినిమా కూడా అదే స్థాయిలో రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఫ్రేమ్‌లో ఆర్టిస్టులు నిండుగా కనబడతారని చెప్పారు. ఇక ఫైట్స్ అలాగే డాన్స్ ,మ్యూజిక్ ఎడిటింగ్, కెమెరా విభాగాలలో పనిచేసిన వారందరూ కూడా తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కొనియాడారు. హీరో మహావీర్ తన చక్కని అభినయంతో అందరిని ఆకట్టుకుంటాడని పేర్కొన్నారు. తెలుగు సినిమా పరిశ్రమలోకి తాను రచయితగా వెళ్లాలనే కల ఈ సినిమాతో నెరవేరిందని చెప్పారు. ఈ సందర్భంగా బోర లక్ష్మణ రెడ్డికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ సినిమా తప్పకుండా అందరినీ అలరిస్తుందని, కుటుంబ సమేతంగా అందరూ చూడదగ్గ సినిమా అన, సినిమా చూసిన ప్రతి ఒక్కరు మంచి ఫీల్ తో బయటకు వస్తారని వెల్లడించారు. ఈనెల 13న విడుదలవుతున్న ఈ సినిమాని తప్పకుండా అందరూ ఆదరించాలని, మా చిత్ర బృందానికి ఆశీస్సులు అందించాలని కోరారు.

# అంగరంగ వైభవంగా గంటా పుట్టినరోజు వేడుకలు



**విశాఖపట్నం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** విశాఖ భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పుట్టిన రోజు వేడుకలు అభిమానుల మధ్య కోలాహలం గా అంగరంగ వైభవంగా సోమవారం జరిగాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తల సహా వివిధ రంగాలకు చెందిన వారు పెద్దఎత్తున ఎంవీపీ కాలనీలోని ఆయన నివాసానికి చేరుకుని అభినందనలు తెలియజేస్తూ.. పూలమాలలతో ముంచెత్తారు. భీమిలి నియోజకవర్గంలోని భీమిలి రూరల్, పద్మనాభం, ఆనందపురం మండలాలు, మధురవాడ, సింహాచలం, సాగర్ నగర్, తగరపువలస, కొమ్మాది తదితర ప్రాంతాలతో పాటు విశాఖ సిటీ, అనకాపల్లి, చోడవరం, పాయకరావు పేట, యలమంచిలి, పెందుర్తి, నర్సీపట్నం, మాడుగుల నియోజకవర్గాల నుంచి కూడా భారీగా వచ్చిన అభిమానులు, కార్యకర్తలు గంటాకు శుభాకాంక్షలు చెప్పడానికి పోటీ పడ్డారు. రద్దీని నియంత్రించడానికి పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒక అభిమాని భారీ కేకు ను తీసుకురాగా.. తనకు అభినందనలు చెప్పడానికి వచ్చిన ఇద్దరు దివ్యాంగులతో కలిసి ఆ కేకు కట్ చేశారు. అలాగే మరో ఇద్దరు దివ్యాంగ విద్యార్థులు విషెస్ చెప్పగా.. వారితో ప్రత్యేకంగా ముచ్చటించారు. అంతకు ముందు అశీలుమెట్ట సంపత్ వినాయగర్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. సింహాచలం దేవస్థానం.. శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛరనల మధ్య గంటా శ్రీనివాసరావు ను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు. అలాగే వివిధ పీఠాలకు చెందిన పండితులు ఆయనను ఆశీర్వదించారు. భీమిలి నియోజకవర్గం సహా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో గంటా శ్రీనివాసరావు పుట్టిన రోజు సందర్భంగా అన్నప్రసాద వితరణ చేశారు. వస్త్రాలను పంపిణీ చేశారు.

### గంటాకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు, మంత్రులు, మేయర్..

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కు అనేకమంది ప్రముఖులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. గంటా మిత్రులు ఆదివారం రాత్రి వాల్తేరు క్లబ్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సభకు హాజరై అభినందించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, వెలగపూడి రామకృష్ణ బాబు, సీహెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్, పి. విష్ణుకుమార్ రాజు, సుందరపు విజయ్ కుమార్, వి. ఎం.ఆర్. డి.ఏ. చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, వరుణ్ గ్రూప్ అధినేత ప్రభు కిషోర్, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, డీసీఎంఎస్ చైర్మన్ బాలాజీ, ఉడా మాజీ చైర్మన్ ఎస్.ఎ. రెహ్మాన్, సీఎంఆర్ అధినేత ఎం.వెంకటరమణ, కంకటాల మల్లిక్, సన్ ఇంటర్నేషనల్ ఎండీ జాస్తి శ్రీకాంత్, పి.సోమనాథ్, సెంచూరియన్ యూనివర్సిటీ వీసీ రాజు తదితరులు విషెస్ తెలిపారు.

### సేవ చేసి రుణం తీర్చుకుంటా

ఇంతగా ప్రేమ కురిపిస్తున్న ప్రజలకు సేవ చేయడం ద్వారా వారి రుణం తీర్చుకుంటానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. పుట్టినరోజు సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు, శ్రేయోభిలాషులు చూపించిన ఆత్మీయతకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలోని ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సొంత కుటుంబ సభ్యుడిగా ఆదరించి బ్రహ్మరథం పట్టడం ప్రజాభిమానానికి నిదర్శనమని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం ద్వారా.. 92,401 ఓట్ల రీ సౌండ్ మెజారిటీ ఇచ్చిన భీమిలి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు.

### గంటా కు సినీప్రముఖుల శుభాకాంక్షలు

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ను సోమవారం హైదరాబాద్ లో పలువురు సినీ ప్రముఖులు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణంరాజు, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, సీనియర్ నటులు ఎం.మురళీమోహన్, సాయికుమార్, శ్రీకాంత్, అలీ, శివాజీరాజా, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తదితరులు ఆయనకు అభినందనలు తెలియజేసారు.



# విజయనగరం

## మండల తహశీల్దార్ సుడిగాలి పర్యటన



**తెర్లాం డిసెంబర్ 1 మేజర్ న్యూస్ :** దిత్వా తుఫాన్ కారణంగా రైతులు నష్టపోకుండా పండించిన ధాన్యం తసిపోకుండా వారిని అప్రమత్తం చేసేందుకు తహశీల్దార్ జి హేమంత్ కుమార్ మండలంలో పలు గ్రామాలు సుడిగాలి పర్యటన చేశారు. స్థానిక ప్రియ దర్శిని రైసు మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. అలాగే రైతులు తరలించే ధాన్యం పి.పి.సిలో కొట్టిన వాటికి ట్రక్ షీట్‌లు కష్టడియన్ లాగిన్ మరియు మిల్లర్ లాగిన్‌లో అన్లోడ్ అయ్యేలా చేసి వెంటనే ఆకనాల్జి చేయమని ఆదేశించారు. వరి కోతలు జరపరాదని ఒకవేళ కోసిఉంటే వాటిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని కోరారు.

## ఎయిడ్స్ బాధితులపట్ల వివక్షత చూపరాదు




**బాడంగి, డిసెంబర్ 1 (మేజర్ న్యూస్) :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా బాడంగి మండల కేంద్రంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సి. హెచ్. విజయకుమారి, అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, ఐసిటిసి కౌన్సిలర్ భానుమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ నాగేశ్వరరావు, హెచ్‌ఐవి బాధితులు క్రమం తప్పకుండా ఏఆర్టీ మందులు వాడాలి, వైద్యుల సూచనలు పాటించాలి, తద్వారా ఆయుష్షు పెరగడంతో పాటు ఆరోగ్యంగా జీవించగలరని వివరించారు. ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ర్యాలీలో ఎన్‌ఎస్‌ఎస్ పి.ఓ 2. సూర్యనారాయణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు పింఛన్లు మంజూరు చేయాలి



**నెల్లిమర్ల, డిసెంబర్ 1, మేజర్ న్యూస్ :** అర్హులైన వృద్ధులకు పింఛన్లు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు డిమాండ్ చేశారు. సోమవారం కొండగుంపాంలో సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శి దుర్గకి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన వృద్ధులు, వితంతువులకు పింఛన్లు మంజూరు చేయాలని ఎంపీడీఓకి గ్రామ సచివాలయ కార్యదర్శి గారికి విన్నవించుకున్న పెన్షన్ల మంజూరు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. దరఖాస్తులు ఇచ్చి 18 నెలల గడుస్తున్నా ఏ ఒక్కరికి పింఛన్ల మంజూరు చేయకపోవడం అన్యాయమని అన్నారు. పింఛన్లు అందక వృద్ధులు ఆర్థిక భారంతో అనారోగ్యంతో బాధలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వృద్ధులకు వితంతువులకు పింఛన్లు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులు పింఛన్లు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకుని 18 నెలలు గడుస్తున్నా అతీగతి లేదని చెప్పారు. పింఛన్లు మంజూరు కాకపోవడంతో ఆర్థిక భారం, అనారోగ్యంతో బాధపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పోలిపల్లి సూరి, యడ్ల పైడినాయుడు, లెంక రాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేసిన టీడీపీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి చింతల రామకృష్ణ



**రామభద్రపురం (1 డిసెంబర్) మేజర్ న్యూస్ :** నిరుపేదలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించి ఆదుకుంటుందని తెదేపా రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. రామభద్రపురం మేజర్ పంచాయతీలో సోమవారం పింఛన్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పింఛన్లను ప్రభుత్వం అందించే ఆదుకుంటుందని ఆయన అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలను మంజూరు చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ రవ్వ ఈశ్వ రావు టీడీపీ కార్య కర్తలు పాల్గొన్నారు.

# ఇబ్బందులు ఉంటే చెప్పండి

### - పింఛన్ దారులతో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు కుశల ప్రశ్నలు



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 1 మేజర్ న్యూస్ :** నగరంలోని 25 వ డివిజన్ సున్నపు బట్టి వీధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అందజేశారు. సోమవారం ఉదయం ఆ ప్రాంతానికి చేరుకున్న ఆమెకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. శాలువలతో సత్కరించారు. లబ్ధిదారులకు ఆమె పింఛన్లను అందజేసి కుశల ప్రశ్నలు వేశారు. ఇబ్బందులు ఉంటే తనతో చెప్పాలని సూచించారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో కొత్తగా మంజూరైన 54 ఎన్టీఆర్ భరోసా పింఛన్లను కూడా అందజేశామని చెప్పారు. మొత్తం 28,598 మందికి పింఛన్లు అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం వృద్ధాప్య పింఛన్ ను 4,000 రూపాయలను పెంచి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పల్లి నల్లనయ్య, ఏఎంసీ చైర్మన్ కర్రోతు వెంకట నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో కమిషనర్ నల్లనయ్య విస్తృత పర్యటన



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 1: మేజర్ న్యూస్ :** నగరంలో పలు ప్రాంతాల్లో నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య విస్తృతంగా పర్యటించారు. పారిశుద్ధ్య నిర్వహణ, అన్న క్యాంటీన్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ విధానాన్ని పరిశీలించారు. త్వరితగతిన పింఛన్లు అందజేయాలని కార్యదర్శులను ఆయన ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఉన్నట్లయితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణ పనితీరును పరిశీలించిన ఆయన దోమలు అధికంగా ఉన్న ప్రాంతాలలో యాంటీ లార్వా ఆపరేషన్ లను చేపట్టాలన్నారు. ఆ తర్వాత అన్న క్యాంటీన్ సందర్శించిన. ఆహారాన్ని స్వీకరించేందుకు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, అలాగే వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆదేశించారు. సురక్షితమైన తాగునీరు అందే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## దిత్వా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి: కిమిడి కళా వెంకటరావు



**చీపురుపల్లి డిసెంబర్ 1 మేజర్ న్యూస్ :** దిత్వా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రైతన్నలు అప్రమత్తంగా ఉండాలని శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు ఒక ప్రకటనలో కోరారు. సోమవారం ఆయన పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని చెప్పారు. చేతికి అంది వచ్చిన వరి పంట నాశనం కాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటికే కోయడానికి సిద్ధంగా ఉన్న వరిని, తుఫాను ప్రభావం పూర్తిగా తగ్గే వరకు కోయకుండా ఉండటం శ్రేయస్కరమన్నారు. ఇప్పటికే కోసి పొలాల్లో ఉన్న వరి పనలను వెంటనే గట్లపైకి చేర్చుకోవాలన్నారు. అలాగే నూర్పు చేసిన ధాన్యం రాశులపై వెంటనే పరదాలు కప్పి భద్రపరచి కల్లాల వద్ద నీరు నిల్వ కుండా కాలువలు తీసి నీటిని మళ్లించాలని కోరారు. పొలాల్లో నీరు నిలిచి ఉంటే వరి కుప్పలు నీట మునిగి నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున వెంటనే బోదెలు, కాలువలు తవ్వి నీటిని బయటకు మళ్ళించాలన్నారు. పశువులను కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. బలమైన ఈదురు గాలులు, భారీ వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని కోరారు. తుఫాను నేపథ్యంలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే అధికారులకు సహకరించి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులుగా తాను ఎల్లప్పుడూ రైతులకు తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. నష్టం జరిగితే పూర్తి స్థాయిలో అంచనా వేయించి తగిన పరిహారం అందేలా చూసే బాధ్యత తనపై ఉందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అంతా కలిసి దిత్వ తుఫానుని ధైర్యంగా ఎదుర్కొందామని ఆయన కోరారు.

## అక్రమ లేఅవుట్ వద్ద నోటీస్ బోర్డు

### - సూర్య ఎఫెక్ట్




**చీపురుపల్లి డిసెంబర్ 1 మేజర్ న్యూస్ :** రావివలసలో అక్రమ లేఅవుట్ శీర్షికతో ఆదివారం సూర్య దినపత్రికలో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. ఈ మేరకు సోమవారం రావివలస పంచాయతీ కార్యదర్శి కె సతీష్ కుమార్, వి ఆర్ ఓ జగన్నాథం అనధికార లేఅవుట్ ను సందర్శించి మండల అధికారులు ఆదేశాల మేరకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. మండలంలోని రావివలస పంచాయతీ పరిధిలో సుమారు 12 ఎకరాల్లో సర్వే నెంబర్ 164, 165, 166 ల్లో లేఅవుట్ ని ఎటువంటి అనుమతులు లేకుండా వేసినట్టు గుర్తించారు.

# సీఎం సహాయనిధి ద్వారా 35 మంది లబ్ధిదారులకు సహాయం

**- రూ. 26,86,327 లక్షలు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, డిసెంబరు 1, మేజర్ న్యూస్:** ఆపద సమయాలలో బాధిత వర్గాలను ఆరోగ్య సమస్యల పరిష్కారార్థం మానవతా దృక్పథంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సీఎం సహాయనిధి ద్వారా 35 మంది లబ్ధిదారులకు సాయం అందించారు. కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్లో సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారని చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ, వారికి అన్నివిధాల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. మంత్రి అచ్చెన్న చొరవ కారణంగానే తమకు ఆపద కాలంలో భరోసా దక్కిందని ఇందుకు ఆయనకు కృతజ్ఞతలు చెబుతున్నామని తెలిపారు. 35 మంది లబ్ధిదారులకు రూ. 26,86,327 లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎంఆర్ఎఫ్ ఫండ్ ఎందరో నిరుపేదల జీవితాలలో కొత్త వెలుగులు నింపిందని, ముఖ్యంగా ప్రాణాపాయ సమయంలో ఎందరినో ఆదుకుని వారికి తిరిగి కొత్త జీవితం ప్రసాదించిందని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లు పేదలకు వైద్యాన్ని దూరం చేసింది అన్నారు. పేదలకు ఆధునిక వైద్యం అందించడంలో సీఎంఆర్ఎఫ్ దోహదపడిరదని, ముఖ్యంగా కొన్ని విపత్కర సమయాలలో.. పేదలకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

# బాబోయ్ కుక్కలు .... అమ్మో పందులు...

**- నరసన్నపేటలో స్వైర విహారం - వెంటపడుతున్న కుక్కలు**

**- పీకి పడేస్తున్న పందులు - ఇబ్బంది పడుతున్న జనాలు**

**- పట్టని పాలకులు**





**నరసన్నపేట, డిసెంబర్ 1, మేజర్న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయితీలో ప్రజలు కుక్కలు, పందులు బెడదతో హడలిపోతున్నారు. గుంపులు గుంపులుగా పట్టణ ప్రాంతమంతా సంచరిస్తూ కుక్కలు, పందులు పట్టణ ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. పట్టించుకోవలసిన అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారు. పట్టణంలో ఇటీవల కాలంలో కుక్కల బెడద మరీ విపరీతమైపోయింది. ద్విచక్ర వాహనదారులను, నడక ప్రయాణికులను కరిచేందుకు వెంటపడుతున్నాయి. ప్రధాన రహదారి వెంబడి పాత బస్టాండ్, ఆసుపత్రి జంక్షన్, గాంధీనగర్ వీధులలో వీటి బెడద రోజురోజుకీ పెరిగిపోతుంది. కుక్కల సంచారం పై పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**- అమ్మో పందులు , అబ్బో దోమలు**

నరసన్నపేట పట్టణంలో పందుల స్వైర విహారం పై, వాటి వల్ల ప్రబలుతున్న దోమలు, అనారోగ్య సమస్యల వల్ల తీవ్ర వేదనలోకి జారుకుంటున్న జనం. గాంధీనగర్ పరిసర ప్రాంతాలలో పందుల విచ్చలవిడి పెంపకం కొనసాగుతూనే ఉంది. గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది ఎటువంటి చర్యలకు ఉపక్రమించకపోవడంతో ప్రజలకు అనారోగ్య సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. జ్వర పీడితుల సంఖ్య రోజుకు పెరుగుతుంది. విషజ్వరాలు వ్యాప్తి అధికమైంది. గ్రామపంచాయతీ అధికారులు ప్రజా ఆరోగ్యం పై పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. గ్రామ పంచాయితీ రోజువారీ కార్యకలాపాలు నిర్వాహణలో కూడా కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తుందని బహిరంగ విమర్శలు ఎదుర్కొంటుంది. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే మేజర్ పంచాయతీ సమస్యలకు నిలయంగా మారిందని పట్టణ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**




**నరసన్నపేట, డిసెంబర్ 1, మేజర్న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్నారనిఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. సోమవారం నరసన్నపేట మండలం,గోపాలపెంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో కలసి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు స్వయంగా అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు, నిరాశ్రయులకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాగానే పింఛను మూడు వేల నుండి నాలుగు వేలకు పెంపు చేయడం, పింఛన్లు ప్రతినెల మొదటి తారీకునే అందజేయడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీకి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. మొదటి రోజునే నూరు శాతం పింఛన్ల పంపిణీకి కృషి చేయాలని సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎటువంటి ఆలస్యం లేకుండా పెన్షన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయిస్తున్నట్లు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొందర, కూరాకుల కార్పొరేషన్ ఛైర్మన్ దామోదర నర్సింహులు , నరసన్నపేట వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ ఛైర్మన్ శిమ్మ చంద్రశేఖర్ , మండల పార్టీ అధ్యక్షులు అడపా చంద్రశేఖర్ , మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాగోటి ఉమామహేశ్వరి -అప్పలనాయుడు , యూనిట్ ఇంచార్జి యాళ్ళ వేణుగోపాలరావు , మాజీ సర్పంచ్ సాధు గరికన్న , గదిలి ఈశ్వరరావు ,పాలకొండ సూర్యనారాయణ ,సింగూరి భీష్మాచార్యులు ,మార్పు గోవింద, బొట్ట వినోద్ ,సతీష్, గోపి, మహేష్, రాజేష్ , హరిబాబు ఎంపీడీవో , సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# దిత్వా తుఫాను జిల్లాలో అక్కడక్కడ వర్షాలు

**- రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, డిసెంబర్ 01, మేజర్న్యూస్:** దిత్వా తుఫాను సందర్భంగా రైతులు తమ పంటల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొన్ని మండలాల్లో అక్కడక్కడ వర్షాలు పడుతున్నట్లు చెప్పారు. జిల్లాకు దిత్వా తుఫాను ప్రభావం లేనప్పటికీ జిల్లా రైతులు తమ పంటల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. రైతులు ధాన్యం నూర్పులు జరిగి ధాన్యం కళ్లాల్లోనే ఉంటే రైతు సేవా కేంద్రాల్లో టార్పాలిన్లు 50 శాతం సబ్సిడీ పై అందిస్తున్నట్లు చెప్పారు. ధాన్యం విక్రయానికి సిద్ధంగా ఉంటే అందుబాటులో ఉన్న ధాన్యం సేకరణ కేంద్రానికి వెళ్లి విక్రయాలు చేయాలన్నారు.

# వర్షాలుతో రైతన్నలు ఆందోళన

**- వరిపంటను కుప్పలు వేసి పరజాలు కప్పిన వైనం**

**- వర్షపు జల్లులతో వరికోతలు బ్రేక్**

**- దిత్వా తుఫాన్ ప్రభావం లేనప్పటికీ అక్కడక్కడ వర్షాలు**



**హిరమండలం, డిసెంబర్ 1, మేజర్న్యూస్:** దిత్వా తుఫాన్ సందర్భంగా రైతులు తమ పంటల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లాకు దిత్వా తుఫాన్ ప్రభావం లేనప్పటికీ కొన్ని మండలాల్లో అక్కడక్కడ వర్షాలు. కురుస్తుండటంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రైతులు ముమ్మరంగా వరిపంటను కూలీలు, వరికోత యంత్రాలతో వరికోతలు నిర్వహిస్తుండటంతో ఎటుచూసినా ధాన్యపురాశులే దర్శనమిస్తున్నాయి. పచ్చిగా ఉన్న ధాన్యంను జాతీయ రహదారులపై, గ్రామాల్లో ఖాళీ స్థలాల్లో ధాన్యాన్ని పోసి ఆరబెట్టుకుంటున్నారు. ఇంతలో ఈ దిత్వా తుఫాన్ కారణం వలన అక్కడక్కడ వర్షాలు కురవడంతో రైతన్నలు లబోదిబోమంటున్నారు. అన్నదాత ఆరుగాలం కష్టపడి రెప్పలు ముక్కలు చేసుకుని బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టుకుని వంట పండించి ఇంటికి తెచ్చుకుంటున్న సమయంలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు సంభవించి వర్షం పడుతుండటంతో రైతన్నలో ఆందోళన నెలకొంది. కొన్ని చోట్ల కోసిన వరిచేనును పొలాల్లోనే కుప్పలు వేసి పరజలు కప్పుకుని పంటను రక్షించుకున్నారు. ఒకవైపు ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ఏర్పాటు చేయడంతో చాలామంది రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వాలు ఎన్ని మారినా రైతులకు మద్దతు ధర ప్రకటకనకే తప్ప ధాన్యం కొనుగోలు కేంద్రాలను అనుకున్న సమయంలో ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఎటువంటి గత్యంతరం లేక దళారులు అడిగిన ధరకే విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రెక్కలు ముక్కలు చేసుకుని పంట చేతికి వచ్చేసరికి రైతులు నష్టానికి అమ్ముకునే పరిస్థితి దాపురిస్తోందని పలువురు రైతులు వాపోతున్నారు. అన్నదాతకు ప్రభుత్వం అలంభనగా కొనుగోలు కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేయలేకపోతుంది అని అన్నదాత ఆవేదన చెందుతున్న క్రమం... ఒకవైపు వర్షాలు ప్రభావం గత నెల రోజులుగా వరి ధాన్యం పంట చేతికి వస్తోంది ఇంతలో అక్టోబర్ నెల ఆఖరున మొందా తుఫాన్ ప్రభావంతో కొన్నిచోట్ల వరిచేను పంటలు నీటిలోమునిగి వరి పంట నష్టం వాటిల్లిందని ప్రభుత్వం నుంచి రైతాంగానికి ఎంటువంటి నష్టపరిహారం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు కలుగజేసుకొని రైతులు ఆరుగాలం పండించిన ధాన్యాన్ని అన్ని రైతు సేవాకేంద్రాలనుంచి కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధరలను కల్పించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# కనువిందు గా గ్లాస్ బ్రిడ్జి..

(మొదటిపేజీ తరువాయి)

వెలగపూడి రామకృష్ణ బాబు,జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాస రావు, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్ సంయుక్తంగా సోమవారం ప్రారంభించారు. అనంతరం చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నాన్ని అటు ఐటీ పరంగా ఇటు పర్యాటక పరంగా అభివృద్ధి చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారని వాటి ప్రభావంతో విశాఖకు అనేక పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని అన్నారు.ముఖ్యంగా కైలాసగిరిపై ఇప్పటికే స్కై సైక్లింగ్, పారా గ్లైడింగ్ నెలకొల్పడం జరిగిందని, ఇప్పుడు సుమారు రూ. 7 కోట్ల ఖర్చుతో ఆదాయ భాగస్వామ్యం పద్ధతిలో గాజు వంతెన నిర్మించి ప్రారంభించడం జరిగిందన్నారు. సముద్ర మట్టానికి సుమారు 1020 అడుగుల ఎత్తులో అత్యంత సురక్షితమైన 40ఎంఎం మందంగల గాజుతో, దేశంలోనే 55 మీటర్ల పొడవైన నిర్మితమైన మొట్టమొదటి గాజు వంతెన అని తెలిపారు. అదేవిధంగా గంటకు 250 కి. మీ వేగంతో వీచే గాలులను (హూద్ హూద్ వంటి తుఫాన్) కూడా తట్టుకొని నిలబడే విధముగా మరియు ఒకేసారి సుమారు 100 మందిని తట్టుకొనే విధముగా రూపకల్పన చేశారని తెలిపారు. ప్రస్తుతం పర్యాటకుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఒక్కసారి 40 మందికి మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. ఈ గాజు వంతెన విశాఖకే ఖ్యాతి తీసుకుంటుందన్నారు. త్వరలో కైలాసగిరి పై త్రిశూల్ ప్రాజెక్ట్ అందుబాటులో తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ విశాఖలో పర్యాటకపరంగా మరిన్ని పెట్టుబడులు వస్తాయని, కైలాసగిరిని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేవిదముగా మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ రమేష్, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ మధుసూదన రావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ రవి శంకర్, నిర్వాహకులు పాల్గొన్నారు.

### దేశంలోనే అత్యంత పొడవైన గ్లాస్ బ్రిడ్జి..

50 మీటర్ల పొడవుతో నిర్మించిన ఈ గాజు వంతెన, దేశంలోనే అత్యంత పొడవైన గ్లాస్ బ్రిడ్జిగా నిలవనుంది. ఇప్పటివరకు కేరళలోని 40 మీటర్ల వంతెన పేరిట ఈ రికార్డు ఉండేది. పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, పలుమార్లు క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తర్వాతే దీనికి అనుమతులు ఇచ్చారు. బ్రిడ్జిపై ప్రవేశ రుసుమును ఇంకా ఖరారు చేయలేదని, ఉన్నతాధికారులతో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని ప్రణవ్‌గోపాల్ వివరించారు. ఈ బ్రిడ్జి నిర్మాణంలో జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్న 40 ఎంఎం మందం గల లామినేటెడ్ గాజును ఉపయోగించారు. ఇది ఒకేసారి 500 టన్నుల భారాన్ని మోయగలదు. గంటకు 250 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచినా తట్టుకునేలా పటిష్ఠంగా నిర్మించారు. భద్రతా కారణాల దృష్ట్యా, ఒకేసారి 40 మంది పర్యాటకులను మాత్రమే బ్రిడ్జిపైకి అనుమతిస్తారు. వంతెనపై నుంచి చుట్టూ ఉన్న కొండలు, లోయ, సముద్రపు అందాలు వీక్షించడం పర్యాటకులకు థ్రిల్లింగ్ అనుభవాన్ని ఇస్తుందని నిర్వాహకులు చెబుతున్నారు.

# పద్మనాభం లో అవినీతి అధికారులు..!!



**పద్మనాభం, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా పద్మనాభం మండలంలో ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న ఆక్రమణదారులకు అధికారుల అండదండలు మెండుగా ఉంటున్నాయనే ఆరోపణలు ఇప్పుడు వచ్చిపడుతున్నాయి.కోట్ల రూపాయల విలువ చేసే సర్కార్ భూములను మింగేస్తున్న భూ బకాసురులపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, తిరిగి సవతి ప్రేమను చూపిస్తుండడం చూసి స్థానిక ప్రజలు ఆశ్చర్యపోయే పరిస్థితి నెలకొంది. కనీసం పక్కా ఇల్లు లేని ఒక పేదవాడు ప్రభుత్వ స్థలంలో నివాసం కోసం ఒక పాక నిర్మించుకుంటేనే సహించని అధికారులు, ఇలా కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములలో నిర్మించే అక్రమ నిర్మాణాలపై మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విశేషం. పేదవాడి పై చర్యలు తీసుకునే అధికారులు, పెత్తందారులపై మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికారుల తీరు చూసి తీవ్ర విమర్శలకు దారితీస్తున్నాయి.

### అనధికార కట్టడాలకు పన్నువేసి,సొమ్ము చేసుకోవడానికి సిద్ధమైన అధికారులు!!

మండలంలో ప్రభుత్వ కాలనీలో నిర్మించిన గృహాలకు కొన్ని పంచాయతీలలో ఇప్పటివరకు పంచాయతీ పన్నుకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ, పన్ను విధించడం లేదు. కానీ సర్కార్ భూములను ఆక్రమించి నిర్మించిన అనధికార కట్టడాలకు మాత్రం కాసులకు కక్కుర్తి పడి పన్నులు వేస్తున్నారు. స్థానిక నేతలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూ కబ్జాదారులతో కలిసి అనధికార కట్టడాలకు అధికారులు పన్నులు విధిస్తున్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మించిన ఇటువంటి అక్రమ కట్టడాలకు మీరు పన్ను ఎలా విధిస్తారని ప్రశ్నించిన కొంతమంది స్థానికులకు వీరిచ్చే సమాధానం ఏంటంటే, పై అధికారులు చెప్పటం వలన మాత్రమే మేము పన్నులు విధిస్తున్నామని వివరణ ఇస్తున్నారు. అనధికార కట్టడాలపై అధికారులు చూపిస్తున్న శ్రద్ధ చూసి స్థానికంగా ఉన్న ప్రజలు ఆశ్చర్యం వ్యక్తపరుస్తున్నారు.

### కాసులకు కక్కుర్తి పడి రికార్డుల తారుమారు అంటూ ఆరోపణలు..

మండలంలో కృష్ణాపురం పంచాయతీ సర్వే నెంబరు 1లో సుమారు 350 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండడంతో భూ కబ్జాదారుల కన్ను ఈ భూములపై పడింది. మరీ ముఖ్యంగా సర్వేనెంబర్1లో సుమారు 4 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి, అక్రమ నిర్మాణాలను చేపట్టడం జరిగిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఆక్రమించిన ఈ సర్కార్ భూమి సర్వే నెంబర్ 1 లో ఉన్నప్పటికీ, దాన్ని 242,243,244, 245 గా తప్పుడు సర్వే నెంబర్లు వేసి రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నారు. అయితే కృష్ణాపురం పంచాయతీలో ఉన్న ఏ భూములకు రిజిస్ట్రేషన్ జరగడంలేదని, అలాంటిది ప్రభుత్వ భూమిని ఆక్రమించి, రికార్డులు తారుమారు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని స్థానికులు ఫిర్యాదు చేయటం జరిగింది. నిజాయితీ కలిగిన అధికారులు ఎవరైనా ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని ప్రయత్నిస్తున్నప్పటికీ, వారికి ఉన్న ధన బలంతో, రాజకీయ బలంతో అధికారులను బెదిరించి మరి ఈ అక్రమ నిర్మాణాలలో సాఫీగా వ్యాపారం చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

### ఆక్రమించిన ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు విద్యాసంస్థ నిర్వహణ..?

కృష్ణాపురం పంచాయతీ సర్వే నెంబరు 1లో రికార్డులు తారుమారు చేసి సుమారు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ప్రైవేటు విద్యాసంస్థను నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా ఆక్రమించి నిర్మాణం చేపట్టిన ఈ ప్రాంతంలో కోనేరు కూడా ఉండేదని, వర్షాలు ద్వారా వచ్చే నీటితో స్థానికంగా ఉన్న రైతులు పశువుల అవసరాలు నిమిత్తం ఉపయోగపడేదని అలాంటి కోనేరు ను కూడా మాయం చేశారని ఫిర్యాదు చేయడం జరిగింది.వీళ్ళ వ్యాపారాల కోసం ప్రభుత్వ భూములను ఆక్రమించడంలో స్థానికంగా ఉన్న కొంతమంది నేతల సహాయ సహకారాలు కూడా పుష్కలంగా ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. మరీ ముఖ్యంగా ఈ అనధికార భవనాలకు కొన్ని సంవత్సరాల క్రితం పంచాయతీ పన్ను విధించినప్పటికీ, తర్వాత వచ్చిన కొంతమంది నిజాయితీ కలిగిన సర్పంచ్ అధికారుల వలన ఆ పంచాయతీ పన్నును రద్దు చేశారు. మరి దారుణమైన విషయమేమిటంటే గ్రామంలో ఉన్న చిన్న చిన్న గృహాలకు విధించే పన్ను కన్నా, చాలా తక్కువ పన్నును విధించడం గమనార్హం. పెద్ద పెద్ద బంగ్లాలుకు ఎంత తక్కువ మొత్తంలో పన్ను విధించడం చూసి, అప్పటి పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ కు ఈ పెత్తందారులపై ఉన్న సవతి ప్రేమ బయటపడిందని స్థానికంగా ఉన్న ప్రజలు చర్చించుకుంటున్నారు.

### అక్రమ కట్టడాలపై డిప్యూటీ తహశీల్దార్ కు ఫిర్యాదు

మండలంలో రెచ్చిపోతున్న ఈ భూ బకాసురులపై స్థానికులు శనివారం డిప్యూటీ తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. సర్వే నెంబరు 1 లో రికార్డులు తారుమారు చేసి, అక్రమ నిర్మాణాలను కాబట్టి తద్వారా కోట్ల రూపాయలు గడిస్తున్నారని ఇటువంటి భూకబ్జాదారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో కొన్ని పత్రికలలో వార్తలు ప్రచురించినప్పటికీ అధికారులు నిమ్మకు నీరు ఎత్తటం లేదని ఫిర్యాదు చేశారు. గతంలో కొంతమంది నేతలు ఈ విషయాన్ని కృష్ణాపురం పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకొని వెళ్లగా, కచ్చితంగా ఆ అనధికార నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కానీ దానికి భిన్నంగా చర్యలు తీసుకోకపోగా, మరలా పన్నులు వేయడానికి కొలతలు వేసే ప్రయత్నం చేశారు. ఈ అనదికార నిర్మాణాలకు కొలతలు వేయడం పై కొంతమంది స్థానికులు పంచాయతీ కార్యదర్శులు ప్రశ్నించగా, పై అధికారుల సూచన మేరకు కొలతలు వేస్తున్నట్లు వివరణ ఇచ్చారు. ఇటువంటి అనధికార నిర్మాణాలపై అధికారులు చూపిస్తున్న తీరు చూసి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. పెత్తందారులకు కొమ్ము కాస్తున్న ఇటువంటి అధికారులపై చర్యలు తీసుకోకపోవడం తో కూటమి ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# క్రీడల్లో పాల్గొనడం వలన స్నేహభావం

## ఏయూ రెక్టర్ పి. కింగ్




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 1, మెజర్‌న్యూస్:** క్రీడల్లో పాల్గొనడం వలన స్నేహభావం కల్గుతుందని ఆంధ్రాయూనివర్శిటి రెక్టార్ ఆచార్య పి. కింగ్ అన్నారు. సోమవారం ఏయూ వ్యాయాను విద్యా విభాగం క్రీడా మైదానంలో ఏయూ ఇంటర్ కాలిజియట్ కమ్ యూనివర్శిటి ఫుట్ బాల్ పోటీలు ముగిసాయి. ఈసందర్భంగా రెక్టార్ ఆచార్య కింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేసారు. అనంతరం మాట్లాడుతూ ఆంధ్రాయూనివర్శిటి శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితిలో ప్రతి విద్యార్థి ఏదొక క్రీడలో పాల్గొని వ్యాయామం చేసే విధంగా ఉండాలన్నారు. ఈసందర్భంగా ఫుట్బాల్ ఇంటర్ కాలిజియట్ పురుషుల విభాగం క్రీడాకారులను అభినందించారు. ఏయూ డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి మాట్లాడుతూ ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో క్రికెట్, కబడ్డీ, అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించనున్నామన్నారు. ఈ క్రీడల్లో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు.ప్రథమ స్థానంలో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల, ద్వితీయ స్థానంలో ఏయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ క్రీడాకారులు నిల్చారు. తృతీయ స్థానంలో ఎసిటీఎస్ కాలేజ్ విజేతగా నిల్చింది. డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల వ్యాయామవిద్యావిభాగం హెడ్ డాక్టర్ వై. శ్రీనివాసరావు డాక్టర్ లక్ష్మణరెడ్డి, ఏవీఎన్ కళాశాల వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ గోపీకృష్ణ డాక్టర్ రాజ్ కుమార్ వ్యాయామ విద్యావిభాగం ఫ్యాకల్టీ డాక్టర్ దిలీప్ కుమార్, ఏసిటీఎస్ డిగ్రీ కళాశాల ఎండాడ ఫిజికల్ డైరెక్టర్ వై. నరేష్, ఎంపీఈడీ విద్యార్థులు, కోచ్ లు క్రీడాకారులు పాల్గొన్నారు.

# సింహాచలంలో 'కృష్ణవేణి సంగీత నిరాజనం

## - అద్భుత సంగీత కచేరి

(ప్రత్యేక ప్రతి నిధి, మేజర్ న్యూస్)




భారత ప్రభుత్వ సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రతిష్టాత్మక 'కృష్ణవేణి సంగీత నిరాజనం' కార్యక్రమంలో మూడవ భాగంగా సోమవారం శ్రీశ్రీశ్రీ సింహాచలంలో ప్రముఖ కళాకారులచే దివ్యమైన ముందస్తు సంగీత కచేరీ ఘనంగా నిర్వహించారు. ఈనెల 6, 7 తేదీల్లో విజయవాడలో జరగబోయే ప్రధాన కార్యక్రమానికి ముందుగా సింహాచలం, శ్రీశైలం, శ్రీకాళహస్తి దేవస్థానాలలో ఈ కచేరీలు ఏర్పాటు చేస్తున్నారు. సింహాచలం స్వామి వారి సన్నిధిలో జరిగిన ఈ కచేరీలో, ప్రముఖ గాయకులు కోమండూరి వెంకటకృష్ణ తమ గాత్ర మాధుర్యంతో భక్తులను అలరించారు. వారికి వయోలిన్‌పై శ్రీ మావుడూరి సత్యనారాయణ శర్మ , మృదంగంపై శ్రీ కమలాకర యోగేష్ , మరియు ఘటంపై శ్రీ మవుటూరు సూర్యప్రకాశరావు అద్భుతంగా సహకరించి, కార్యక్రమానికి గొప్ప రక్తి కట్టించారు. కళాకారులు బహుదారి రాగంలో 'బ్రోవ భారమా' కృతి, కళ్యాణి రాగంలో 'నిధి చాలా సుఖమా', మరియు ఖమాస్ రాగంలో 'బ్రోచే వారెవరు రా' వంటి ప్రసిద్ధ కృతులతో సంగీత విభావరిని అలరించి, శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు.?ఈ సంగీత విభావరి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింహాచలం దేవస్థానం ఈవో ఎం. సుజాత గారు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అతిథులుగా జిల్లా పర్యటక శాఖ అధికారి మాధవి, భారత ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ నుండి శిల్ప, సంధర్ నాయక్, చంద్రశేఖర్, మరియు విజయనగరం సంగీత కళాశాల నుండి ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ శ్రీ కె.వి.ఎల్.ఎన్ శాస్త్రి,గాత్ర అధ్యాపకులు శ్రీమతి సిహెచ్ రాజ్యలక్ష్మి గారు,మృదంగం అధ్యాపకులు రాధాకృష్ణ, డోలు అధ్యాపకులు శ్రీనివాసులు పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడంలో తోడ్పడ్డారు.కార్యక్రమం ముగిసిన అనంతరం, దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా మరియు సహాయ కార్య నిర్వహణ అధికారి కె. తిరుమలేశ్వర్రావ్ కళాకారులను ఘనంగా సత్కరించి, స్వామి వారి చిత్రపటాలను జ్ఞాపికగా అందించారు.




## క్షేత్ర స్థాయి పర్యటన చేసి అర్జీలను పరిష్కరించాలి

**- పి జిఆర్.ఎస్.కు 276 అర్జీలు**

**: కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 01, మేజర్‌న్యూస్:** ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సంబంధిత జిల్లా అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి నిర్ణిత సమయంలో అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, డీ.అర్యో వై.సత్యన్నారాయణ రావు లు అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన ప్రతి అర్జీలను నిర్ణిత సమయంలో నాణ్యమైన పరిస్కారం చూపాలని అధికారులుకు కలెక్టర్ సూచించారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతి రోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, ఈ రోజు నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమం లో 276 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.పి జి ఆర్ ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు 1100 కాల్ చేసి తెలుసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ రోజు పి.జి.అర్.ఎస్. లో 239 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర్, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల భద్రత సహాయ సంచాలకులు గోపాల రాజా, జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, జిల్లా రవాణా శాఖ అధికారి జి మనోహర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి, మెప్మా, గృహనిర్మాణం పథక సంచాలకులు, శచిదేవి, కె సరోజినీ, శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- వరి కోతపై వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలి**

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆశాదేవి**

**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 01, మేజర్‌న్యూస్:** దిత్వా తుఫాను ప్రభావంతో అనకాపల్లి జిల్లాలో 7.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. జిల్లాలో మొత్తం 66,126 హెక్టార్లలో వరి సాగు జరుగగా, ఇప్పటివరకు 4,400 హెక్టార్లలో, అంటే 7 శాతం ప్రాంతంలో కోతలు పూర్తయ్యాయని అన్నారు. తాజా వర్షాల వల్ల కోయడానికి వచ్చి ఉన్న వరిపంట తడిసిన నేపథ్యంలో, తడిసిన పనలను నూర్చి రెండు నుంచి మూడు రోజులు ఎండబెట్టాలని సూచించారు. ప్రతి క్వింటాల్ ధాన్యానికి ఒక కిలో ఉప్పును ఇరవై కిలోల పొడి ఊకలో కలిపితే మంచిదని తెలిపారు. అలాగే మొలక రాకుండా ఉండేందుకు ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కోతను ఒకటి రెండు రోజుల పాటు వాయిదా వేసి, పరిస్థితులు అనుకూలించిన తర్వాత మాత్రమే కోతలు ప్రారంభించాలని రైతు సోదరులను వ్యవసాయ శాఖ అధికారి కోరారు.

# డి. యర్రవరంలో ప్రగతి పవనాలురూ 1.97 కోట్లతో పాఠశాల అభివృద్ధి పనులు

- బాలికల వసతి గృహం, గ్రంథాలయం ప్రారంభం
- నాతవరం మండల ఎ.ఎస్ అభివృద్ధికి ఎన్ ఆర్ జి ఎస్ వర్కులకు రూ. 150 కోట్లు
- ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ

**: స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

**నర్సీపట్నం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** నాతవరం మండలం డి. యర్రవరం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సోమవారం శ్రీకారం చుట్టారు. గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఆయన.. ముందుగా వృద్ధులకు, వితంతువులకు ఇంటింటికీ వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ స్వయంగా పింఛన్లను అందజేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రూ. 1.97 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఇందులో భాగంగా నూతనంగా నిర్మించిన కె.జి.బి.వి టైప్-4 బాలికల వసతి గృహాన్ని, గ్రంథాలయాన్ని స్పీకర్ అయ్యన్న ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు, మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నేడు ప్రారంభించిన వసతి గృహంలో 100 మంది విద్యార్థినులకు సరిపడా అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు. గతంలో టీడీపీ హయాంలోనే ఈ గ్రామానికి హైస్కూల్ మంజూరు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.





నూతనంగా ప్రారంభించిన గ్రంథాలయానికి అవసరమైన పుస్తకాలను తన సొంత నిధులతో సమకూరుస్తానని స్పీకర్ హామీ ఇచ్చారు. నాతవరం మండలంలో 167 అభివృద్ధి పనుల కోసం ఎన్ ఆర్ జి ఎస్ వర్కులు ఇప్పటివరకు రూ. 150 కోట్లు వెచ్చించినట్లు ఆయన వెల్లడించారు. అలాగే డి. యర్రవరం గ్రామంలో సి.సి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ. 60 లక్షలు మంజూరు చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం రికార్డు స్థాయిలో పింఛన్లు పంపిణీ చేస్తోందని స్పీకర్ తెలిపారు. రాష్ట్రంలో 63,26,000 మందికి రూ. 2,738.71 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. ఒక్క అనకాపల్లి జిల్లాలోనే 2,58,228 మందికి పింఛన్లు అందిస్తున్నామని వివరించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో 41,623 మంది లబ్ధిదారులకు పింఛన్ల రూపంలో నెలకు రూ. 17.67 కోట్లు, డి. యర్రవరం గ్రామంలో 787 మందికి రూ. 32.98 లక్షల పింఛను సొమ్మును పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఏడాదికి రూ. 100 కోట్ల నిధులు తీసుకొచ్చి నర్సీపట్నం నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. గ్రామాల్లోని శ్మశాన వాటికల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఒక్కో శ్మశాన వాటికకు రూ. 10 లక్షల చొప్పున కేటాయించినట్లు స్పీకర్ తెలిపారు. అలాగే రూ. 3.50 కోట్లతో నాతవరం నుండి తాండవ ప్రాజెక్టు వరకు చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచి సత్యవతి. జనసేన సూర్యచంద్ర. తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పట్టా పొందిన నా భూమి కబ్జా కాకుండా రక్షణ కల్పించండి

**- అనకాపల్లి కలెక్టరేట్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసిన బాధితురాలు**

**బుచ్చయ్యపేట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో రాజాం గ్రామానికి చెందిన వితంతువు యాదగిరి రాజులమ్మ ప్రభుత్వం నుండి పట్టా పొందిన తన భూమి కబ్జా కాకుండా రక్షణ కల్పించాలని సోమవారం అనకాపల్లి కలెక్టరేట్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు రాజాం గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెం.393-1లో 2.6 ఎకరాలు భూమి గల 30 సంవత్సరములు నుండి తానే సాగు చేసు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాను అన్నారు. 2007లో పట్టాదార్ పాస్పుస్తకములు మంజూరు చేసి, బంజరు భూమి అభివృద్ధి పథకం, ద్వారా నిధులు కూడా మంజూరు చేసారు అన్నారు. తన భూమి తూర్పు దిశలో ఉన్న యాదగిరి రాము, యాదగిరి మాణిక్యం, వీరి కుమారులు భార్గవ్, రాము, లక్ష్మణలు గత సంవత్సరం నుండి తన భూమిని ఆక్రమించుకొనుటకు ప్రయత్నం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. తన కుమారుడు లేని సమయంలో తమ భూమికి వద్దకు వచ్చి తన పై దౌర్జన్యం చేసి, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తన భూమి కబ్జాకు గురికాకుండా వారి పై తక్షణమే తగు చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేసింది.




# సూపర్ సిక్స్ పథకాలు గాడిలో పడ్డాయి

**- ఇక రోడ్లు అభివృద్ధి పైనే దృష్టి**

**: ఎమ్మెల్యే కేఎస్ ఎన్ రాజు**

**రావికమతం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు జరుగుతున్నందున ఇకపై రోడ్ల అభివృద్ధిపై దృష్టి సారిస్తానని చోడవరం ఎమ్మెల్యే కేఎస్ ఎన్ రాజు తెలిపారు. నూతనంగా మంజూరైన వితంతు పెన్షన్లు పంపిణీ చేసేందుకు ఆయన మంగళవారం కొత్తకోట వచ్చారు. సందర్భంగా మాట్లాడుతూ తల్లికి వందనం పథకం పై ఎద్దేవా చేసిన ప్రతిపక్ష నాయకులు పులివెందుల నియోజకవర్గంలో ఇంటింటికి వెళ్లి తల్లికి వందనం పథకంలో చదువుకున్న ఆడపిల్లలు అందరకు తల్లికి వందనం లబ్ధి చేకూరు తుందో లేదో అడిగి తెలుసుకోవచ్చునని చాలెంజ్ చేశారు.. అలాగే ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలుపై ఆరా తీసుకోవచ్చు అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి నాయకుడు చంద్రబాబు నాయుడు అని చెప్పారు . జగన్ ప్రభుత్వం ముందు చూపు లేకుండా విచ్చలవిడిగా చేసిన అప్పులుకు వడ్డీ చెల్లించడం తమ ప్రభుత్వానికి భారంగా మారిందన్నారు. అయినప్పటికీ సూపర్ సిక్స్ పథకాలు నిరాటంకంగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఇకపై ఉపాధికి పరిశ్రమలు ఏర్పాటు, రోడ్ల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే నియోజవర్గములో పలు రోడ్లు అభివృద్ధికి 25 కోట్లు మంజూరు చేయించానని తెలిపారు ప్రాథమిక క్రమంగా అన్ని రహదారులు అభివృద్ధి చేస్తానని ప్రజలు కాస్త సమయం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజన్న కొండనాయుడు, మాజీ ఎంపీపీ దంగేటి రామకృష్ణ, నియోజకవర్గ తెలుగు మహిళ కోట నిలవేణి, మాజీ ఎంపీటీసీ బంటు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.






## జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పివిఆర్ పురంలో ర్యాలీ




**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఎయిడ్స్ వ్యాధి నివారణకు పివిఆర్ పురంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ ర్యాలీలో విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధి నివారణకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్, సి.హెచ్.ఓ రామకృష్ణ ఉపాధ్యాయులు జనార్దన్ రావు, సురేష్, పద్మావతి, సరస్వతమ్మ ఆశ వర్కర్ జానకమ్మ విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరిపాలనా యంత్రాంగం ఆరోగ్యం, శ్రేయస్సు ముఖ్యం

– అందుకే ఈ ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు – సంపూర్ణ ఆరోగ్యంతోనే సమర్థవంతంగా పనిచేయగలుగుతారు

– జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి





**పార్వతీపురం, డిసెంబర్ 1 : మేజర్ న్యూస్ :** జిల్లా పరిపాలనా యంత్రాంగం ఆరోగ్యం మరియు శ్రేయస్సు తమకు ముఖ్యమని, అందుకే ఈ ప్రత్యేక వైద్య శిబిరమని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా అధికారులు, సిబ్బంది కొరకు జిల్లా సమన్వయ అధికారి ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, ఐటీడీఏ కార్యాలయాల అధికారులు, జిల్లా స్థాయి అధికారులు సిబ్బందిని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది ఆరోగ్యం చాలా ముఖ్యమని అన్నారు. ఆరోగ్యవంతమైన సిబ్బంది మాత్రమే సమర్థవంతంగా పనిచేయగలుగుతారని, ఇలాంటి శిబిరాలు వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించడంలో సహాయపడతాయని తెలిపారు.

ఈ శిబిరంలో కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రోలజీ, అంకాలజీ, జాయింట్ రీప్లేస్ మెంట్, ఈసీజి, ఎకో, ఎండోస్కోపి వంటి పరీక్షలు నిర్వహించి అనుభవజ్ఞులైన వైద్యులతో చికిత్స అందించడం జరుగుతుందని వివరించారు. ప్రతీ ఉద్యోగి దీన్ని సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కరరావు,డీసీహెచ్ఎస్ డా. జి.నాగభూషణరావు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డా. ఎం.వినోద్ కుమార్, ప్రోగ్రాం మేనేజర్ డా. టి.జగన్మోహనరావు, జిల్లా అధికారులు, జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, ఐటీడీఏ కార్యాలయాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు మంజూరుకు త్వరితగతిన సర్వే పూర్తి చేయాలి



**సీతానగరం డిసెంబర్ 2, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం 2.0 కింద ఇంత వరకు ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు నిమిత్తం ఈనెల 14వ తేదీలోగా గ్రామ పంచాయతీల పరిధిలో మండల గృహ నిర్మాణ శాఖ అధికారులతో పాటు గ్రామ సచి వాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉమ్మడిగా చేపడుతున్న సర్వే కార్యక్రమమును త్వరితగతిన పూర్తి చేయాల్సి ఉందని మండల గృహ నిర్మాణ శాఖ అధికారి జానకిరామ్ తెలిపారు .ఈమేరకు మండల కేంద్రం పెదభోగిలలో చేపడుతున్న సర్వే కార్యక్రమమును ఆయన పరిశీలించారు.ఈసందర్భంగా అర్హు లైన వారికి పక్కాగృహాలు మంజూ రుకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా సర్వే కార్యక్రమమును పూర్తి చేయాల్సి ఉందని ప్రస్తుతానికి ఈ నెల 14వ తేదీ వరకు ప్రభుత్వం కరువు పెంచిందని ఆయా గ్రామ పంచాయతీల్లో స్థలము ఉండి ఇల్లు లేని వారు దరఖాస్తులు అందజేసిన మేరకు పక్కా గృహాలు మంజూరు నిమిత్తం సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం అర్హులైన వారికి పక్కా గృహాలు మంజూరు నిమిత్తం ఆయా గ్రామ పంచాయతీల్లో సర్వే చేయడం జరుగుతోందని .గతంలో ప్రభుత్వం నుండి పక్కాగృహాలు మంజూరు అయిన వారు అన ర్హులని .నూతనంగా ఇంటి స్లాబ్ మరియు ఇల్లు పూర్తి చేసుకున్న వారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకముకు అనర్హులని .ఇల్లు మంజూ రుకు సంబంధించి లక్షా ఎనభై వేల వేల రూపాయలు వార్షిక ఆదాయం ఉన్నవారు ఈపథకముకు అనర్హు లని వెల్లడించారు.పక్కా గృహాలు కావలసినవారు భార్య, భర్తల ఆధార్ జిరాక్స్ కాపీలతో పాటు బ్యాంక్ అకౌంట్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు,కుల ధ్రువీకరణ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డుకు లింకు అయిన మొబైల్ నెంబర్ ను అందజేయాలన్నారు. . ఈపరిశీలనలో గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్లు సురేష్. రామనాయుడు తోపాటు ఇంజనీర్ అసిస్టెంట్ పార్వతీ పాల్గొన్నారు.

# ఎయిడ్స్ అవగాహనపై ర్యాలీ నిర్వహించిన వైద్యాధికారులు




**పాలకొండ, మేజర్ న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, పాలకొండ 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్ కె.చిరంజీవి ఆధ్వర్యంలో,భారీ ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రికి చెందిన వైద్యాధికారులు, సిబ్బంది తోపాటు,పట్టణంలోని మెడికల్ షాపుల నిర్వాహకులు, విద్యార్థులు , ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్ కడియం చిరంజీవి మాట్లాడుతూ, ఎయిడ్స్ మహమ్మారిపై ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఈ వ్యాధికి చికిత్స కన్నా నివారణ ఒక్కటే సరైన మార్గమని,ఈ విషయం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఇందులో భాగంగానే పట్టణంలో ఈరోజు ర్యాలీ నిర్వహించి, పట్టణ ప్రజలకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరం

– పార్వతీపురంఎమ్మెల్యే విజయ్ చంద్ర



**బలిజిపేట, మేజర్ న్యూస్ :** చంద్రబాబునాయుడు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరంలా నిలుస్తోందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. బలిజిపేట మండలం వంతరాం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర లబ్దిదారులకు సోమవారం పంపిణీ చేసారు. అదికారులు, టీడీపీ నాయకులతో కలిసి లబ్దిదారుల ఇళ్లకు వెల్లిన ఎమ్మెల్యే, పెన్షన్ దార్లను కలిసి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ మొత్తాన్ని వారికి అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దేశంలో ఏరాష్ట్రంలోను లేని విదంగా పెద్దమొత్తంలో పెన్షన్లు అందచేస్తోందని తెలిపారు. ప్రతీ నెలా ఒకటో తేదీన అధికారులు ఇంటివద్దకే వచ్చి పెన్షన్లు అందించడం దేశంలో మొదటిసారి అని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్దులు, వికలాంగులు, వితంతువులకు కొండంత భరోసానిస్తున్నాయని వెల్లడించారు. ప్రజల కష్టాలు తెలిసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని, సమాజంలో ప్రతీఒక్కరు ఎదగాలని నిరంతరం తపన పడుతుంటారని తెలిపారు. ఈ సందర్భంగా వంతరాం గ్రామ ప్రజలతో మాట్లాడుతూ వేగావతి నది నీరు గ్రామం లోకి రాకుండా అడ్డుకునేందుకు రిటైనింగ్ వాల్ నిర్మానానికి రూ. 60 లక్షలు మంజూరు చేయించామన్నారు. గ్రామంలోని కస్తూర్బా పాఠశాలకు రెండు భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, సిమెంట్ కాలువల నిర్మాణానికి నిధులు మంజూరుకు అత్యంత ప్రాధాన్యత నిచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11 నెలల జీతాలు ఇప్పించండి మహాప్రభ !



**సీతానగరం డిసెంబర్ 1 మేజర్ న్యూస్ :** మండలంలోని పెదంకలాం గ్రామపంచాయతీ గ్రీన్ అంబాసిట్లకు 11 నెలలుగా జీతాలు అందలేదని ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్లు చింతాడ పైడయ్య చింతాడ వెంకటి చింతాడు పైడియ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా గ్రీన్ అంబాసిడర్ గా పనిచేస్తున్నప్పటికీ వేతనంలో సక్రంగా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో అనే అనేకమార్లు గ్రామ పెద్దలకు. పంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేదన్నారు గ్రామాన్ని తెల్లవారి సరికి శుభ్రం చేసి ఎక్కడ చెత్తను లేకుంటే చేస్తున్నామని పనిచేసినప్పటికీ సరిగ్గా వేతనాలు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు తక్షణమే స్పందించి మా వేతనాలు చెల్లించాలని మహాప్రభో అని ఎండిఓ కు మొరపెట్టుకున్నారు.

# జర్నలిస్టులకు పింఛను సౌకర్యం కల్పించాలి

**– ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్**




**నరసన్నపేట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జర్నలిస్టులకు పింఛను సౌకర్యం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజేఎఫ్)రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఏపీడబ్ల్యుజేఎఫ్ నరసన్నపేట నియోజకవర్గ స్థాయి సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన వేణుగోపాల్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మీడియా రంగంలో సేవలందిస్తుస్తూ 50 ఏళ్లు నిండిన వారికి పింఛను సౌకర్యం దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని, ఇదే విధానం ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయాలని కోరారు. నేషనల్ ఎలియన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్ఏజే) జాతీయ కార్యవర్గ సభ్యులు సత్తారు భాస్కరరావు మాట్లాడుతూ పాత్రికేయులు వృత్తి నైపుణ్యత పెంపొందించుకోవడంతో పాటు సమాజహితమైన వార్తలు అందించాలన్నారు. వెటర్న్ జర్నలిస్టులకు పింఛను, గౌరవవేతనం, అక్రిడేషన్ల కోసం ఏపీడబ్ల్యుజేఎఫ్ పోరాటం సాగిస్తుందన్నారు. డెస్క్ జర్నలిస్ట్స్ ఫోరం (డీజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బొడ్డేపల్లి ప్రసాదరావు మాట్లాడుతూ వృత్తి విలువలను కాపాడే దిశగా ఏపీడబ్ల్యుజేఎఫ్ పనిచేస్తుందని, డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్ల కోసం పోరాడి దశాబ్ధకాలం క్రితమే విజయం సాధించామన్నారు. ఏపీడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ప్రెస్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు సదాశివుని కృష్ణ మాట్లాడుతూ ఏపీడబ్ల్యుజేఎఫ్ ఆవిర్భావం నుంచి జర్నలిస్టుల హక్కులు కోసం పోరాడుతూనే ఉందని, ఇదే స్ఫూర్తి కొనసాగించేందుకు సిద్దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏపీడబ్ల్యుజేఎఫ్ నాయకులు, నరసన్నపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గంగు మన్మధరావు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పి.వి.ఎస్.మూర్తి, శరత్‌బాబు, ఎస్.ఎస్.భాస్కరరావు, ఎన్.టి.వి.మధుసూదనరావు, సత్యనారాయణ, డి.గిరిధర్, యాబాజి రాము, కరణతో పాటు పోలాకి, నరసన్నపేట, సారవకోట, జలుమూరు మండలాలకు చెందిన పాత్రికేయులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం ఎన్నిక... సమావేశం అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు సదాశివుని కృష్ణ, గౌరవాధ్యక్షులు గురుగుబిల్లి నరసింగరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గంగు మన్మధరావు, నిర్వాహక అధ్యక్షులుగా తండ్యేల జనార్ధనరావు, ఉపాధ్యక్షులుగా సారవకోట విశ్వేశ్వరరావు, నెయ్యిల నారాయణరావు, కార్యదర్శిగా పంగ వెంకటరమణ, సంయుక్త కార్యదర్శులుగా మెట్ట శరత్, గిరిధరరావు, ట్రెజరర్‌గా నెయ్యిల మధుసూదనరావు, గౌరవ సలహాదారులుగా భమిడిపాటి గౌరీశంకర్ ఎన్నికయ్యారు.

## మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలు



**పోలాకి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** పోలాకి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి మహిళా ఉపాధ్యాయుల త్రో బాల్ పోటీలు సోమవారం నిర్వహించారు. ఎంఈఓ 2 శ్రీనివాస్ పోటీలను ప్రారంభించారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు ఈ పోటీలలో పాల్గొన్నారు. నియోజకవర్గస్థాయి త్రో బాల్ జట్టు ఎంపికను నిర్వహిస్తామని ఎంఈఓ తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు రోజులు ఈ పోటీలను నిర్వహించామని, ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్, పురుష ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలను నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి ఈ టి లు పాల్గొన్నారు.

## పద్మావతిలో గీతా జయంతి సత్సంగం




**నరసన్నపేట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** గీతా జయంతిని పురష్కరించుకొని స్థానిక పద్మావతి డిగ్రీకళాశాలలో సోమవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా విచ్చేసిన ప్రవచనకర్త బోయిన. వెంకటరమణమూర్తి మాట్లాడుతూ భగవద్గీత కేవలం ఆధ్యాత్మిక గ్రంథం మాత్రమే కాదని సర్వమానవాళికి ఆచరనీయ గ్రంధమని తెలియజేసారు. విద్యార్థులు తమ వ్యక్తిత్వ వికాసంలో భాగంగా భగద్గీత గూర్చి తెలుసుకోవలసిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ సి.హెచ్.దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ మూకళ్ళ. శ్రీనివాసరావు తెలుగు, చరిత్ర అధ్యాపకులు గౌరీశంకర్, పద్మనాభం విద్యార్థులు పాల్గొన్నారు.

## జ్ఞాన జ్యోతి డిగ్రీ కళాశాలలో శక్తి అవగాహన కార్యక్రమం



**నరసన్నపేట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని జ్ఞాన జ్యోతి డిగ్రీ కళాశాలలో ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. టెక్కలి డివిజన్ శక్తి టీం ఇంచార్జ్ గిరిధర్ ఆధ్వర్యంలో టీం సభ్యులు యశోద, ద్రాక్షాయిని విద్యార్థులకు శక్తి యాప్ ఉపయోగాలను వివరించారు. మహిళా బాలికల భద్రతకు శక్తి యాప్ ఆసరాగా ఉంటుందని, అత్యవసర సమయంలో తక్షణ సహాయం లభిస్తుందని, మహిళలందరూ శక్తి యాప్న చరవాణి లో డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఆపద సమయంలో శక్తి ఆప్ తో ఆసరా లభిస్తుందని, పోలీసుల తక్షణ సహాయం అందుతుందని వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగము, రవాణాపై కలిగే నష్టాలు పోలీసు చర్యలు విద్యార్థులకు తెలియజేశారు. ఆన్లైన్ మోసాల పట్ల, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. శక్తి యాప్ చరవాణిలో ఉంటే ఆపద జరిగిన వెంటనే పది నిమిషాలు వ్యవధిలో పోలీసులు అక్కడికి చేరుకుంటారని, ప్రమాద తీవ్రత తగ్గుతుందని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు ఇతర సిబ్బంది అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అవ్వ తాతల ముఖాల్లో వెలుగు ఇస్తున్న : సీఎం చంద్రబాబు

**– తెలుగు యువత అధ్యక్షులు రావడ గణపతి రావు**



**నరసన్నపేట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో శివనగర్ కాలనీ, కలసి కాలనీ పరిధిలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రావాడ గణపతి రావు సోమవారం అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆదేశాలతో ఈ పంపిణీ కార్యక్రమాన్ని అధికారులతో కలిసి నిర్వహించినట్లు ఆయన అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన బడుగు బలహీన పేద వర్గాల ప్రజలకు పెన్షన్ అందజేయడం ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా నిర్ణయించిందని, ఆర్థిక సంక్షోభావాలు ఎదురైన పేదల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి ముందుగా పెన్షన్ల కార్యక్రమం నిర్వహిస్తూ అవ్వ తాతల ముఖాలలో సంతోషాన్ని నింపుతున్నారని రావాడ గణపతి రావు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గొలివి రామారావు పాల్గొన్నారు.

## కేజీబీవీ కళాశాలలో ఎయిడ్స్ అవగాహన సదస్సు

**– యాంటీ రిట్రో వైరల్ థెరపీ సఫలీకృతం**

**– డాక్టర్ నల్లి. రవికుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి**



**పోలాకి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** ప్రతి ఏటా డిసెంబర్ ఒకటో ఆరోగ్య విస్తరణ అధికారితారీకు న జరిగే ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పోలాకి మండలం కేజీబీవీ కళాశాల గంగివలసలో డాక్టర్ నల్లి రవికుమార్,ఆరోగ్య విస్తరణ అధికారి వారి ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో భాగంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి అనేది హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్ అనే క్రిమి వల్ల వస్తుందని ఇది శరీరంలోకి ప్రవేశించిన తరువాత ఒక వారంలోపు ఫ్లూ వంటి లక్షణాలతో సీరో కన్వర్షన్ జరిగి తరువాత మూడు నుంచి ఆరు నెలల వరకు విండో పీరియడ్ లో ఉంటూ 10 సంవత్సరాల పాటు ఆరోగ్యంగా ఎటువంటి వ్యాధి లక్షణాలు కనిపించకుండా క్రమక్రమంగా వ్యాధి ఎయిడ్స్ గా మారుతుందని ఈ సందర్భంగా చెప్పారు. ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి కేజీబీవీ కళాశాల అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కలిగించారు. రిట్రో వైరల్ థెరపీ మందుల ద్వారా ఈ వ్యాధి వలన 20 ఏళ్ల పాటు మరణం రాకుండా వాయిదా వేసుకోవచ్చని చెప్పారు. నేవీరఫిన్ అనే మందును పుట్టిన వెంటనే బిడ్డకు వేయించటం ద్వారా ఎయిడ్స్ రాకుండా చేయవచ్చని, సిడి ఫోర్ కణాల సంఖ్య బట్టి ఈ వ్యాధి పరిస్థితిని అంచనా వేయవచ్చు అని ఈ సందర్భంగా చెప్పారు. హెచ్ఐవి వైరస్ లో కోర్ కాప్సిడ్ అనే కాన్సెప్ట్ గురించి సోదాహరణంగా ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ కళాశాల ప్రిన్సిపల్ శారద పిహెచ్సి సూపర్వైజర్స్ శేఖర్ బాబు మోహిని లక్ష్మి మరియు కళాశాల అధ్యాపక సిబ్బంది పీఈటి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా టిడిపి సీనియర్ నాయకుడు దేవవరపు రాజబాబు జన్మదిన వేడుకలు



**పాయకరావుపేట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** ప్రముఖ వ్యాపారవేత్త,టిడిపి సీనియర్ నాయకుడు,పాయకరావుపేట పిఎసిఎస్ చైర్మన్ దేవవరపు రాజబాబు జన్మదిన వేడుకలు పాల్తేరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు కేక్ కట్ చేసి దేవవరపు రాజబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ, రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ కొప్పిశెట్టి వెంకటేష్,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు, దేవవరపు రఘు, పల్లా విలియం కేరి, జూరెడ్డి ప్రసాద్, అక్కిరెడ్డి వరహాలు, వేములపూడి అప్పారావు, బోడపాటి శ్రీను, ఆది రాజన్, చిరుకూరి పేర్రాజు, కొంకిపూడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కర్రి సాయికృష్ణ



**- ముసిలితల్లి సంఘం చేలకు విద్యుత్ దీపాలు**

**మునగపాక, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక రైతులు, మహిళలు రాత్రి వేళ చేలకు వెళ్లడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ 12 మూల సంఘాల పరిధిలో సొంత నిధులతో వీధి దీపాలు ఏర్పాటు చేస్తానని గత నెల రైతు సంఘం సమావేశంలోప్రకటించిన హామీ ప్రకారం ఇప్పటికే ములబందగోడి మరియు పేటకట్టు చేల్లో విద్యుత్ దీపాల ఏర్పాటు పూర్తి అయింది. ఈ ప్రాంతాల్లో వీధిదీపాలు అందుబాటులోకి రావడంతో రైతులు మరియు మహిళలు సాయికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.తాజాగా ముసిలితల్లి మూల సంఘం పరిధిలోని చేల్లో కూడా లైట్ల ఏర్పాటు పనులు చేపట్టబడ్డాయి. ఉదయం ప్రారంభమైన పనులను సాయికృష్ణ స్వయంగా పర్యవేక్షించారు. సాయంత్రానికి అన్ని స్థంబాలపై దీపాల ఏర్పాటు పూర్తవడంతో రైతుల సమక్షంలో స్విచ్ ఆన్ చేసి విద్యుత్ వెలుగులుఅందుబాటులోకి తెచ్చారు. మహిళలు, రైతులు ఈ చర్యను అభినందిస్తూ, చీకట్లో చేల నుండి రావడం వలన ఇక నుండి ఇబ్బందులు ఉండవని ఆనందాన్ని వ్యక్తం చేసారు. అదే సమయంలో సాయికృష్ణ మాట్లాడుతూ, మిగిలిన 9 మూల సంఘాల చేలకు కూడా త్వరలో విద్యుత్ దీపాల ఏర్పాటు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమం పూర్తయ్యాక మునగపాక లో చీకటి సమస్య పూర్తిగా తొలగిపోతుందని ఆయన అన్నారు.కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు విల్లూరి నరసింగరావు, ముసిలితల్లి మూల సంఘం అధ్యక్షులు పెంటకోట ప్రకాష్ , రైతు సంఘం అధ్యక్షుడు ఆడారి మహేష్, సభ్యులు దాడి శివ, వేగి నాగేష్, ఆడారి లక్ష్మణరావు, సూరిశెట్టి అప్పలనాయుడు, ఆడారి పరశురాం, దాడి భీము నాయుడు , సూరిశెట్టి దుర్గునాయుడు , పెన్నాడ నర్సింగరావు మరియు ముసిలితల్లి మూల సంఘం రైతులు పాల్గొన్నారు.

## అలరించిన కిషోర్ కుమార్ ఆపాత మధురాలు



**అనకాపల్లి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దనున్న వివేకానంద ఫంక్షన్ హాల్లో ఆదివారం రాత్రి జరిగిన మెలోడీస్ బ్రదర్స్ కిషోర్ కుమార్ మెగా మ్యూజికల్ లైవ్ షో ఆద్యంతం ఆకట్టుకుంది. అలనాటి ఫేమస్ సింగర్ కిషోర్ కుమార్ పాడిన సూపర్ డూపర్ హిట్ పాటలతో హైదరాబాద్ కు చెందిన ప్రదీప్ కుమార్, సింగపూర్ కు చెందిన సాయిబాబా తన గాన మాధుర్యంతో శ్రోతలను అలరించారు. బాలీవుడ్ స్టార్ సింగర్ కిషోర్ కుమార్ ను మైమరపించే గాయకుడిగా పేరు గడించిన ప్రదీప్ కుమార్, సాయిబాబా పాడిన ఆపాత మధురాలు శ్రోతలను ఆద్యంతం అలరించాయి. సంగీత ప్రియుడు దొడ్డి వెంకట సత్యనారాయణ (బాబు) నేతృత్వంలో ఈ మ్యూజికల్ కార్యక్రమం జరిగింది. రెండున్నర గంటలపాటు వీనుల విందుగా ఈ కార్యక్రమం సాగింది. మాజీ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి, ప్రముఖ వైద్యులు డాక్టర్ కె. విష్ణుమూర్తి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మెలోడీ బ్రదర్స్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త బుద్ధ రామకృష్ణ, ఆడిటర్ శర్మ, కే అచ్యుత రామయ్య, పైడిశెట్టి, ఎల్లపు గాంధీ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మ్యూజికల్ లైవ్ షో నిర్వాహకుడు దొడ్డి బాబును స్థానిక వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ, దిబ్బ వీధి పెద్దలు ఘనంగా సత్కరించారు.

## దేవరాపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ



**దేవరాపల్లి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాలిబాబు, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ దారులకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయోవృద్ధులకు, వితంతువులకు, ప్రత్యేక ప్రతిభావంతులకు, ఒంటరి మహిళలకు వీరి జీవితాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మండలంలో శత శాతం పింఛన్ పంపిణీ పూర్తి అయినట్లు ఎంపీడీఓ ఎం వి సువర్ణ రాజు తెలిపారు. వేగువ జాము నుంచే సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పింఛన్ పంపిణీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల చింతగడ్డ నీటి సంఘం చైర్మన్ గుల్లిపల్లి మురళి, గుల్లిపల్లి అర్జునరావు, ఎంపీపీ స్కూల్ కమిటీ చైర్మన్ వంజంగి సూర్యనారాయణ, అల్లు అబద్దం, గవిరెడ్డి సింహ, సబ్బవరపు శివ శంకర్, కిలాడీ జ్వాలా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష రేసులో జగతా శ్రీనివాస్




**పాయకరావుపేట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్ష పదవి రేసులో ఆ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ ఉన్నారు.ఈ సందర్భంగా ఎలమంచిలి లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో జగతా శ్రీనివాస్ పాల్గొన్నారు. జిల్లా అధ్యక్ష పదవి కొరకు ఏఐసీసీ అబ్జర్వర్ సుశాంత్ మిస్రాకు అప్లికేషన్ అందించారు.జిల్లా అధ్యక్ష పదవి ఎవరికి ఇచ్చిన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా జగతా శ్రీనివాస్ తెలిపారు.

## ఇల్లులు రీ సర్వే చేసి నష్టపరిహారం పెంచి చెల్లించాలి

**- పెల్లి అయిన ఆడపిల్లలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించాలి**




**నక్కపల్లి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** తమ్మయ్యపేట లో ఇల్లులు రీ సర్వే చేసి నష్టపరిహారం పెంచి చెల్లించాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణడిమాండ్ చేసారు. వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ లో భాగంగా ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ కీ కేటాయించిన భూములు, తమ్మయ్యపేట గ్రామంలో తొలగించే ఇల్లు లు కు సంబంధించిన విషయం లో ఆర్ అండ్ బి అధికారులు ఇంటి కొలతలు అశాస్త్రీయం కొలవడం జరిగిందని ఇంటి నష్టపరిహారం తక్కువగా అంచనా వేశారన్నారు. దీని కారణంగానే ఇల్లు కోల్పోతున్న నిర్వాసితులకు తీవ్రంగా నష్టపోతున్నార ని, ఏపిఐఐసి అధికారులు పక్షపాత ధోరణితో నిబంధనలు కి విరుద్ధంగా సర్వే చేసార న్నారు. తమ్మయ్యపేట గ్రామానికి చెందిన నిర్వాసితులు పెద్ద ఎత్తున తహాసీల్దార్కార్యాలయంఎదుటఆందోళన చేపట్టారు. వివాహం అయిన ఆడ పిల్లలకు, ప్యాకేజీ కి అర్హత కలిగిన వారు కి మొదటి విడత లో నే ప్యాకేజీ , ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. తహాశీల్దార్ నరసింహమూర్తి కి వినతి పత్రం అందజేశారు. స్పందించిన తహాశీల్దార్ సమస్యలు వెంటనే కలెక్టర్ గారు దృష్టికి తీసుకుని వెళ్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుఎం. అప్పలరాజు, చందనాడ ఎం పిటిసి గంటా తిరుపతిరావు, రైతు నాయకులు తళ్ళ భార్గవ్, గోవిందరావు, చిన్ని, రోహిణి రాణి, గోపమ్మ, ఈశ్వరమ్మ, దార బాబు, చంటమ్మ, రమణ, వీరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# ఫిలడెల్ఫియాలో కూచిపూడి ప్రదర్శన

విశాఖపట్నం, డిసెంబర్ 1, 2025: ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ కూచిపూడి డ్యాన్స్ వార్షిక వేడుకకు ఫిలడెల్ఫియాలో ఉన్న వెస్ట్ చెస్టర్ ఈస్ట్ హై స్కూల్ ఆడిటోరియం వేదికగా నిలిచింది. ఈ వేడుక భారతీయ శాస్త్రీయ నృత్య శైలుల్లో ఒకటైన కుచిపూడి నృత్య నైపుణ్యం, సౌందర్యం, సంప్రదాయ వైభవాన్ని అద్భుతంగా ప్రతిబింబించింది. ఈ కార్యక్రమాన్ని న్యూయార్క్ భారత కాన్సులేట్‌లో ప్రెస్ అండ్ కల్చర్ హెడ్ పియూష్ సింగ్ ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన కుచిపూడి నర్తకి భావనా రెడ్డి స్థాపించిన ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ కుచిపూడి డాన్స్.. కుచిపూడి నృత్యానికి ఒక వేదికను అందిస్తూ.. నర్తకులను తీర్చిదిద్దుతున్న ప్రముఖ సంస్థ. పద్మభూషణ్ పురస్కారగ్రహీతలు డాక్టర్ రాజా, రాధా రెడ్డి దంపతుల కుమార్తెగా భావనా రెడ్డి ఈ కళా సంప్రదాయం వైభవాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు టెక్సాస్, కాలిఫోర్నియా, అరిజోనా, ఇల్లినాయిస్, పెన్సిల్వేనియా వంటి రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు కుచిపూడి శైలిలో అద్భుత ప్రదర్శనలు ఇచ్చారు. వర్చువల్ శిక్షణతో గత కొన్ని సంవత్సరాలుగా భావనా రెడ్డి వద్ద నృత్యం నేర్చుకున్న ఆమె శిష్యులు ఈ నెల ఫిలడెల్ఫియాలో ఆమెతో కలిసి సాగించిన ప్రత్యేక రిహార్సల్స్‌లో పాల్గొని ఈ ప్రదర్శన ఇవ్వగలిగారు. ఈ కార్యక్రమంలో మండూక శబ్దం, జతిస్వరం, అన్నమాచార్య కీర్తన, జతికట్టు, రాజశ్రీ శబ్దం వంటి సాంప్రదాయ కృతులు ప్రదర్శించబడ్డాయి. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ కూచిపూడి డ్యాన్స్ వ్యవస్థాపకురాలు, కళాత్మక డైరెక్టర్ భావనా ? రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రదర్శన మా విద్యార్థుల కృషి, నిబద్ధత వల్ల భారతీయ ప్రాచీన సంస్కృతి, నృత్యరూపాలపై ఆసక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. మా కార్యక్రమం ద్వారా భారతీయ శాస్త్రీయ కళలపై మరింత ఆసక్తి.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

### - పెన్షన్ల పంపిణీలో కూన రవికుమార్



**సరుబుజ్జిలి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** పేదలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఆముదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సరుబుజ్జిలి మండలం వెన్నెలవలస గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఇంటింటికీ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని, అర్హులందరికీ న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు, వితంతువులకు అనేక వర్గాలకు ప్రభుత్వం చేయూతనిస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం అన్ని వేలలు అండగా ఉంటుందని, ఎవరు నిరాశ చెందవద్దని ఎమ్మెల్యే రవికుమార్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా థర్మల్ పవర్ ప్లాంట్ మీద గిరిజన సోదరులకు ఉన్న అపోహలను తొలగిస్తూ ప్రస్తుతానికి సర్వే దశలో మాత్రమే థర్మల్ పవర్ ప్లాంట్ ఉందని వస్తుందో, రాదో ఇంకా తెలియదని ఒకవేళ వస్తే అందరి ఆమోదంతోనే ఎవరికి ఎటువంటి నష్టం జరగకుండా మంచి నిర్ణయం ఉంటుందని తెలిపారు. తప్పుడు ప్రచారాలు చేసే వ్యక్తులను నమ్మవద్దని, మన ప్రాంత అభివృద్ధికి అందరూ సహకరించాలని తెలిపారు.గ్రామంలో పలువురు లబ్ధిదారులకు వ్యవసాయానికి ఉపయోగకరమైన నీటి ఇంజన్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, డిసిసిబి చైర్మన్ శివాల సూర్యం, టీడీపీ నాయకులు నందివాడ గోవిందరావు, అంబాల రాంబాబు, స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహనతోనే రక్షణ

### - డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం




**నరసన్నపేట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్, జంతు శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సోమవారం నిర్వహించారు. విద్యార్థులు అధ్యాపకులు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు అవగాహన అవసరమని, ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశమే ఈ ఎయిడ్స్ దినోత్సవం అని అన్నారు . ఎయిడ్స్ నివారణకు జాగ్రత్తలు వైద్యపరీక్షలు ముఖ్యమని సూచించారు. వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్ మాట్లాడుతూ ఎయిడ్స్ లక్షణాలు, సంక్రమించే విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఆర్ఆర్సి కోఆర్డినేటర్ డాక్టర్ పూజా భరద్వాజ్ మాట్లాడుతూ సమాజం ఆరోగ్యవంతంగా ఉండాలంటే జాగ్రత్తలు అవగాహన అవసరమని, అవగాహనతోనే రక్షణ అనే నినాదాలు ప్రజలందరూ గుర్తించాలన్నారు. అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పెయింటర్ కుటుంభం కి ఆర్థిక సాయం



**టెక్కల, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలం దామోదపురం గ్రామానికి చెందిన పర్రి రామకృష్ణ వృత్తి రీత్యా పెయింటింగ్ పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు.. ఇటీవల పనిచేస్తున్న సమయంలో కాలు జారి పడిపోవడంతో కాళ్ళకు బలమైన గాయం కావడంతో ఏ పనికి వెళ్లలేక తినడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న అభయ యువజన సేవా సంఘం వాళ్లు ఆ కుటుంబ సభ్యులకు సోమవారం 6000 రూపాయలు, నెల రోజులకు సరిపడేలా 25 కేజీల రైసు 20 రకాల నిత్యవసర వస్తువులు అందజేసినట్లు అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ ఆరు వేలు సంఘ సభ్యులు వకుళాభరణం ఈశ్వరరావు సమకూర్చినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభయం సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు, సెక్రటరీ లాడె కామేశ్వర, ట్రెజరర్ శ్రీనివాస్ బెహరా సంఘ సభ్యులు వకుళాభరణం ఈశ్వరరావు, యన్ సింహాచలం, అద్దాల వీరబ్రచారి,జగదీశ్ పొరిడ, ధర్మవరపు పూర్ణాచారి, మున్నా, ఉంగరాల గోవింద రావు పాల్గొన్నారు.

## పెన్షన్లతో వృద్ధులకు భరోసా

### - జోరు వానలో పింఛన్ల పంపిణీ



**సరుబుజ్జిలి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అవ్వ, తాతలకు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల వలన చేయూతను అందించడం జరుగుతుందని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డులో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల 1వ తేదీన పెద్ద కొడుకుగా పెన్షన్ దారులకు నగదు అందించాలని ఆదేశించడం జరిగిందన్నారు. పింఛన్ల పంపిణీలో పాల్గొనడం ద్వారా వార్డు లో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడంతో పాటు, అవ్వ తాతలను కలుసుకొనే అవకాశం కలిగిందని అన్నారు. సీఎం చంద్రబాబుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. గత ఐదేళ్ల వైకాపాలనలో రాష్ట్రం తీవ్ర ఆర్థిక లోటుతో అప్పుల ఊబిలో కూలికుపోయిందని, దానిని సరి చేస్తూ పరిపాలన ముందుకు సాగిస్తున్న కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్న పెద్ద సైకో పిల్ల సైకోలకు ప్రజలు బుద్ధి చెప్పే రోజు మళ్లీ వస్తుందన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంతోమందికి ఆసరా ఎన్టీఆర్ పెన్షన్ భరోసా

### - పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి శ్రీకాకుళం సర్పంచ్ల సంఘం అధ్యక్షులు భానోజీ నాయుడు



**రణస్థలం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం నగరపాలెం గ్రామం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం నగరిపాలెం గ్రామంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి బానోజీ నాయుడు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఆయన చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ గురించి పేదలైనటువంటి వృద్ధులు వితంతువులు వికలాంగులు ఎదురుచూస్తారని వారికి ఎంతో ఆసరాగా ఈ పెన్షన్ నిలుస్తుందని అన్నారు. పెన్షన్ తీసుకునేటప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అందరూ వారి హృదయాల్లో నిలిచిపోయేలా తలుస్తుంటారని అన్నారు. వారి ఆనందానికి ఆవదలు ఉండమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ మరియు జనసేన మండల నాయకులు సువ్వాడ రామారావు మరియు వాళ్ళ రమణ, రణస్థలం సెక్రటరీ మురళి, రౌతు రమణ, పంపు రెడ్డి అప్పలనాయుడు, కరిమజ్జి వెంకటరమణ, కెల్ల గోవిందా, పంపు రెడ్డి ఆదినారాయణ, పంపు రెడ్డి శంకర్రావు, కరిమజ్జి కనకరాజు పాల్గొన్నారు.

## అప్పారాయుడుపాలెం పంచాయతీలో సెక్రెటరీనీ నియమించాలని...

### - పంచాయతీ గ్రామస్తులు పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు

**అచ్చుతాపురం, డీసంబర్ 1, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గత ప్రభుత్వంలో 2020 సంవత్సరంలోని జిల్లాలు, పంచాయతీలు విభజన జరిగాయి. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లి మండలం పంచదార్ల పంచాయతీలో పంచదార్ల, అప్పారాయుడుపాలెం, భోగాపురం, ధారపాలెం నాలుగు గ్రామాలు ఉండగా ఈ నాలుగు గ్రామాలను రెండు పంచాయతీలుగా విభజించారు 1. పంచదార్ల పంచాయతీలోని పంచదార్ల, దారపాలెం 2.అప్పారాయుడుపాలెం పంచాయతీలోని అప్పారాయుడుపాలెం గ్రామం, భోగాపురం గ్రామలు ఉండేలాగా విభజించారు. అయితే పంచాయతి ఎలక్షన్ 2021 సంవత్సరంలో నోటిఫికేషన్ రావడంతో పంచదార్ల పంచాయతీకి సంబంధించిన ఒక వ్యక్తి పంచాయతీ వినకూడదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు వెళ్లడంతో హైకోర్టు తాత్కాలికంగా ఈ పంచాయతీలో 31.03.2021 వరకు ఎలక్షన్ జరగకూడదన సింగల్ బెంచ్ తీర్పు రావడంతో రెండు పంచాయతీల్లో ఎలక్షన్ జరగలేదు ఇప్పటివరకు అయితే అప్పారాయుడుపాలెం పంచాయతీ అభివృద్ధి చేయకూడదని, సెక్రెటరీ నియమించుకూడదని, పంచాయతీ కార్యాలయం నిర్మించుకూడదని, పంచాయతీ కార్యాలయం అని నేమ్ బోర్డు పెట్టొద్దని హైకోర్టు ఇచ్చిన తీర్పులో ఈ రూల్స్ లేవు, ఈ సందర్భంగా నానేపల్లి సన్యాసిరావు అప్పారాయుడుపాలెం గ్రామం ఉరిటి నానాజీ భోగాపురం గ్రామం ఈ ఇద్దరు పలుమార్లు రాంబిల్లి మండలం ఎంపీడీవోకి , డిప్యూటీ ఎంపీడీవోకి, అనకాపల్లి జిల్లా డిపిఓ కి, అభివృద్ధి కొరకు కంప్లైంట్ చేసిన ఎటువంటి స్పందన లేదు కోర్టు లో కేస్ వుండటంతో మేము ఏమి చేయలేము ఆ కేసు వేసిన వ్యక్తి విత్ డ్రా అవ్వాలని మాకు ఉచిత సలహా ఇస్తున్నారు. ఈ విషయం పై సోమవారం అనకాపల్లి కలెక్టర్ ఆఫీస్ లోని పీజీఆర్ఎస్ ద్వారా జిల్లా కలెక్టర్ వారికి అప్పారాయుడుపాలెం పంచాయతీ చెందిన నానేపల్లి సన్యాసిరావు, ఉరిటి నానాజీ ఇద్దరూ జిల్లా కలెక్టర్ వారికి మా పంచాయతీ విభజించారు కానీ పంచాయతీ సెక్రెటరీ కానీ పంచాయతీ కార్యాలయం గానీ పంచాయతీ నేమ్ బోర్డ్ గాని ఎక్కడ పెట్టలేదు అలాగే వీధి దీపాలు కానీ, సానిటేషన్ ఎటువంటి కార్యక్రమం చేయడం లేదని, అలాగే రాంబిల్లి ఎంపీడీవో మీద డిప్యూటీ ఎంపీడీవో మీద కంప్లైంట్ చేయడం జరిగింది. తక్షణమే చర్యలు తీసుకొని జిల్లా కలెక్టర్ వారు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికార్లకు తెలియజేశారు.



## పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



**పాయకరావుపేట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా బృందావనం బూత్ నంబర్ 72 లో లబ్దిదారులకు అందించే పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు, జనసేన పట్టణ అధ్యక్షుడు ఆచంట దొర, గూటూరు శ్రీనివాసరావు, జూరెడ్డి ప్రసాద్, ఆది రాజన్, చిరుకూరి పేర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఆందోళన అక్కర లేదు



**నక్కపల్లి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** దిత్వా తుఫాను ప్రభావం వల్లన రైతులు ఆందోళన చెందనవసరం లేదని నక్కపల్లి ఏవో కే.ఉమా ప్రసాద్ సూచించారు. సోమవారం జానకయ్యపేట పరిసర గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఒకవేళ దిత్వా తుఫాను ఎఫెక్ట్ భారీ వర్షాలు కురిస్తే, కోత కోసిన వరి పంటను ఎలా రక్షించుకోవాలో అవగాహన కల్పించారు. మరో వారం రోజులపాటు వరి కోతలను వాయిదా వేసుకోవడం మంచిదని సూచించారు. భారీ వర్షాలు కురిస్తే ఏ చర్యలు చేపట్టాలో వివరించారు.

## కూటమి ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు సాధ్యం

**– దాడి శివ**



**మునగపాక, నవంబరు 01, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దాడి శివ అధ్యక్షతన సోమవారం సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో దాడి శివ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తుంది దీనిలో భాగంగా ప్రతి గ్రామం అభివృద్ధి జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నారు ఇది ఓర్వలేని రాబోయే రోజుల్లో ఉనికిని కోల్పోయే పార్టీ వారు వాళ్ళ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు ఇది ప్రజల గమనిస్తున్నారు రాబోయే 15 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకుంటున్నారు ఇందులో భాగంగా రాష్ట్రానికి కంపెనీలు పెట్టుబడులు పెడుతూ నిరుద్యోగ యువతలకు ఉద్యోగ కల్పన చేస్తూ నిరుద్యోగ సమస్య లేకుండా చేయడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటు దని చెప్పారు కనుక కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేసే రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో పార్టీని ఇంకా ముందుకు తీసుకెళ్లాలని కోరారు ఈ సమావేశంలో స్టేట్ డైరెక్టర్ దొక్కా నాగభూషణం మార్కెట్ డైరెక్టర్ సూరిశెట్టి అప్పలనాయుడు పిఎసిఎస్ అధ్యక్షులు విల్లూరి నర్సింగరావు, పార్టీ ఉపాధ్యక్షులు టెక్కలి పరశురాం, ఆడారి కన్నబాబు, దాడి భీమ నాయుడు,భీలా లక్ష్మణరావు సూరిశెట్టి నాగ దుర్గ నాయుడు సూరిశెట్టి శ్యాము పెంటకోట వెంకటరావు దాడి మహాలక్ష్మి నాయుడు ఆడారి పరశురాం తదితరులు పాల్గొన్నారు

## బాలకృష్ణ అఖండ 2 ఘన విజయం సాధించాలని శివాలయంలో ప్రత్యేక పూజలు



**పాయకరావుపేట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** నందమూరి నట సింహం,హిందూపురం ఎమ్మెల్యే సినీ నటుడు నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2 ఘన విజయం సాధించాలని నందమూరి కల్చర్ యూత్ గౌరవ అధ్యక్షులు చింతకాయల రాంబాబు ఆధ్వర్యంలో పాయకరావుపేట లింగాల కాలనీ శివాలయంలో బాలయ్య బాబు అభిమానులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడినుండి పాండురంగ స్వామి గుడి వరకు బాలయ్య అభిమానులు జై బాలయ్య అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా నడిచి వెళ్లారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు చింతకాయల రాంబాబు మాట్లాడుతూ సనాతన ధర్మం నేపథ్యంలో రూపొందించిన అఖండ 2 ఘనవిజయం సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందమూరి కల్చర్ యూత్ అధ్యక్షులు విశ్వనాధం శ్రీను,ఆర్గనైజర్ బత్తిని గోవింద్, గదిల అచ్చిబాబు,లెక్కల గోవింద నాయుడు,కుసనం శివాజీ,పందిరి చిన్నబ్బాయి, శ్రీ రంగం వరాలు,పిల్లి దాస్,వెలుగుల సతీష్, బొంది తాతాజీ,గంటిపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో గూడు లేని కుటుంబం ఉండకూడదన్నదే లక్ష్యం

**– హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు**



**రావికమతం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో 2028 డిసెంబర్ నాటికి గూడు లేని కుటుంబం ఉండకూడదన్నదే తమ ప్రభుత్వం లక్ష్యమని హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు తెలిపారు. దీనిలో భాగంగా కూటమి ప్రభుత్వ హయాంలో పక్కా గృహాల నిర్మాణం పరుగులు పెడుతుందన్నారు సోమవారం నేటి దినపత్రిక సూర్యతో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కేవలం ఐదు లక్షల మాత్రమే నిర్మించగలిగారన్నారు తమ ప్రభుత్వం 16 నెలల కాలంలోనే మూడు లక్షల ఇల్లు నిర్మాణం పూర్తిచేసేమని తెలిపారు. రాష్ట్రంలో 2019 నుంచి 19,48,766 ఇల్లు మంజూరు కాగా వీటిలో నేటికీ 1,13,631 ఇళ్ల నిర్మాణం ప్రారంభించలేదని చెప్పారు. 4, లక్షల 5 వేల 347 ఇల్లు బీబీఎల్ స్థాయిలో ఉన్నాయని చెప్పారు.. 2,77,512 ఇల్లు పునాదుల స్థాయిలో ఉన్నాయన్నారు,49,731 ఇల్లు లెంటల్ లెవెల్,85700 ఇల్లు రూఫ్ స్థాయిలోను,50749 ఇల్లు స్లాబ్ పూర్తి చేసినవి ఉన్నాయని వివరించారు 8,76,571 ఇళ్ల నిర్మాణం పూర్తయిందిని తాతయ్య బాబు తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణం పరుగులు పెట్టిస్తున్న అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేసిన జనసేన నాయకులు



**అనకాపల్లి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి,ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు భీమరశెట్టి రాంకీ ఆదేశాలు మేరకు అనకాపల్లి మండలంలో మామిడి పాలెం గ్రామానికి చెందిన పూడి పెంటరావుకు సీఎం సహాయనిధి చెక్కును అనకాపల్లి మండల జనసేన పార్టీ నాయకులు, తుమ్మపాల ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, అనకాపల్లి మండల జనసేన పార్టీ నాయకులు గంగుపాం జగదీష్, చింతనిప్పుల అగ్రహారం కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ బంటు రవి, మామిడిపాలెం సర్పంచ్ పూడి పరదేశి నాయుడు, శంకరం నాయకులు బొండ నారాయణ, దిబ్బపాలెం నాయకులు కరణం రాము చేతుల మీదిగా అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు తీసుకున్న లబ్దిదారులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు భీమరశెట్టి రాంకీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి మాడుగుల



**: శాసనసభ్యులు బండారు**

**వి మాడుగుల, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం లో ఒమ్మలి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బండారు మాట్లాడుతూ దళారుల చేతిలో నుండి మోసపోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఆయా కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని లాభాలు పొందమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు స్థానిక గ్రామ సర్పంచ్ సుంకరి సింహాచలం నాయుడు మాడుగుల మండల యాదవ సంఘం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కోపరేటివ్ అధ్యక్షులు కొట్నాల త్రినాధరావు నేమాల మహాలక్ష్మి వ్యవసాయ అధికారి ఎం అనసూయ జనసేన బిజెపి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పెన్షన్ పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కునిశెట్టి రమణ

**అచ్చుతాపురం, డీసంబర్ 1, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూనిశెట్టి రమణ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. తదనంతరం ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల NSS కార్యక్రమంలో పాల్గొని వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మరియు కళాశాల అధ్యాపకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఐతంలో ఘనంగా గీతజయంతి



**టెక్కలి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** సమీపంలోని ఐతం కళాశాలలో గీతా జయంతిని పురస్కరించుకుని ఘనమైన భగవద్గీత పారాయణోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలోని విజయ గణపతి ఆలయ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో నందిగాము మండలానికి చెందిన కాపుతెంబూరు గ్రామ భజన బృందం పాల్గొన్నట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరావు తెలిపారు. అధ్యాపకులు, వేదపండితులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పరవశంలో శ్లోకాలను పారాయణం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ భగవద్గీతలోని కర్తవ్యనిర్వహణ, ధైర్యం, ధర్మసంకల్పం, ఆత్మబలం వంటి శాశ్వత విలువలను స్మరించుకోవడం ద్వారా యువతలో సంస్కారం, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆలయ వాతావరణంలో విద్యార్థులు గానం చేసిన శ్లోకాలు, పారాయణ గుళికలు కార్యక్రమానికి ఆధ్యాత్మిక మహిమను చేకూర్చాయి. విద్యార్థులు, అధ్యాపకులు సమూహాలుగా కూర్చుని భక్తి శ్రద్ధలతో గీతా శ్లోకాలను ఆలపిస్తూ పాటుపడ్డారు. సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్న అధ్యాపకులు పారాయణానికి మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమం అనంతరం అధ్యాపకులు మాట్లాడుతూ, భగవద్గీత బోధనలు కేవలం ధార్మిక గ్రంథంగా కాకుండా ప్రతి విద్యార్థి జీవితంలో మార్గదర్శకంగా నిలుస్తాయని, లక్ష్యసాధనలో స్థిరత్వం, మనశ్శాంతి, నీతినిబద్ధతను అందిస్తాయని చెప్పారు. విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలకు సక్రమంగా స్పందించడం శ్లాఘనీయమని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్,డా ఎ ఎస్ శ్రీనివాసరావు, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా ఆర్ శాంతికుమార్ ఎస్టేట్ మేనేజర్ పిరియ రమేష్, సెక్యూరిటీ విభాగాధిపతి,కె అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## వంతెన సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్న ఐదు గ్రామాల గిరిజనులు

### - వాగు దాటాలంటే కట్టెల వంతెనే దిక్కు



**పాడేరు, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా పాడేరు మండలం దేవాపురం పంచాయతీ పరిధిలోగల తుమ్మలపాలెం గ్రామంకు రహదారి మరియు వంతెన సౌకర్యం లేక ఆయా గ్రామాల. గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ గ్రామానికి చెందిన గిరిజనులు నేడు మీడియాతో మాట్లాడుతూ సుమారు. ఐదు గ్రామాలకు చెందిన గిరిజనులు అనారోగ్యం బారిన పడి వైద్య సేవలు పొందెందుకు వెళ్లాలన్న, పండించిన పంటలు విక్రయించుకోవాలన్నా వంతెన సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు పరిస్థితి చాలా దారుణం అని గతంలో సకాలంలో ఆసుపత్రికి తరలించేందుకు వీలుకాక మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయని వాపోయారు. అనేకమార్లు నాయకులకి అధికారులకి నేరుగా కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ చేస్తామని చెప్పడం తప్ప ఇప్పటివరకు ఏ ఒక్కరు స్పందించలేదని ఎట్టకేలకు గ్రామస్తులు అందరూ కలిపి కట్టెలతో వంతెన నిర్మాణం చేసుకొని వాగు దాటుతున్నామని వర్షాకాలంలో అయితే వాగు ఉప్పొంగి ప్రవహించినప్పుడు గ్రామాలకే పరిమితం అవుతున్నామని ఇప్పటికైనా సంబంధిత అధికారులు నాయకులు స్పందించి మా సమస్య పరిష్కారం చేయాలని కోరారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**పలాస, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మున్సిపల్ ఇంచార్జ్ కమీషనర్ జి కనకరాజు కు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, 2023 నాటి సమ్మె కాలపు ఒప్పందాలు జి ఓ లు ఇవ్వాలని, 2011,12 పి యఫ్ డబ్బులు కార్మికులు ఖాతాలలో జమ చేయాలని కోరారు. కార్మికుల సంఖ్య ను పెంచి పని భారం తగ్గించాలని,డెత్,రిటైర్ అయిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం లో కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్.గణపతి,యూనియన్ నాయకులు సి హెచ్ మురగన్,యం రవి, ప్రకాష్ ముఖి తదితరులు పాల్గొన్నారు.

## మొర్రిగుడ పాఠశాలలో తనిఖీ చేసిన జిల్లా విధ్యాశాఖాధికారి



**డుంబ్రిగుడ, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు గసబ పంచాయతీ మొర్రిగుడ పాఠశాలలో సోమవారం సందర్శించి తనిఖీ చేశారు .పాఠశాలలో ఉపాధ్యాయులు కొరత ఉన్నారని గసబ మాజీ సర్పంచ్ పాంగి. సురేష్ కుమార్ స్పందనలో జిల్లాకలెక్టర్ దినేష్ కుమార్ కు పిర్యాదు చేశారు. సాగర. విశ్వనాథ్ టీచర్ ఉద్యోగం మొర్రిగూడ పాఠశాలలో పొంది, పాఠశాలలో ఒక్కరోజు కూడా రాకుండా పాడేరు జిల్లా విధ్యాశాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారనీ ఫిర్యాదు చేశారు. మాజీ సర్పంచ్ సురేష్ కుమార్ మాట్లాడుతూ 227మంది విధ్యార్థులు ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయ కోరత ఉండటం సబబు కాదని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న మొర్రిగూడ పాఠశాల అదనపు భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మొర్రిగూడ పాఠశాలను హైస్కూల్ గా ప్రమోట్ చేయాలనీ కోరారు. జంగిడివలస, గొందిగూడ, చిమిలిగూడ పాఠశాల భవనం పనులు పూర్తి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మండల విధ్యాశాఖాధికారి. సుందరరావు, సీఆర్పీ బాలు, వార్డ్ మెంబర్స్ పాంగి. సత్యనారాయణ, వంతాల. ఆనందరావు, పాఠశాల చైర్మన్ పి రంజిత్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి నీలకంఠం, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుక



**డుంబ్రిగుడ, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక బేతేలు సంఘం ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ వేడుకలను కమ్యూనిటీ భవనంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా క్రిస్మస్ వేడుక కేక్ ను పాస్టర్ ఎస్ సుదర్శన్ కట్ చేసి సంగస్తులకు పంచి పెట్టారు. అనంతరం క్రైస్తవ బోధనలు చేశారు. ఈకార్యక్రమంలో క్రైస్తవ సంగస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురి కానివ్వం

### - పెస కమిటీ కన్వీనర్ సల్ల రామకృష్ణ



**పాడేరు, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** కబ్జా గురి,అవుతున్న ప్రభుత్వ బిల్డింగ్, భూముల్ని అధికారులు కాపాడాలి. పెసా చట్టం డివిజన్ ఫోరం కన్వీనర్, బీజేపీ సీనియర్ నాయకులు సల్ల రామకృష్ణ అల్లూరి జిల్లా హెడ్ క్వార్టర్ పాడేరు లో పాతబస్టాండ్ సమీపన పాత హెూమియోపత్తి హాస్పిటల్ ఎవరు తెలియని వ్యక్తులు కబ్జా చేయడానికి సిద్ధం చేస్తున్నారు, వెంటేనా ప్రభుత్వ ఉన్నత అధికారులు, జిల్లా కలక్టర్ గారు స్పందించి, పరిశీలించి, బిల్డింగ్,మిగులు భూమి ని బైయోండోవర్ చేయాలి, ఆ బిల్డింగ్ మరియు మిగులు భూమిని వేరే డిపార్ట్మెంట్ అవసరాలకు వాడుకునే విధంగా చొర్వ తీసుకొవలి,అదేవిధంగా ఇదే కాకుండా ఇటువంటి ప్రభుత్వ భూములు పాత భావనలు పై ప్రత్యేక ఆఫీసర్ తో కమిట వేసి అని ప్రభుత్వ భవనలు ప్రభుత్వ భూములు కాపాడేవిధంగా చొర్వ తీసుకోవాలని డివిజన్ కన్వీనర్ సల్ల రామకృష్ణ పత్రిక ప్రకటన ద్వారా తెలీజేశారు..

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ అవగాహన ర్యాలీ




**పాడేరు, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు లో రెడ్ రిబ్బన్ క్లబ్ (ఆర్ ఆర్ సి) మరియు ఎన్.ఎస్.ఎస్. యూనిట్లు కలిసి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం 2025 సందర్భంగా కళాశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు రాలీ నిర్వహించి, అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద హ్యూమన్ చెయిన్ ఏర్పాటు చేసి, హెచ్ఐవి /ఎయిడ్స్ అవగాహన పై ప్రజల్లో సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమం ఈ సంవత్సర థీమ్ "ఓవర్కమింగ్ డిసరప్షన్, ట్రాన్స్ఫర్మింగ్ ఎయిడ్స్ రెస్పాన్స్ " ఆధారంగా నిర్వహించబడింది. ప్రిన్సిపాల్ డా. వి. చిట్టబ్బాయి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ అనంతరం పెయింటింగ్, పోస్టర్ ప్రెజెంటేషన్, రంగోలి మరియు డిబేట్ పోటీల్లో మొదటి, రెండో మరియు మూడవ బహుమతులు సాధించిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. వి. చిట్టబ్బాయి మాట్లాడుతూ ప్రపంచ సరైన జ్ఞానం, నిరోధక చర్యలు, బాధ్యతాయుత ప్రవర్తన హెచ్ఐవి వ్యాప్తిని అడ్డుకునే ముఖ్యమైన మార్గాలు. విద్యార్థులు సమాజంలో అవగాహన రాయబారులుగా మారాలని చెప్పేరు. ఆర్.ఆర్.సి కోఆర్డినేటర్ జి. దామోదరరావు మాట్లాడుతు రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో నవంబర్ 26 నుండి నేటి వరుకు కాలేజ్ లో హెచ్ఐవి /ఎయిడ్స్ మీద అవగాహన కార్యక్రమాలు, వివిధ పోటీలు నిర్వహించటం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమాలు యువతలో అవగాహన, సురక్షిత జీవన శైలి పెంపొందిస్తుందని చెప్పారు. ఎన్ఎస్ఎస్, కార్యక్రమ అధికారి డా. వి. రమేష్ బాబు మాట్లాడుతు, ఎన్ ఎస్ ఎస్ అంటే సేవ మరియు సామాజిక బాధ్యత నిర్వహించిన ర్యాలీ మరియు హ్యూమన్ చెయిన్ ద్వారా మన విద్యార్థులు హెచ్ ఐ వి /ఎయిడ్స్ అవగాహన ప్రచారంలో తమ నిబద్ధతను చూపించారని కొనియాడారు. మరో ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమ అధికారి డా. పి. జనకి రావు గారు మాట్లాడుతు హెచ్ ఐ వి /ఎయిడ్స్ నివారణలో అవగాహన మరియు ముందస్తు జాగ్రత్తలు కీలకం. పరీక్షలు, చికిత్స మరియు మద్దతు వ్యవస్థల అవసరం గురించి యువతలో చైతన్యం రావాలని దిశా నిర్దేశం చేసేరు. మరో ఎం ఎస్ ఎస్ కార్యక్రమ అధికారి శ్రీ జి. గౌరి శంకర్ గారు మాట్లాడుతు హెచ్ ఐ వి /ఎయిడ్స్ వ్యాప్తిని నిరోధించటానికి విద్యార్థులంతా కృషి చెయ్యాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అధికారుల నిర్వాకంతో... ప్రభుత్వానికి చెడ్డ పేరు

: మాజీ మంత్రి దాడి వీరభద్రరావు

☞ అవినీతి నుంచి బయటకు రావాలంటూ హెచ్చరిక

☞ రైతులే గ్రూపుగా ఏర్పడి సమస్యలపై పోరాడాలని సూచన

☞ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి సమస్యల్ని నివేదిస్తానని భరోసా



అనకాపల్లి, డిసెంబర్ 1, మేజర్న్యూస్: రైతులు, వ్యవసాయ రంగం అభివృద్ధికి ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే, కొందరు అధికారుల నిర్వాకంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా ఉందని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ఆక్షేపించారు. సోమవారం వి.వి.రమణ రైతుభారతిలో వ్యవసాయదార్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల సమావేశంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు పాల్గొని ముందుగా నియోజకవర్గంలో రైతుల సమస్యలను విన్నారు. కష్టాల్లో ఉన్న తమను పట్టించుకునే వారే లేరని పలు ప్రాంతాల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ప్రధాన సమస్యలను ఆసాంతం విన్న మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతమున్న రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ, వ్యవసాయ శాఖతో పాటు అనకాపల్లి పట్టణ జీవీఎంసీ అధికారులు కొందరు. ప్రజాప్రయోజనాలు కన్నా ముడుపులిచ్చే వారి పనులకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలుస్తోందని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యమైన చర్య కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులను అన్ని విధాలుగా ఆదుకునేలా ప్రతి అధికారి మసులుకోవాలని జిల్లా కలెక్టర్లకు అనేకసార్లు హెచ్చరించినా సంబంధిత శాఖల పనితీరు మార్పు కోకపోవడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడచినా ఇంకా ముసుపటి మరకలు కొందరు అధికారులు వదిలించు కోకపోవడంపై మండిపడ్డారు. మామూళ్లకే ప్రాధాన్యత ఇచ్చి పనులు చేస్తుండడంతో సామాన్య రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇచ్చిన అర్జీలకు సరైన పరిష్కార చర్యలు చేపట్టకుండానే సంబంధిత వ్యక్తులకు మెసేజ్లను పంపిస్తూ, వాటిని పరిష్కరించినట్లు పేర్కొంటున్నారని, దీని వల్ల ఒకే సమస్యలపై ఫిర్యాదులు మళ్లీమళ్లీ పునరావృతమయ్యే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీజీఆర్ఎస్ను కొందరు అధికారులు నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. అంతేకాక సమస్యలు పరిష్కారంకాని వారంతా ప్రభుత్వాన్ని తిట్టుకునే పరిస్థితులు కల్పిస్తున్నారన్నారు. పనిచేయని అధికారుల్లో గుండెదడ పుట్టేలా వారిని నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం రైతులందరూ ఒక గ్రూపుగా ఏర్పడి పోరాటానికి సన్నద్ధం కావాలన్నారు. ఇదే సమయంలో క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలు, వాటిపరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, సంబంధిత మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని మాజీ మంత్రిదాడి భరోసానిచ్చారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో మొంథాతోపాటు ఇతరత్రా తుఫాన్లకు నియోజకవర్గంలో పలుచోట్ల వరితోపాటు ఇతరత్రా పంటలు నష్టపోయి రైతులు దిగాలుగా ఉన్నారని, అయితే బాధిత రైతుల కష్టాలను అధికారులు పట్టించుకోకపోతే ఎలాగని ప్రశ్నించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంట నష్టాలపై నివేదిక రూపొందించి తగు సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదించకపోతే బాధిత రైతులకు నష్టపరిహారం, ఇతరత్రా ప్రయోజనాలు దక్కే పరిస్థితి ఉండదన్నారు. ప్రస్తుతం అధికారుల నిర్వాకంతో జిల్లాలో అటువంటి పరిస్థితి నెలకొనడం, బాధిత రైతుల ఆవేదన పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అనకాపల్లి అర్బన్ ప్రాంతంలో జీవీఎంసీ డ్రైనేజీల ద్వారా మురుగునీరు పంట పొలాలను ముంచెత్తడంతో పంటలు నష్టపోతున్నా సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని మండిపడ్డారు. నియోజకవర్గంలో పంట నష్టాలు, రైతుల కష్టాలు ప్రభుత్వానికి తెలియకపోతే, వారిని ఆదుకునే పరిస్థితి ఎలా వస్తుందని, ఇటువంటి చర్యలతో రైతులు నష్టపోక తప్పదని ఆవేదన వెలిబుచ్చారు. రైతులు పండించే పంటలకు మార్క్ ఫెడ్ ద్వారా గిట్టుబాటు ధర నిర్ణయించి కొనుగోలు చేస్తే, వచ్చే సీజన్లో రైతులు పంటలు వేసేందుకు ఆసక్తిగా ముందుకు వస్తారన్నారు. అనకాపల్లి ప్రాంతంలో టమోటా, మొక్కజొన్న ఇతర ఉద్యాన పంటలు రైతులకు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నాయని, వాటిని ముందుగానే మార్కెట్ ద్వారా గుర్తించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. రైతు బజార్ ఏర్పాటుకు ఇప్పటికే సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశాలు ఇచ్చారని, రిటైల్ కూరగాయల మార్కెట్ను పూర్తిగా ఎన్టీఆర్ మార్కెట్ను మార్చడం జరుగుతుందని, అక్కడే రైతులు తమ పంటలను నేరుగా అమ్ముకోవచ్చు అన్నారు. ముందుగా దరఖాస్తు చేసుకుంటే అక్కడ షెడ్లు, ఇతర స్థలాలు కేటాయింపు జరుగుతాయన్నారు. పదేళ్లుగా గ్రోయిన్స్ మరమ్మతులు లేకపోవడంతో సాగునీటికి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై ఇరిగేషన్ మంత్రిని తీసుకొచ్చి పరిస్థితులను వివరించి, నిధులు మంజూరు చేసి, పనులు చేపట్టడం ద్వారా రైతులకు మేలు జరిగే చర్యలు చేపడతామన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న రైతాంగం, సాగు సమస్యలతోపాటు ఇతర పరిస్థితులను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి నేరుగా తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టేలా తనవంతు కృషి చేస్తానని రైతులకు హామీనిచ్చారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా రైతు సమస్యలే ఎక్కువగా వినబడుతున్నాయని, దీంతో వ్యవసాయరంగం నిర్వీర్యమై, రానురాను సంప్రదాయ పంటలు కనుమరుగై, ఎటుచూసిన సరుగుడు తోటలు దర్శనమిచ్చే పరిస్థితులు వచ్చేలా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే రైతులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలపై క్షేత్రస్థాయిలో వాటిని పరిశీలించి, వ్యవసాయదారుల సంఘం తరపున రూ.14 లక్షలతో పలుచోట్ల గ్రోయిన్ల గేట్లను మరమ్మతులు చేపట్టామన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్లోగా అన్ని గ్రోయిన్ల మరమ్మతులు, ఆధునీకరణ పనులు చేపట్టడం ద్వారా రైతాంగం సాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. పంటల బీమా పథకం అమలు ద్వారా రైతులను ఆదుకోవడంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. సుగర్ ఫ్యాక్టరీ ఆస్తులు కబ్జాకు గురవుతున్నాయని, ఇప్పటికే నాలుగు ఎకరాల భూమిని వేరే వ్యక్తిపేరిట ఇక్కడ ఇన్చార్జి తహశీల్దార్లు వ్యవహరించిన అధికారి మార్పు చేసేశారని, దీనిపై రైతులందరూ పోరాడే అవసరం ఎంతైనా ఉందనిన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయదారుల సంఘం నాయకులు విల్లూరి రాము, కొణతాల సత్యనారాయణ, విల్లూరి పైడారావు, కర్రి దివాకర్, ఇరిగేషన్ కెనాల్ నాయకులు బుద్ద తాతారావు, మాధవ, కాండ్రేగుల విశ్వేశ్వరరావు, శిలపరశెట్టి బాబి, చిన్ని యాదవ్, కెప్టెన్ అప్పారావు, కొణతాల మహాలక్ష్మి, నాయుడు సూకేశ్వరరావు, కర్రి గణేష్, బుద్ద లక్ష్మణరావు, సూకేశ్వరరావు, చిన్నారావు, నియోజకవర్గ పలు ప్రాంతాల రైతులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ

- నర్సీపట్నంలో పర్యటించిన కౌన్సిలర్ చింతకాయల పద్మావతి



నర్సీపట్నం, డిసెంబర్ 1, మేజర్న్యూస్: నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో సోమవారం తెల్లవారుజాము నుంచే పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగలా సాగింది. స్థానిక కౌన్సిలర్, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి గారు వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఉదయం 6 గంటలకే కార్యక్రమాన్ని ప్రారంభించి, ఇంటింటికీ స్వయంగా వెళ్లి వృద్ధులు, వికలాంగులకు పింఛన్ నగదును అందజేశారు. వారి యోగక్షేమాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ.. స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి సహకారం, ప్రోత్సాహంతో నర్సీపట్నం పట్టణం అన్ని రంగాల్లోనూ వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకాంబిక అమ్మవారి ఆలయ చైర్మన్ కోరుప్రోలు శ్రీనివాస్ రావు,యువకులు, పలువురు మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

- కన్నూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న కలెక్టర్ విజయ కృష్ణన్



పరవాడ, డిసెంబర్ 01, మేజర్న్యూస్: పరవాడ మండలం, కన్నూరు గ్రామంలో సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ విజయ కృష్ణన్ నేరుగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. సోమవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద పరవాడ మండలం, కన్నూరు గ్రామంలో నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి శ్రావణ జోషిత్ అనే విభిన్న ప్రతిభావంతుడికి దివ్యాంగుల పెన్షన్ కింద 6,000 రూపాయలు మరియు ఎద్దు వరహాలమ్మ అనే లబ్దిదారురాలుకి వితంతు పెన్షన్ కింద 4,000 రూపాయలు, ఇతర పెన్షన్లు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం కింద అందజేసిన పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖ పీ డి శచీదేవి, తాసిల్దార్ నాగరాజు, ఇంచార్జ్ ఎం.డి.వో షేక్ బేగం, పంచాయితీ కార్యదర్శి వీఆర్వో వెంకటేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు డ్రైనేజీ లకు శంకుస్థాపన చేసిన పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రాజేష్ బాబు

- 25 వ వార్డులో పూర్తిస్థాయి అభివృద్ధి శ్రీకారం



నర్సీపట్నం, డిసెంబర్ 1, మేజర్న్యూస్: నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలో 25వ వార్డు కౌన్సిలర్ పట్టణ పార్టీ అధ్యక్షులు చింతకాయల రాజేష్ బాబు 19 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్లు, డ్రైనేజీలు కు వార్డులో పెద్దపీట వేశారు. గత ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని వార్డుల్లో పూర్తిస్థాయి అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. వార్డు ప్రజలు రాజేష్ బాబును స్వాగత సత్కారాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజేష్ బాబు మాట్లాడుతూ వార్డులో ఎక్కడ సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కార్యకర్తలకు తెలిపారు. ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటానని సమస్యలు తెలియజేయవచ్చని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. దివ్యాంగులు ఎదురుపడగా వారికి అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మా మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు కుప్పిలి స్వామి. కుప్పిలి మురళి. పట్టణ పార్టీ కార్యదర్శి లాలం మురళి. శాంతి సాయి ఫుడ్ బజార్ ప్రొప్రైటర్ బేర శేఖర్. నూకాలమ్మ దేవాలయం చైర్మన్ కొరుప్రోలు శ్రీను. పెదిరెడ్ల కిరణ్ కుమార్ టిడిపి కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ..



**డుంబ్రిగుడ, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వైద్య అధికారులు రాంబాబు, భ్రమరాంబ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎయిడ్స్ బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ఎయిడ్స్, హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపించకూడదని, వారు కూడా సమాజంలో భాగమేనని రాలి ద్వారా అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పింఛన్ల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది

**: స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం మండలం, అమలాపురం గ్రామంలో సోమవారం నాడు ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు పర్యటించారు. నెలవారీ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ పింఛన్ సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని అన్నారు. ముఖ్యంగా సామాజిక పింఛన్ల పంపిణీని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా, ప్రతి నెలా ఒకటవ తేదీనే సూర్యోదయానికి ముందే అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగుల గడప వద్దకే వెళ్లి పింఛన్లు అందిస్తున్నామని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. స్పీకర్ గారు స్వయంగా ఇంటింటికీ వచ్చి పింఛన్ అందించడం పట్ల గ్రామస్తులు, వృద్ధులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, సూర్య చంద్ర టిడిపి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పరవాడలో పిజిఆర్ఎస్ ఎన్టిపిసి కాలుష్యం పై ఫిర్యాదులు

**పరవాడ, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి ఎన్టీపీసీ కాలుష్యం బారి నుండి తమను రక్షించాలని అంటూ ఒక ఫిర్యాదు,భూ సంబంధిత ఫిర్యాదులు 8 వచ్చాయని వీటిపై విచారణ నిర్వహించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తాసిల్దార్ నాగరాజు తెలిపారు. ప్రతి సోమవారం మండల కార్యాలయంలో నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని వారి సమస్యలను తమకు తెలిపితే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# ఆధునిక సౌకర్యాలతో కొత్తమ్మ తల్లి ఆలయ అభివృద్ధిలి

**- ఆధ్యాత్మిక కేంద్రంగా కొత్తమ్మ తల్లి ఆలయం**

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**- ఆలయ అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష**



**కోటబొమ్మాళి, డిసెంబరు 1, మేజర్‌న్యూస్:** ఆధునిక సౌకర్యాలతో కొత్తమ్మ తల్లి ఆలయం అందరి సహకారంతో అభివృద్ధి చేద్దామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయం అభివృద్ధకి రూ.5 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి దేవాలయ ప్రాంగణంలో వివిధ శాఖల అధికారుల,నాయకులు, పాలక మండలి సభ్యులతో మంత్రి సోమవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో అందరి సహకారం, సలహాలు తీసుకుని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మాణం చేపడదామని అన్నారు. "కొత్తమ్మతల్లి దేవాలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిర్మాణం చేపడదామని అన్నారు. దీనిలో భాగంగా ఆలయానికి ఆనుకొని ఉన్న మండపం, భోజన శాల పూర్తిగా తొలగించటం జరుగుతుందన్నారు. అలాగే అమ్మవారి విగ్రహం చుట్టూ విస్తరణ పెంచి అభివృద్ధి చేస్తావ ఎన్నారు అలాగే నూతనంగా యాగశాల, పకశాల, కార్యాలయం, క్షౌరశాల, తదితర నిర్మాణాలు చేపడతామన్నారు. పక్కనే ఉన్న పీఏసీఎస్ కార్యాలయాన్ని అమ్మవారి ఆలయ అదీనంలోకి తీసుకుని మండల పరిషత్ సమీపంలో వారికి స్థలం కేటాయించటం జరిగిందని ఉన్న ఆర్డీవో క్రిష్ణమూర్తికి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ మంజూరు చేసిన నిధులను పారదర్శకంగా వినియోగించి, భక్తులకు అవసరమైన ప్రతి సౌకర్యం సమగ్రంగా ఏర్పాటుచేస్తాం" అన్నారు. త్వరలోనే అభివృద్ధి పనులు వేగవంతం చేసి భక్తులందరికీ శ్రేష్ఠమైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి హామీ ఇచ్చారు.ఆలయ మౌలిక సదుపాయాల అభివృద్ధి మండపాలు, ప్రక్షాళన గదులు, నీటి సదుపాయాలు రహదారి, పార్కింగ్, భక్తుల కోసం విశ్రాంతి, దర్శన మార్గాల అభివృద్ధి వంటి అంశాలపై అధికారులు ప్రణాళికలను వివరించారు. స్థలాన్ని స్వచ్ఛందంగా ఇచ్చిన సుసరావు సూరిబాబుకు, సర్గీయ పట్నాయకుని వెంకటేశ్వరరావు కుమారుడు రమణమూర్తిలకు అయన అభినందించారు. స్థలదాత రమణమూర్తి మాట్లాడుతూ అమ్మవారికి కావాల్సి మా స్థలాన్ని దేవాదాయ ధర్మాదాయశాఖకు రిజిస్ట్రేషన్ చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి స్థపతి పరమేశ్వరప్ప మాట్లాడుతూ మంత్రి ఆదేశాలు మేరకు అమ్మవారి ప్రాంగణంలో 15 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనేన్నామని ఆయన అన్నారు. వారం వ్యవధిలో దీనికి సంబందించిన డిజయిన్లను మంత్రికి చూపిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కొత్తమ్మతల్లి పాలకమండలి అధ్యక్షులు కోరాడ గోవిందరావులు అలయ అభివృద్ధికి రూ. 3లక్షలు విరాళంగా అందజేస్తానని తెలిపారు. గ్రామ పెద్దలు తంగుడు క్రిష్ణస్వామి, కల్లి లక్ష్మణరెడ్డి, కల్గి నాగయ్యరెడ్డి, రాష్ట్ర కళింగ కోమటి అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, టిడిపి మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్లు అమ్మవారి అభివృద్ధికి పలు సూచనలు ఇచ్చారు. అంతకుముందు మం త్రి అచ్చెన్నాయుడు కొతమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్అద్యక్షుడు కింజరాపు హరిప్రసాద్, పీఏసీఎస్ అద్యక్షురాలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరావు, వ్యవసాయమార్కెట్ కమిటి ఉపాధ్యాక్షురాలు బాడాన వెంకటరమణమ్మ, టిడిపి నాయకులు సాసుమంతు ఆనందరావు, నంబాళ శ్రీనివాస్, కర్రి అప్పారావు, తర్ర రామక్రిష్ణ, ఆలయ కార్యనిర్వాహాధికారి, తహసీల్దార్ అప్పలరాజు, ఇన్చార్జ్ ఎంపీడీవో నారాయణరావు, పలువురు అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన

**- యలమంచిలి, మునగపాక, అచుత్యాపురం, రాంబిల్లి మండల ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు వ్రాసుకున్న దరఖాస్తు విన్నపము**

**- యలమంచిలిని రెవెన్యూ డివిజన్గా ఏర్పాటు చేయుట అనే విషయము**



**అచ్చుతాపురం, డీసంబర్ 1, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో జి.ఓ. నెం 1491 తేది: 27-11-2025 న నక్కపల్లి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడానికి ఎటువంటి ప్రజా అభిప్రాయ సేకరణ చేయకుండా నిర్ణయం తీసుకున్నారు. నాల్గు దశాబ్దాల కాలంగా యలమంచిలిని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయలాని యలమంచిలి నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష .. ఈ ఆకాంక్షకు విరుద్ధంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ 30 రోజులలో అభిప్రాయాలు కోరిన కారణంగా మేము, మా ప్రాంత ప్రజలు అభిప్రాయాలను తమకు విన్నవిస్తున్నాము. యలమంచిలి నియోకవర్గంలో యలమంచిలి, అచుత్యాపురం, రాంబిల్లి, మునగపాక నాల్గు మండలాలలో కలిపి " ఎ.పి.ఐ.ఐ.సి., బార్క్ ఫార్మ, బ్రాండెక్స్, గ్రీనో యన్.ఎ.ఓ.బి." మొదలగు అనేక రకముల దిగ్గజ కంపెనీలు మరియు యలమంచిలిలో " న్యాయ వ్యవస్థ, సబ్ జైలు, రైల్వే స్టేషన్" కలవు. ముఖ్యంగా రాష్ట్రంలోనే అత్యంత పారిశ్రామిక ప్రాంతంగా యలమంచిలి నియోజవర్గం ప్రత్యేక కల్గివుంది. కావున ఇన్ని మౌలిక వసతులు కల్గిన యలమంచిలిని రెవెన్యూ డివిజన్గా ఏర్పాటు చేయాలని, లేని యెడల యలమంచిలి నియోజకవర్గాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో యాధావిధిగా కొనసాగించాలని మా ప్రాంత ప్రజల ఆకాంక్ష.. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళాలని, మా న్యాయమైన సమస్యను పరిష్కరించలని కోరి కుంటున్నారు

# కోడి పందేల శిబిరాలు పై పోలీసులు దాడి



**బుచ్చయ్యపేట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో దిబ్బిడి గ్రామంలో కోడి పందేల ఆడుతున్న 10 మంది పై బుచ్చయ్యపేట పోలీసులు సోమవారం సాయంత్రం దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 5,040/- నగదు, మూడు కోళ్లు మరియు 9 బైక్లును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారి పై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయటం జరిగిందని బుచ్చయ్యపేట ఎస్సై తెలిపారు.

# దిబ్బిడి లో మ్యాజిక్ డ్రైన్ నిర్మాణం పనులు పరిశీలించిన ఎంపీడీవో



**బుచ్చయ్యపేట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో దిబ్బిడి గ్రామంలో మ్యాజిక్ డ్రైన్ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఈ పనులను సోమవారం ఎంపీడీవో శివప్రసాద్ పరిశీలించారు. మురుగు నీరు నిల్వ లేకపోవడం వల్ల దోమల తో ఇబ్బందులు ఉండవని ఆయన తెలిపారు. ఈ పనులు ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలో తొలిసారిగా దిబ్బిడి గ్రామంలో నిర్మించామని అన్నారు. అనంతరం డ్రైన్ లో నీరు పోసి పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఉపాధి హామీ పథకం ఏపీవో వరహాలు బాబు, గోన్నాబత్తుల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయి ఇరువురి జీవితాలకు వెలుగులు ప్రసాదించిన ఆర్ఎంపీ డాక్టర్

**రావికమతం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి వైద్యుడు చనిపోయి మరో ఇరువురి జీవితాలకు వెలుగులను ప్రసాదించారు. చెట్టుపల్లి గ్రామానికి చెందిన వైద్యుడు మేడిశెట్టి రాజు పక్షవాతానికి గురి కావడంతో షీలా నగర్ ప్రైవేట్ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. రోగిని వైద్యులు బ్రెయిన్ డెడ్ అని ప్రకటించారు. అయినప్పటికీ ఇతని లంగ్స్ గుండె ఇతరులకు ఉపయోగపడతాయని



కుటుంబ సభ్యులకు వైద్యులు తెలిపారు. పుట్టెడు దుఃఖములో ఉన్నప్పటికీ భార్య వరలక్ష్మి కుమార్తె విజయదుర్గ తదితర కుటుంబ సభ్యులు అవయవ దానం చేయడానికి అంగీకరించారు. దీంతో ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు అవయవ దానానికి ఏర్పాటు చేస్తున్నారు. అవయవ దానానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యులను వైద్యుల తో పాటు పలువురు అభినందిస్తున్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేసి కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**: సిఐటియు**



అచ్చుతాపురం డీసంబర్ 1 మేజర్ న్యూస్ భవన నిర్మాణ కార్మికుల సమావేశాలు తిమ్మరాజుపేట, దోసూరు, అచ్చుతాపురం గ్రామాల్లో నిర్వహించడమైనది ఈ సమావేశాల్లో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, మండల కన్వీనర్ కే సోము నాయుడు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు గత ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమ బోర్డుని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పునరుద్ధరణ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు నేటికీ అమలు కాకపోవడం వలన 3294 కోట్ల రూపాయలు సంక్షేమ వెల్ఫేర్ బోర్డులో ఉన్నాయి అవి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని ప్రమాద భీమ ఐదు లక్షలు, సాధారణ మరణానికి రెండు లక్షలు, గర్భిణీ స్త్రీలకు ప్రసూతి వసతి కింద 20000, కార్మికుని కూతురు పెళ్లికి 20000, కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్స్ సంక్షేమ బోర్డు ద్వారా గతంలో అమలు జరిగేవి వీటిని వెంటనే పునరుద్ధరణ చేసి భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉండాలని గుర్తింపు కార్డులు మంజూరు చేసి ఐరన్, సిమెంటు ధరలు తగ్గించాలని పెండింగ్లో ఉన్న క్లైములు నిధులు విడుదల చేసి కార్మికుల కుటుంబాలు ఆదుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్లను రద్దు చేయాలని,డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరిగే అఖిలభారత మహాసభ సందర్భంగా జరిగే బహిరంగ సభలో భవన నిర్మాణ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజన్న అప్పలనాయుడు. రొంగలి చిట్టిబాబు, పైడిరాజు, నాగేశ్వరరావు, బాబురావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాం లో 8 మంది పేకాట రాయుళ్లు అరెస్టు

**బుచ్చయ్యపేట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలంలోని రాజాం గ్రామం లో పేకాట శిబిరంపై సోమవారం పోలీసులు దాడి చేశారు. ముందస్తు సమాచారం మేరకు బుచ్చయ్యపేట ఎస్సై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దాడి



చేసి పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో వారి వద్ద నుండి రూ.3,660లు నగదు,52 పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నాం అని ఎస్ఐ తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన

**- తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొదుపు సుధాకర్**

**అచ్చుతాపురం, డిసంబర్ 1, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం కొండకర్ల గ్రామానికి చెందిన మేడపాటి సుధీర్ తండ్రి బాబురావు గత కాలం అనారోగ్యం బాధపడుతున్నాడు వెంటనే ఆసుపత్రిలో జాయిన్ చేసి చికిత్స చేయించారు దానికి సంబంధించి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఎలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మరియు రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు , మాజీ పార్లమెంట్



సభ్యులు పప్పల చలపతిరావు ఆదేశాల ప్రకారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారులు ఇంటికి వెళ్లి పంపిణీ చేయబడింది.ఈ చెక్కు 44,850 లబ్ధిదారుడు మేడపాటి సుధీర్ కి తండ్రి తండ్రి బాబురావుకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి పార్టీ ప్రెసిడెంట్ దాసరి నర్సింగరావు, గ్రామ టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి బొద్దపు సుధాకర్, యూనిటీ ఇన్చార్జిలు కంఠం రెడ్డి శ్యామల రాజు,కారుకుండి రమేష్,టిడిపి సీనియర్ నాయకులు కట్టుమూరి చిట్టీశ్వర రావు, కోసూరి భాను ప్రకాష్, పాసిల అప్పలరాజు, సూరిశెట్టి మూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# వరి పైరుకు సోకిన మానిపండు తెగులు



**రావికమతం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో చిన పాచిల,కొమిర గ్రామాలలో వరి పైరుకు మానిపండు తెగులు సోకిందని కృషి విజ్ఞాన శాస్త్రవేత్త రాజ్ కుమార్ తెలిపారు. మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రమేష్ బాబు తో కలిసి ఆయన సాగులో ఉన్న వరి పైరును పరిశీలించారు. ఈ సందర్భంగా పైరుకు మాని పండు తెగులు సోకిందని గుర్తించారు. దీనివలన గింజలు నల్లబరిపోతాయని, పైరుకు గింజలు కట్టవని తెలిపారు. దీని నివారణకు రెండు గ్రాముల కార్బన్ డిజమ్ లీటర్ నీటిలో కలిపి పైరు కు పిచికారి చేయాలని రైతులకు సూచించారు.

# బ్యాంకు ఉద్యోగస్తులతో సిఐ చంద్రశేఖర రావు సమావేశం




**అచ్చుతాపురం, డీసంబర్ 1, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం: అమాయక ప్రజలను మోసగించే అపరిచిత వ్యక్తులను బ్యాంక్ అధికారులు గుర్తించాలని సిఐ చంద్రశేఖర్ రావు అన్నారు. సోమవారం మండలంలో గల బ్యాంక్ అధికారులతో ఆయన సమావేశం ఏర్పర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయకులైన ప్రజల్ని మోసగిస్తూ, వారికి తెలియకుండా వారి పేర్లతో బ్యాంక్ ఖాతాలు తెరిచి బంగారం తాకట్టు పెట్టి మోసాలకు పాల్పడే వారిని గుర్తించాలన్నారు.

# పీఎంజే జువెలర్స్ నూతన స్టోర్ ఘనంగా ప్రారంభం

**- ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రాంకీ**

**- 10 రోజుల పాటు పెళ్లి, హాఫ్-శారీ ఆభరణాల ప్రదర్శన**



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 01, మేజర్‌న్యూస్:** దక్షిణ భారతదేశంలో అత్యంత ఆదరణ పొందిన చక్కటి ఆభరణాల బ్రాండ్‌లలో ఒకటైన పీఎంజే జువెల్స్ తమ కొత్త ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను అనకాపల్లిలో ఏర్పాటు చేయడం ఎంతో హర్షనియమని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రామ్ కి అన్నారు. సోమవారం ఈ కొత్త స్టోర్ అనకాపల్లి మెయిన్ రోడ్డులోని డీసీబీ బ్యాంక్ పక్కన ఏర్పాటు చేయగా స్టోర్ ను రాంకి ప్రారంభించారు. ఈ సందర్భంగా పి ఎం జె ప్రతినిధులు మాట్లాడుతూ తమ సంస్థ 60 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగి జువెల్స్, నైపుణ్యం, సంస్కృతి మరియు భావోద్వేగాలపై ఆధారపడిన అత్యున్నత లగ్జరీ ఆభరణాల అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో తమ విస్తరణ ప్రయాణాన్ని కొనసాగిస్తుందని అన్నారు. కొత్తగా ప్రారంభించిన ఈ స్టోర్‌లో 20 వేలకుపైగా చేతితో తయారు చేసిన డిజైన్లు ప్రదర్శిస్తున్నామని అన్నారు వీటిలో పెళ్లి ఆభరణాలు, వరుడి కలెక్షన్లు, హాఫ్-శారీ ఆభరణాలు, కానుకల కోసం వస్తువులు, పండుగలు మరియు ప్రత్యేక సందర్భాల ఆభరణాలు, భారీ రకాలుగా తేలికపాటి నగలు, సెలబ్రేషన్ రింగులు, మంగళసూత్రాలు, మరియు ప్రత్యేకమైన పీఎంజే జువెల్స్ సూపర్‌స్టార్ బ్రేస్‌లెట్ తదితర వస్తువులు ఉన్నాయని తెలిపారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రాంకీ మాట్లాడుతూ విశ్వసనీయత, వారసత్వం మరియు కళాత్మకతకు ప్రతీక అయిన పీఎంజే జువెల్స్ కొత్త షోరూమ్‌ను అనకాపల్లిలో ప్రారంభించడం నా అదృష్టం. ఈ ప్రారంభం ద్వారా మా పట్టణంలోనే ప్రపంచ స్థాయి చేతి పనితనాన్ని పొందే కొత్త అవకాశాలు వినియోగదారులకు లభించును ఉన్నాయని అన్నారు. అదే సమయంలో ఈ ప్రాంతం యొక్క సాంస్కృతిక సంబంధం చక్కటి ఆభరణాలతో మరింత బలపడుతుంది" అని పేర్కొన్నారు. ఈ ముఖ్యమైన ప్రారంభం గురించి పీఎంజే జువెల్స్ స్టేట్ హెడ్ హైదర్ అలీ మాట్లాడుతూ ఈ స్టోర్ అనకాపల్లి ప్రజలకు ప్రత్యేకంగా, విలాసవంతమైన ఆభరణాల అనుభవాన్ని అందించాలనే మా నిబద్ధతను తెలియజేయునందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఎంజే జువెల్స్ క్లస్టర్ హెడ్ ఆనంద్ జిలగం , మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ %ఆ% ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ పీలా గోవింద సత్యనారాయణ, సురేంద్ర, జనసేన పార్టీ నాయకులు , నూకాలమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పీలా నాగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ ఎంపీడీవో గా నరసింహమూర్తి

**జలుమూరు, డిసెంబర్ 01, మేజర్‌న్యూస్:** ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా జిల్లాలో ఉత్తమ వైద్య సేవలు అందించిన జలుమూరు మండలం అచ్యుతాపురం వైద్యాధికారిని పూజారి సుజాతకు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండార్కర్ బెస్ట్ మెడికల్ ఆఫీసర్ ఎంపిక చేశారు. ఆమెకు ప్రశంసా పత్రమును అందజేశారు. అదేవిధంగా ఇంతకుముందు



కూడా రెండో కోవిడ్ లో వ్యాక్సినేషన్ వేయడంలో జిల్లాలో ప్రథమ స్థానం సాధించినందుకు అలాగే అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి కే అనిత, అడిషనల్ డి ఎం హెచ్ ఓ తాడేల శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు. అచ్యుతాపురం పీహెచ్సీ సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు.

## హైస్కూల్ లో కళా వేదిక నిర్మిస్తున్న వ్యాపారిని అభినందించిన ఎమ్మెల్యే



**రావికమతం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తకోట హైస్కూల్ లో సొంత నిధులతో కళ వేదిక నిర్మిస్తున్న వ్యాపారి కాశీ విశ్వనాధం ను ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు అభినందించారు. కొత్తకోటలో వివిధ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు దృష్టికి జిల్లా పరిషత్ హై స్కూల్ లో సొంత నిధులతో కళావేదిక నిర్మిస్తున్న కాశీ విశ్వనాధ్ ను స్థానిక నాయకులు పరిచయం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పనకు ముందుకొచ్చిన వ్యాపారి కాశీ విశ్వనాథం అభినందనీయుడు అని ఎమ్మెల్యే రాజు కొనియాడారు. సంపన్న వర్గాలు కాశీ విశ్వనాథం ను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ కార్యాలయాల లో సౌకర్యాలు మెరుగుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రాజకీయ, వ్యాపార వర్గాలు పాల్గొన్నారు.

## సామాజిక పరివర్తన ద్వారానే ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించవచ్చు

**- ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ**

**- జెండా ఉపి ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**




అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 1, మేజర్ న్యూస్: సామాజిక పరివర్తన ద్వారానే ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించవచ్చని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. డిసెంబర్ 1 వ తేదీ సోమవారం అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి నుంచి ప్రధాన రహదారి బైపాస్ రోడ్డు వరకు కొనసాగింది. అనంతరం నాలుగు రోడ్ల జంక్షన్ లో మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హైమావతి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఎంఏవై దరఖాస్తు గడువు పొడిగింపు

**- రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ తాతయ్య బాబు**

**బుచ్చయ్యపేట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన హౌసింగ్ స్కీం మంజూరు కోసం దరఖాస్తు గడువును ఈ నెల 14 వరకు పొడిగించారని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు సోమవారం వడ్డాదిలో తెలిపారు.గ్రామీణ ప్రాంతంలో స్థలం ఉన్నవారికి ఇళ్ల స్కీం, స్థలం లేని వారికి స్థలంతో ఇళ్లు కూడా మంజూరు చేస్తామని పేర్కొన్నారు. గత నెల 30తో



దరఖాస్తు గడువు ముగిసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు గడువు పొడిగించిందన్నారు. అర్హత కలిగిన వారు సచివాలయాలలో దరఖాస్తు సమర్పించాలన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. 2028 కల్లా రాష్ట్రంలో నిరుపేదలందరికీ ఇల్లు నిర్మిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ ని పూరి గుడిసె లేని రాష్ట్రంగా తీర్చి దిద్దుతామన్నారు.

## కనీస వేతనాలు చెల్లించని సంస్థలపై చర్యలు

**- 13 మంది కార్మికులకు రూ. 1.87 లక్షలు పంపిణీ**



**శ్రీకాకుళం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** జిల్లాలోని అన్ని ప్రైవేట్ వ్యాపార సంస్థలు తప్పనిసరిగా కార్మిక చట్టాలను, కనీస వేతనాలను అమలు చేయాలని ఉప కార్మిక కమీషనర్ కె. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లాలో కనీస వేతనాలు అమలు చేయని సంస్థలపై ఉప కార్మిక శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో భాగంగా ఆన్‌లైన్‌లో తనిఖీకి ఎంపికైన కొన్ని దుకాణాలు, సంస్థలపై ఉప కార్మిక కమీషనర్ ఆధ్వర్యంలో ఇటీవల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆయా సంస్థల్లో పనిచేస్తున్న 13 మంది కార్మికులకు కనీస వేతనాల చట్టం ప్రకారం చెల్లించాల్సిన దానికంటే తక్కువ వేతనాలు ఇస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకుని, యజమానుల నుండి తేడా వేతనంగా మొత్తం రూ. 1,87,378ను రికవరీ చేశారు. ఈ మొత్తాన్ని సోమవారం తమ కార్యాలయంలో డిమాండ్ డ్రాఫ్ట్‌ల రూపంలో కార్మికులకు అందజేశారు. కనీస నిబంధనలు పాటించని యాజమాన్యాలపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఉప కమిషనర్ హెచ్చరించారు. కార్మికులకు న్యాయం జరిగేలా తమ శాఖ చర్యలు కొనసాగిస్తుందని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో భాగంగా ఆ 13 మందికి సంబంధిత యాజమాన్యాల ద్వారా నియామక పత్రాలు జారీ చేయించారు. అలాగే, వారికి కేంద్ర ప్రభుత్వ ఈ-శ్రమ్ నమోదు ప్రక్రియను కూడా పూర్తి చేయించారు. కనీస వేతనాల అమలు విషయంలో ఎవరూ నిర్లక్ష్యం వహించవద్దని కమీషనర్ కోరారు.

## గిరిజనుల పండించిన ప్రతి పంటను కొనుగోలు చేయాలి

**- రాష్ట్ర జీసీసీ డైరెక్టర్ నిమ్మల నిబ్రమ్**



**మెలియాపుట్టి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** గిరిజనుల పండించిన ప్రతి పంటను కొనుగోలు చేయాలని రాష్ట్ర జీసీసీ డైరెక్టర్ నిమ్మల నిబ్రమ్ అన్నారు. సోమవారం పాత పట్టణం కేంద్రంలోని గిరిజన ప్రాథమిక సహాకారం సంఘం భవనాన్ని ఆకాస్మీక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో గల జీసీసీ డిపోలు వాటి స్థితిగతుల పై ఆరా తీశారు.ఎటువంటి ఉత్పత్తులను ఇప్పటి వరకు గిరిజనుల నుంచి కొనుగోలు చేశారని వివరాలు అడిగి తెలుసుకున్నారు.తదుపరి లాబర గ్రామంలోని గిరిజన సహాకార భవనాన్ని సందర్శించి కొనుగోలు చేసిన పంటలను పరిశీలించారు. ఆయనతో పాటు జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి సాలసన షణ్ముఖ రావు,మెళియాపుట్టి మండల గిరిజనసేన నాయకులు లక్ష్మీపురం కిరణ్ కుమార్ ఆయన వెంట ఉన్నారు.

## సామాజిక పెన్షన్ పంపిణీ లో పాల్గొన్న అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ రాంకీ

**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** స్థానిక గవరపాలెం, 81 వా వార్డ్, దిబ్బ వీధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం అనంతరం వీధులను పర్యటించి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్న జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కీ. తన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో అచ్చుతాపురం గాయత్రి ప్రైవేట్ స్కూల్లో మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పిస్తున్న

**: అచ్చుతాపురం సిఐ చంద్రశేఖర రావు**



**అచ్చుతాపురం, డీసెంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో అచ్చుతాపురంలో గల గాయత్రి పబ్లిక్ స్కూల్లో డ్రగ్స్ మాదకద్రవ్యాలు యువకులు ర్యాష్ డ్రైవింగ్ అనర్థాలపై అవగాహన సదస్సు అచ్చుతాపురం సిఐ చంద్రశేఖర రావు నిర్వహించారు. సి ఐ హాజరై కొత్త చట్టాలపై వివరించారు. అసాంగిక కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, డ్రైవింగ వలన కలిగే అనార్థాలు, పోక్సో చట్టాలు, కొత్త క్రిమినల్ చట్టాలు, సైబర్ క్రైమ్, రాజకీయ పరంగా సోషల్ మీడియా వ్యతిరేకంగా పోస్టులు పెట్టనట్లైతే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రావు, ఎస్ఐ సుధాకర్ పాల్గొన్నారు.

## అర్జీలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ - 124 అర్జీలు స్వీకరణ**

**శ్రీకాకుళం, డిశంబరు 1, మేజర్‌న్యూస్:** అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అజిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి ఆయన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలకు సంబంధించి వివిధ శాఖల124 అర్జీలు స్వీకరించారు. సోషల్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పవర్టీ-14, రెవెన్యూ 30, పంచాయతీ రాజ్ 18, వ్యవసాయ శాఖ 13, ఎపి హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ 11, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ 4, గ్రామీణాభివృద్ధి 3, మెడికల్ ఎడ్యుకేషన్ 3, సర్వే అండ్ లాండ్ రికార్డులు 2, ఆర్ అండ్ బి ఇఎన్సీ 2, ఆర్టీసీ 2, స్టాంపులు రిజిస్ట్రేషన్ 2, ఎపిఈపీడిసియల్ 2, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ 2, ఆర్డబ్ల్యుఎస్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్, మైన్స్ జియాలజి, వాటర్ రిసోర్సెస్ ఈఎన్సీ, ఎపి స్టేట్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్, తదితర శాఖలకు ఒక్కొక్క అర్జీలు చొప్పున స్వీకరించారు. అర్జీల స్వీకరణలో డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, పలాస ఎయిర్ పోర్ట్ ప్రత్యేక అధికారి ఎం. వెంకటేశ్వరరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** ఆరోగ్యవంతమైన జీవితం వైపు ప్రతిఒక్కరు పయనించాలిని,పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి.ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి తెలిపారు. విశాఖ,గాజువాక తదితర ప్రాంతాలవిద్యార్థులు రోజు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం శ్రద్ద వహించాలన్నారు. , శరీరం దృఢంగా,ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారపు అలవాట్లేనని లీ ఫార్మా లిమిటెడ్ ఆళ్ళలీలారాణి అన్నారు. ఫార్మా లిమిటెడ్, హెల్త్ డొమైన్ సంస్థల అద్వర్యంలో అవంతి ఫార్మాస్యూటికల్ కాలేజీ సహకారంతో కాలేజీ ప్రాంగణంలో అనీమియా ముక్త్ భారత్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో ప్రధానంగా విద్యార్థులకు ఎత్తు , బరువు , హిమోగ్లోబిన్, శరీర కూర్పు, హ్యాండ్ గ్రిప్ స్ట్రెంత్ పరీక్షలు చేశారు, పోషకాహార నిపుణుల ఆహారపు అలవాట్ల పై సలహాలు అందించారు. విద్యార్థులు నిత్యం తీసుకోవాల్సిన జాగ్రతలపై అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ శిబిరం ద్వారా మొత్తం 200 మంది విద్యార్థులకుపైగా లబ్ధి పొందారని నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా లీ ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ నేటి సమాజంలో ఆహారమే పెద్ద సమస్యగా మారిందని,పోషకాలతో కూడిన



పదార్థాలు తీసుకోకపోవడం ద్వారా అనేక మంది అనారోగ్యానికి గురౌతున్నారని,ముఖ్యంగా రోజు తినే ఆహారంలో పోషకాలు ఉండే విదంగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీ ఫార్మా ప్రతినిధులు , లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ హెడ్ జయలక్ష్మి, కోఆర్డినేటర్ సరోజిని , పోషకాహార నిపుణులు మాధురి, జిఎన్ఎమ్ భాగ్యలత, లీ ఫార్మా బృందం, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణ నాగశ్రీ మరియు కాలేజీ ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

# డివిజనల్ రైల్వే హాస్పిటల్ లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** విశాఖ డివిజనల్ రైల్వే హాస్పిటల్‌లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని ముఖ్యమైన అవగాహన కార్యక్రమాలు, డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాలను చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ డి శరత్ బాబు నిర్వహించారు. సీనియర్ డాక్టర్లు, రోగులు, సిబ్బంది, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ఏ డి ఆర్ ఏం ఇన్‌ఫ్రా ఈ సంతరామ్ సమావేశం కు హాజరయ్యారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 1న జరుపుకునే ఈ దినం, హెచ్ ఐ వి ఎయిడ్స్ మహమ్మారి గురించి అవగాహన పెంచడం, హెచ్ ఐ వి సంబంధిత వ్యాధులతో మరణించిన వారిని గుర్తు చేసుకోవడం బాధపడుతున్న వ్యక్తులకు సహకారం ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ సందర్భంగా డీఆర్ఎం లలిత్ బోహ్రా మాట్లాడుతూ ఈ వ్యాధితో పోరాడడంలో ఐక్యత అవసరాన్ని చెప్పారు. ఈ సంవత్సరం థీమ్, “అంతరాయాన్ని అధిగమించడం, ఎయిడ్స్ ప్రతిస్పందనను మార్చడం”, ఇప్పటివరకు సాధించిన పురోగతిని కాపాడడంపై దృష్టి సారించింది. అలాగే, సేవలను మరింత బలంగా, నిష్పాక్షంగా సంఘం-నేతృత్వంలోకి మార్చడం లక్ష్యంగా ఉంది.డాక్టర్ శరత్ బాబు మాట్లాడుతూ, సంరక్షణకు అందుబాటులో ఉన్న అడ్డంకులను తొలగించడంలో పాండమిక్స్, ఘర్షణలు మరియు అసమానతల వల్ల కలిగే అంతరాయాలను పరిష్కరించాల్సిన అత్యవసర అవసరాన్ని ఈ థీమ్ నొక్కిచెప్పింది. ఆరోగ్యం




కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలో భాగమైన నేషనల్ ఎడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ మార్గదర్శకత్వంలో వైద్య విభాగం ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా అవగాహన ప్రచారాలు, కమ్యూనిటీ అవగాహన మరియు ప్రభుత్వ నిబద్ధతను బలోపేతం చేస్తుందని తెలిపారు. వాల్టేర్ సీనియర్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏల్ మంగిలల్ నాకో మార్గదర్శకాల ప్రకారం అవగాహన మరియు సంరక్షణలో స్థిరమైన పురోగతిని హైలైట్ చేస్తూ ఎయిడ్స్‌పై ఉపన్యాసం ఇచ్చారు.

# ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానస్పదంగా వ్యక్తి మృతి

**ఆనందపురం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** ఆనందపురం నుండి సర్వీస్ రోడ్లో విశాఖపట్నం ఎయిర్పోర్ట్ కు వెళుతున్న సమయంలో శొంఠ్యాం వద్ద సుమారు రాత్రి 8 గంటల సమయంలో బడ్డీ ని ఢీకొని అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు దీనిని గమనించిన స్థానికులు ఆనందపురం పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు మృతుని వివరాలు ఈలా తెలిపారు. మృతుడు అర్జి బాబురావు వయసు 41 సంవత్సరాలు, అలంక వారి వీధి కొత్తపేట తగరపువలస భీమిలి మండలం లో తన భార్య పిల్లలతో ఉంటున్నాడు. అజ్జి బాబురావు శ్రీ మణికంఠ స్వీట్స్ బేకరీ నందు సుమారు 14 సంవత్సరాలుగా కార్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు వెళ్లి మరి సాయంత్రం ఇంటూ తిరిగి వస్తాడు అదే క్రమంలో తేదీ 30 న ఉదయం డ్యూటీ కి వెళ్లి సాయంత్రం సుమారు ఏడున్నర గంటలకు మణికంఠ స్వీట్స్ బేకరీ యజమానిని విశాఖపట్నం ఎయిర్పోర్ట్ నుండి తీసుకురావడానికి హుండై క్రెటా కారు నెంబర్ AP39MM3969 లో ఆనందపురం నుంచి శొంఠ్యాం సర్వీస్ రోడ్లో వెళు



ండగా సుమారు రాత్రి 8 గంటల సమయంలో అర్జీ బాబురావుకి అకస్మాత్తుగా కళ్ళు తిరగడంతో వాహనాన్ని అదుపు చేయలేక పక్కన ఉన్న ఒక బండిని గుద్దినాడు. సుమారు అరగంటసేపు వాహనంలోనే అపస్మార్గ స్థితిలో ఉండిపోయినాడు. స్థానికులు తమకు సమాచారం చేరవేయడంతో పోలీసు వారు మరియు కుటుంబ సభ్యులు అర్జీ బాబురావు ని పినాకిల్ హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం తీసుకొని వెళ్లగా, అక్కడ చికిత్స పొందుతూ డిసెంబర్ 1వ తారీకు తెల్లవారుజామున 3 గంటలకు బ్రెయిన్ స్ట్రోక్ వల్ల అర్జీ బాబురావు చనిపోయినట్లు డాక్టర్లు ధ్రువీకరించినారు. పై మరణం పై మృతుడి భార్య అయిన అర్జీ దుర్గా రిపోర్ట్ ఇవ్వగా సిఐ వాసు నాయుడు ఈ కేసును నమోదు చేసి HC 190, B. కృష్ణ కి దర్యాప్తు నిమిత్తం అప్పగించారు. అర్జి బాబురావు మృతదేహాన్ని భీమిలి మార్చురీకి తరలించి పోస్టుమార్టం అనంతరం వారి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించడం జరిగిందని తెలిపారు.

# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ ఆవాహన ర్యాలీ

**విశాఖ సిటీ, డిసెంబర్ 01 మేజర్‌న్యూస్:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్యర్యంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ ఆవాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్ సన్యాసినాయుడు మాట్లాడుతూ ఈ కార్యక్రమం పవర్-ఉమెన్ ఆర్గనైజేషన్, స్పందన స్ఫూర్తి గ్రామీణాభివృద్ధి సంక్షేమ సంఘం, విశాఖపట్నం, దాత్రీ ఫౌండేషన్,విశాఖపట్నం సమన్వయంతో నిర్వహించినట్లు తెలిపారు. హెచ్ ఐ వి లేదా ఎయిడ్స్ బాధితులు వివక్షకు గురైనప్పుడు లేదా తమ హక్కుల కోసం పోరాడాల్సి వచ్చినప్పుడు, చట్టపరంగా పూర్తి ఉచిత న్యాయ సహాయం అందించడానికి జిల్లా న్యాయ సేవా సంస్థ సిద్ధంగా ఉందని తెలిపారు. వైరస్ సోకిన తల్లిదండ్రుల పిల్లలకు లేదా స్వయంగా ఆ వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు ప్రత్యేక సంరక్షణ, విద్య, మరియు న్యాయపరమైన రక్షణ కల్పించే విధానాలను వివరించారు. న్యాయ సేవలకు సంబంధించిన సందేహాలు, ఫిర్యాదులు, లేదా సహాయం కోసం ప్రజలు దేశవ్యాప్తంగా పనిచేసే ఉచిత టోల్ ఫ్రీ నంబర్ 15100 కు ఫోన్ చేయవచ్చని సూచించారు. పవర్-ఉమెన్ ఆర్గనైజేషన్ , ప్రెసిడెంట్ కల్పనా మేరీ దొప్పలపూడి, స్పందన స్ఫూర్తి గ్రామీణాభివృద్ధి సంక్షేమ సంఘం ప్రెసిడెంట్, సిహెచ్ విశాలాక్షి, దాత్రీ ఫౌండేషన్ సెక్రటరీ డా . డి దీనబంధు తదితరులు పాల్గొన్నారు. ఎయిడ్స్ బాధితులు అందరికి పోషకాహారం కిట్లు అందించారు.

## ఒకే సమస్యపై రెండవ సారి
# అర్జీ రాకుండా చర్యలు ఉండాలి

**విశాఖ సిటీ, డిసెంబర్ 01, మేజర్‌న్యూస్:** ఒకే సమస్యపై రెండవ సారి అర్జీ రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరింద్ర ప్రసాద్ క్రింది స్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పిజి అర్ ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులతో కలక్టర్ సమీక్ష జరిపారు. పిర్యాదులు రీ-ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలి, వినతులకు నాణ్యమైన రీతిలో ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులతో సంబంధిత అధికారి లేదా సిబ్బంది తప్పని సరిగా ఫోన్ ద్వారా సంప్రదించాలని, తగిన విధంగా ఎండార్స్మెంట్ వేసి ఇవ్వాలని చెప్పారు. ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు, ఆర్డీవో సుధాసాగర్లతో కలిసి ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఫిర్యాదుదారులు వివిధ సమస్యలపై 237 వినతులు అందజేశారు. వాటిలో రెవెన్యూ విభాగానికి చెందినవి 89, జీవీఎంసీ 67, పోలీస్ శాఖవి 15 ఉండగా, మరొక 69 ఇతర అంశాలకు చెందినవి ఉన్నాయి. కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ మరింత మెరుగుపడాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదు నమోదైన రెండు, మూడు రోజుల్లో ఆన్లైన్ లాగిన ఓపెన్లో పరిశీలించి తగిన చర్యలకు ఉక్రమించాలని సూచించారు. రీఓపెన్ అవుతున్న వాటిపై ప్రత్యేకంగా ఆర్డీవో స్థాయి అధికారి పరిశీలించి నాణ్యమైన రీతిలో పరిష్కారం చూపాలని, ప్రత్యేక ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు.

## అనాధ శవానికి
# అంత్యక్రియలు చేసిన బొమ్మిడి రమణ

**గోపాలపట్నం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** గుర్తు తెలియని వ్యక్తి 90వార్డు విమాన్ నగర్ బస్ స్టాప్ వద్ద ఆపస్మారక స్థితి లో ఉండగా,108 కాల్ చెయ్యడం జరిగింది. అప్పటికే అతను మరణించి నట్టు నిర్దారించారు.అతని వద్ద ఎటువంటి చిరునామాకు సంబందించినవి లేవు ఈ విషయం ఎయిర్ పోర్ట్ పోలీస్ వారు తెలుసుకొని మన 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణకీ తెలియ జేయగా వెంటనే స్పందించి జరగవలసిన అంతిమ సంస్కారాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ ఏఎస్ఐ అప్పలరాజు, విమాన నగర్ అసోసియేషన్ సభ్యులు రమేష్,తరుణ్, శ్రీను, నరసింహ పాల్గొన్నారు.



## 7వవార్డులో ఎన్టీఆర్ భరోసా
# పెన్షన్ల పంపిణీ చేసిన కూటమి నేతలు




**మధురవాడ, డిసెంబర్ 01, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకంలో భాగంగా 7వవార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో 7వ వార్డు కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ సూచనలతో రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పిళ్ళా వెంకట్ రావు, పిళ్ళా నర్సింగరావు అధ్వర్యంలో 7వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసారు. వెల్ఫేర్ సెక్రటరీ 62వ సచివాలయం పరిధి బి పురుషోత్తం ఆధ్వర్యంలో దివ్యాంగులకు, వృద్ధులకు, వితంతువులకు పెన్షన్లు అందచేశారు. పెన్షన్ అందుకునే వారి ముఖంలో ఆనందం కనిపిస్తుందని ఒకటో తేదీన ఉద్యోగస్తులకు జీతం కన్నా పేదలైన పెన్షనర్లకు పెన్షన్ అందచేస్తున్నారని అన్నారని కూటమి నేతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ నాగోతి సూర్య ప్రకాష్ రావు, నోడగల భవాని, సిరిపురపు సంతోషి, నాగోతి వెంకట్ ఆనంద్, జనసేన నాయకులు పసుపులేటి రామ్ చలం, బీజేపీ నాయకులు అనిల్ రాజు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీవీఎంసీలో ఘనంగా “విశాఖ ప్రగతి బంధు”

**-గ్రేటర్ విశాఖగా జీవీఎంసీ లో 20 వసంతాల వేడుకలు - జీవీఎంసీ కి సకాలంలో పన్నులు చెల్లించిన వారికి సన్మానాలు, కృతజ్ఞతలు**

పాలకమండలి ముందస్తు చర్యలతో అనేక విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొందని తెలిపారు. ముఖ్యంగా జీవీఎంసీ







**విశాఖపట్నం, డిసెంబర్ 1, మెజర్న్యూస్:** విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ గా ఆవిర్భవించి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జీవీఎంసీలో 20 వసంతాల వేడుకలను జరిపారు, విశాఖ నగర అభివృద్ధి దిశగా జీవీఎంసీకి సకాలంలో బాధ్యతతో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను చెల్లించిన ఆస్తిపన్ను దారులను “విశాఖ ప్రగతి బంధు” పేరున అభినందించి ,ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. వారందరికీ జీవీఎంసీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలను విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో “విశాఖ ప్రగతి బంధు” అభినందన కార్యక్రమం నిర్వహించి సకాలంలో పన్నులను చెల్లించిన ఆస్తి పన్ను దారులకు సన్మానం నిర్వహించిన అనంతరం 20 వసంతాల వేడుకలు సందర్భంగా నగర డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, డిసిఆర్ శ్రీనివాసరావు, ఇతర అధికారులతో కలసి కేక్ ను కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖపట్నం అభివృద్ధి దిశగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కు సహకరిస్తున్న ఆస్తి పన్ను చెల్లింపుదారులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటి గ్రేటర్ విశాఖపట్నం గా జీవీఎంసీ ఆవిర్భవించి 20 వసంతాలు పూర్తయినందున జీవీఎంసీలో “విశాఖ ప్రగతి బంధు” కార్యక్రమం ద్వారా సకాలంలో పన్నులను చెల్లించి విశాఖ నగర అభివృద్ధికి సహకరిస్తున్న ఆస్తి పన్నుదారులను సన్మానించుకోవాల్సిన అవసరం జీవీఎంసీకి ఉందన్నారు. విశాఖ ఎంతో అందమైన నగరమని, ఇక్కడ ప్రజలు బాధ్యతతో నిర్ణీత కాలంలో జీవీఎంసీకి ఆస్తి ,ఖాళీ స్థలాల పన్నులు ,నీటి చార్జీలు చెల్లించి సహకరిస్తున్నందుకు జీవీఎంసీ ప్రజలందరికీ రుణపడి ఉందన్నారు. గ్రేటర్ విశాఖపట్నం 3వేల 600 కిలోమీటర్ల రోడ్లు, కాలువలు విస్తరించి ఉందని, వాటిని నిత్యం పరిశుభ్రతతో తీర్చిదిద్దడం వలన విశాఖ నగరం మరింత అందంగా కనబడుతుందన్నారు. అధికారులు అభివృద్ధికి రెవిన్యూ ఎంతో అవసరమని అందుకు ప్రతి ఒక్కరు సకాలంలో తమ ఆస్తి పన్నులను చెల్లించి విశాఖ నగర అభివృద్ధికి సహకరించాలన్నారు. జీవీఎంసీ కమిషనర్ తో పాటు అధికారులు అందరూ రోజులో అధిక సమయం విధులు నిర్వహించడం వలన నగరం ఎంతో పరిశుభ్రతగా ఉందని అన్నారు.అనంతరం డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజులు మాట్లాడుతూ జీవీఎంసీ ఆవిర్భవించి 20 వసంతాల వేడుకలను జరుపుకోవడం అలాగే మొదటిసారి గా ఆస్తి చెల్లింపు దారులను అభినందించడం ద్వారా వీరిని ఆదర్శంగా తీసుకొని మరింత మంది ముందుకు వచ్చి ఆస్తి పన్ను చెల్లించడం ద్వారా గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరింత ఆర్థిక పరిపుష్టికి చేరుకుంటుందని తెలిపారు. ముఖ్యంగా “ విశాఖ ప్రగతి బంధు “ కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు, పన్ను చెల్లింపుదారులకు ధన్యవాదాలు తెలిపారు. అధికారులు కష్టించి పని చేయడం వలన విశాఖ నగరం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నగరంలో అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నందున విశాఖకు పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు.అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో విస్తీర్ణం పరంగా అతిపెద్ద నగరాలలో మొదటిది ఢిల్లీ అని, 2వ నగరం మన గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అని తెలిపారు. అంతేకాకుండా దేశంలో పలు రాష్ట్రాలే కాకుండా కొన్ని ఇతర దేశాల కంటే కూడా జీవీఎంసీ పెద్దగా విస్తరించి ఉందని తెలిపారు. ఇంత పెద్ద నగరంలో ప్రజలకు సంక్షేమము, మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించడం కొరకు జీవీఎంసీ కి రెవెన్యూ ఎంతో అవసరం అని తెలిపారు. విశాఖ నగర అభివృద్ధి దిశగా జీవీఎంసీ ఆర్థిక పరిపుష్టికి ఎంతో బాధ్యతతో నిర్ణీత కాలంలో పన్నులను చెల్లించిన ఆస్తి పన్నుదారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రేటర్ విశాఖ 20 వసంతాలు పూర్తయిన సందర్భంగా జీవీఎంసీ సకాలంలో పన్నుల చెల్లించిన 6 క్యాటగిరీలుగా గుర్తించిన ఆస్తిపన్ను దారులను “విశాఖ ప్రగతి బంధు” పేరున వారిని అభినందించి, జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను, అందించి సన్మానించడం జరిగిందని తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పించన్లను పంపిణీ చేసిన మేయర్



**విశాఖపట్నం, డిసెంబర్ 1, మెజర్న్యూస్:** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లతోనే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక రోగులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఆర్థిక భరోసా కలుగుతుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన 3వ జోన్ పరిధిలో జోడుగుల్ల పాలెం, ఎంవిపి కాలనీ తదితర ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పించన్లు పంపిణీ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు తో కలిసి పాల్గొని పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలతో పాటు దారిద్యరేఖకు దిగువున ఉన్న వారికి ఎంతో కృషి చేస్తుందన్నారు. కనీస అవసరాలు తీర్చుకోలేని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక రోగులకు చంద్రబాబు అండగా ఉంటూ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రతినెల 1వ తేదీన అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అందిస్తున్నారని తెలిపారు.

# మద్యం మత్తులో భార్య పై దాడి..!

## క్షణాల్లో నిందితుడు కి అరదండలు వేసిన పెందుర్తి పోలీసులు..



**పెందుర్తి, డిసెంబర్ 01, మేజర్న్యూస్:** పెందుర్తి మండలం మర్రిచెట్లు కాలనీలో మద్యం మత్తులో ఇంటికి వచ్చిన తన భర్త అన్నం చల్లగా ఉందని గొడవపడి, కూరల కత్తితో తనను చంపడానికి ప్రయత్నించాడని భార్య పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసింది. రోజు అదే విధంగా భయభ్రాంతులకు గురి చేయడంతో ప్రాణభయంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.ఫిర్యాదును స్వీకరించిన పెందుర్తి పోలీస్ స్టేషన్ సీఐ సతీష్ కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు బాధ్యతను ఎస్సై దేవుడి నాయుడు అప్పగించారు. దర్యాప్తు అధికారులు వెంటనే చర్యలు తీసుకుని పక్కిరామును అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు. కోర్టు ఆయనను 15 రోజుల న్యాయ పరిరక్షణ రిమాండ్‌కు విధించింది, అనంతరం నిందితుడు ని సెంట్రల్ జైలుకు తరలించారు.

### పోలీసుల హెచ్చరిక

మద్యం మత్తులో ఇంటిలో గొడవలు చేయడం తీవ్రమైన నేరం.ఇలాంటి ప్రవర్తనకు పాల్పడిన వారు చట్టపరమైన కేసుల్లో ఇరుక్కొని జైలు శిక్షలకు గురవుతారని హెచ్చరించారు.ఇంటి అంతర్గత శాంతి భంగం, గృహహింస, మద్యం వల్ల కలిగే సమస్యల విషయంలో ప్రజలు భయపడకుండా వెంటనే పెందుర్తి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.మద్యం బానిసత్వంతో కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టే వ్యక్తుల విషయంలో, బాధిత కుటుంబ సభ్యుల సహకారంతో వారికి (డీ-అడిక్షన్) సెంటర్ లో చికిత్స అందించడానికి పోలీసు శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు.అలాగే మద్యం మత్తులో హింస, గొడవలు, కుటుంబ విభేదాలు సమాజాన్ని దెబ్బతీస్తాయి. అలాంటి అలవాట్లు మానుకుని శాంతియుత కుటుంబ జీవనానికి సహకరించండి. సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించండి అని సీఐ తెలిపారు.

# సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గంటా రవితేజ



**పద్మనాభం, డిసెంబర్ 01, మేజర్న్యూస్:** భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ సోమవారం పద్మనాభం మండలంలో పర్యటించారు. ముందుగా స్థానిక టిడిపి నాయకులతో కలిసి శ్రీ అనంతపద్మనాభ స్వామి వారిని దర్శించుకుని, గంటా శ్రీనివాసరావు పుట్టినరోజుని పురస్కరించుకొని ఆయన పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కృష్ణాపురం పంచాయతీ ఎస్సీ కాలనీలో గంటా రవితేజ చేతుల మీదుగా సామాజిక పింఛన్ లు పంపిణీ చేసారు. రవితేజ చేతుల మీదుగా వృద్ధులు, వికలాంగులు, వితంతు పెన్షన్ లు లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చినట్లు తెలిపారు. మరి ముఖ్యంగా ఇచ్చిన హామీల ప్రకారం వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ పెంచినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఆయన పేర్కొన్నారు. గంటా శ్రీనివాసరావు పుట్టినరోజుని పురస్కరించుకొని మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఇంత భారీ ఎత్తున వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల టిడిపి అధ్యక్షులు కోరాడ రమణ, మాజీ జెడ్పిటిసి కసిరెడ్డి దామోదర్ రావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కె లీలావతి,పిఎసిఎస్ చైర్మన్ మొకర అప్పలనాయుడు (అన్నమయ్య), టిడిపి మండల కార్యదర్శి సుంకర పైడినాయుడు, మాజీ ఎంపీటీసీ బొడ్డు శ్రీను, కృష్ణాపురం 29వ బూత్ కన్వీనర్ చలపాక ఆచారి, మొకర శ్రీను, హంస మహేష్, కృష్ణాపురం గ్రామ సచివాలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా నియంత్రణకు డాగ్ స్క్వాడ్ తనిఖీలు.





**విశాఖ క్రైం : డిసెంబర్ 01 మేజర్న్యూస్:** విశాఖ లో గంజాయి గుప్పు పై ఉక్కుపాదం మోపుతున్న విశాఖ పోలీసులు.నగరం మొత్తం జల్లెడ పట్టారు.పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో గంజాయి రవాణా నియంత్రణను అరికట్టడానికి ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్, కోరియర్ ఆఫీసులు మరియు పలు చోట్ల డాగ్ స్క్వాడ్ సహాయంతో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.అనుమాన ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్ తో పరిశీలించి అక్రమ గంజాయి రవాణా కు అడ్డు కట్టువేసేలా చర్యలు తీసుకుంటున్నారు.నిత్యం రద్దీ ప్రాంతాల్లో ప్రవేట్ ట్రావెల్స్ కొరియర్ సర్వీస్ ల్లో పోలీసులు క్షుణ్ణంగా డాగ్ స్కాడ్స్ తనిఖీలు నిర్వహిస్తున్నారు.

# జివిఎంసి పీజీఆర్ఎస్ కు 111 వినతులు



**విశాఖపట్నం, డిసెంబర్ 1, మెజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 111 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 111 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 18, 3వ జోన్ కు 16, 4వ జోన్ కు 09, 5వ జోన్ కు 11, 6వ జోనుకు 15, 8వ జోన్ కు 11, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 31 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ద% అకౌంట్సు విభాగమునకు 13, రెవెన్యూ విభాగమునకు 13, ప్రజారోగ్య విభాగమునకు 07, పట్టణ ప్రణాళిక విభాగమునకు 48, ఇంజినీరింగు విభాగమునకు 21, మొక్కల విభాగమునకు 05, యుసిడి విభాగమునకు 04 కలిపి మొత్తంగా 111 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం కమిషనరు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జోనల్ కమిషనర్లు, విభాగాధిపతులతో మాట్లాడుతూ జివిఎంసి పి.జి.ఆర్.ఎస్ లో అన్ని విభాగాలలో ప్రతివారం నమోదు చేసిన ఫిర్యాదులే తిరిగి నమోదు అవుతున్నాయని, అధికారులు స్వయంగా పి.జి.ఆర్.ఎస్ అర్జీదారులతో సంప్రదించి సమస్యలను పరిష్కరించాలనన్నారు. పట్టణ ప్రణాళికా విభాగం లో ఎక్కువగా పిర్యాదులు నమోదు అవుతున్నాయని, అధికారులు పి.జి.ఆర్.ఎస్ పై ప్రత్యేక దృష్టి సారించాలనన్నారు. ప్రభుత్వం ప్రజలు సౌలభ్యం కోసమే పురమిత్ర యాప్ ను ప్రవేశపెట్టిందని, ప్రజలకు పురమిత్ర యాప్ డౌన్ లోడ్ చేసుకొనేవిధంగా అవగాహన పరచాలని, పురమిత్ర యాప్ లో ప్రజలు సమస్యలు నమోదు చేసుకోవడం ద్వారా వారి సమస్యలు పరిష్కారం మవుతాయని తెలియజేయాలని సచివాలయ కార్యదర్శిల ద్వారా ప్రజలకు అవగాహణ పరిచేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్లకు ఆదేశించారు. జివిఎంసి ప్రధాన కార్యాలయం సిటీ ఆపరేషన్ సెంటర్ కు టోల్ ఫ్రీ నెం.180042500009 కు ఫోన్ ద్వారా, అలాగే అన్ని పని దినాలలో ఉ.గం.10.30 ని.ల నుండి సా.గం.5.00 ల వరకు జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ప్రజలు ఫిర్యాదులు, వినతి పత్రాలు సమర్పించవచ్చునని ప్రజలకు తెలియజేయాలని కమిషనరు తెలిపారు. ఈ సమావేశంలో జీవీఎంసీ ప్రధాన ఇంజినీరు పి.వి.వి.సత్యనారాయణరాజు, అదనపు కమీషనర్ డి.వి.రమణ మూర్తి, సిసిపి ఎ.ప్రభాకారరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి.నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి, సెక్రటరీ బి.వి.రమణ, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదరరావు, పర్యవేక్షక ఇంజనీర్లు పల్లమరాజు, గోవింద రావు, ఏడకొండలు, కె.శ్రీనివాసరావు, గోవిందరావు, సంపత్ కుమార్, శాంతిరాజ్, బయోలజిస్ట్ సాంబమూర్తి, స్పోర్ట్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, ఆర్.ఎఫ్.ఒ హనుమంతురావు, డిసిపిలు హరిదాసు, రామమోహన్, ఎసిపి లు, యుసిడి పి.ఒ ప్రేమ ప్రసాన్న వాణి, డిపిఒ శాంతి కుమారి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లు పంపిణీ చేసిన గంటా



**విశాఖపట్నం, డిసెంబర్ 1, మెజర్‌న్యూస్:** జీవీఎంసీ 8 వ వార్డు సాగర్ నగర్ కాలనీలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు సోమవారం పంపిణీ చేశారు. పెన్షన్లు సహా ఇతర ప్రభుత్వ పథకాలు క్రమం తప్పకుండా అందుతున్నాయా అని ఆరా తీశారు. రాష్ట్రానికి ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ.. పేద ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రతి నెల 1 వ తేదీన క్రమం తప్పకుండా పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కాలనీ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గంటా పుట్టిన రోజును పురస్కరించుకుని అక్షయ పాత్ర వారు అందించిన ఆహారాన్ని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, స్థానిక కార్పొరేటర్ లొడగల అప్పారావు, వార్డు అధ్యక్షుడు చెట్టుపల్లి సన్యాసిరావు, జనసేన అధ్యక్షుడు శాఖారి శ్రీనివాస్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, చెట్టుపల్లి గోపీ, ఎ.రాంబాబు, దొరబాబు, మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా తో జరభద్రం..!

- ఫోటో మార్ఫింగ్ కేసులో ఒకరు అరెస్ట్
- సైబర్ కేటుగాళ్ళు కు చుక్కలు చూపిస్తున్న సీపీ

**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

ఫేస్ బుక్ లో తనకి తెలిసిన వాళ్ళ వాట్సాప్ స్టేటస్ లో పెట్టుకున్న ఫోటోలని డౌన్లోడ్ చేసుకొని వాటిని అసభ్యకరమైన ఫోటోలు గా మార్ఫింగ్ చేసి అసభ్యకరమైన ఫేస్బుక్ గ్రూపుల్లో పెట్టిన నిందితున్ని విశాఖ పోలీసులుపట్టుకున్నట్లు పోలీస్ కమీషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. ఫేస్బుక్ లో తను వాట్సాప్ స్టేటస్ లో పెట్టుకున్న ఫోటోస్ను ఎవరో మార్ఫింగ్ చేసి అసభ్యకర మెసేజెస్ తో అసభ్యకరమైన ఫేస్బుక్ గ్రూపుల్లో పెట్టి వేధిస్తున్న వ్యక్తి కాకినాడ జిల్లా కు చెందిన నిందితుడి గా గుర్తించి పట్టుకొని రిమాండ్ కు పంపినట్టు పేర్కొన్నారు. సిటీ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో నమోదైన ఒక కేసులో, నగరానికి చెందిన మహిళకు పావని పాములపాటి అనే ఫేస్బుక్ లో తెలియని వ్యక్తి అసభ్యకరమైన ఫేస్బుక్ గ్రూపుల్లో, అసభ్యకర మెసేజెస్ తో ఆమె ఫోటోలను మార్ఫింగ్ చేసి నగ్న చిత్రాలుగా మార్చి పోస్ట్ చేసాడని, అంతేకాక, వేరే ఫేస్బుక్ గ్రూప్ లో కూడా పోస్ట్ చేసిన విషయం ఫిర్యాదులో వెల్లడైందని తెలిపారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రక్రియలో ముద్దాయి కాకినాడ జిల్లా, చెందిన తాటికాయల దివాకర మారుతి సత్యతేజ్ అనే వ్యక్తి గా గుర్తించినట్లు చెప్పారు. నవంబర్ 29 న అతడిని అరెస్ట్ చేసి, చట్టపరమైన ప్రక్రియలతో రిమాండ్‌కు తరలించడం జరిగిందని వెల్లడించారు.

**తస్మాత్ జాగ్రత్త ..**

ఎవరికైన అపరిచిత వ్యక్తుల నుంచి సోషల్ మీడియాలో ముఖ్యంగా టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్సప్ నందు రిక్వెస్ట్ వచ్చిన యాక్సెప్ట్ చేయకుండా ఉండాలని, అలానే మన సోషల్ మీడియా ఎకౌంటు లను ప్రైవేటు లో పెట్టుకోవాలని, అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో సాంగత్యం పనికి రాదని, తెలియని లింక్ పై క్లిక్ చేయవద్దని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. .సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in, లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా కమిషనర్ ఆఫ్ పోలీస్: 7995095799వారికి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.



# ప్రతి ఫిర్యాదు ను పరిష్కరించండి... నిర్లక్ష్యం వద్దు

- సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 90 ఫిర్యాదులు
- ఫిర్యాదుదారుల సమస్యలను స్వయంగా విన్న సీపీ
- ఏసీపీ,సీఐ లకు సీపీ స్పష్టమైన ఆదేశాలు
- ప్రజా రక్షణే పోలీసులు బాధ్యత..
- ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి

**సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ**



విశాఖ క్రైం : డిసెంబర్ 01 మేజర్ న్యూస్ సమస్యల తో వచ్చిన ఫిర్యాదుదారుల ఫిర్యాదు తక్షణమే పరిష్కరించాలనిఅడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ అండ్ అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్.శంఖబ్రత భాగ్చి పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు.సిపి డాక్టర్.శంఖబ్రత భాగ్చి ఆధ్వర్యంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నగర పోలీస్ కాన్ఫరెన్స్ ఈ సోమవారంహాల్లో నిర్వహించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 90 ఫిర్యాదులు రావడం జరిగినది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు.సంబంధిత పోలీసు అధికారులు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

**బాధితుల కు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి**

ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ సమక్షంలో నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని, ఫిర్యాదులు స్వీకరించారు.ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 90 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు అందజేసారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి అలాగే సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

